*Issued on 24-10-60*

Volume. III

No. 4

8 MAR 1961

5th March, 1960
(Saturday)
15th Phalguna 1881 S E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Points of information re | 270-272 |
| (1) Fishing rights to Panchayats | |
| (2) Continuance of Fast Passenger from Puri to Hyderabad | |
| Budget for the year 1960-61-Voting of Demands for Grants | |
| Demand No I — Land Revenue—Rs 3,29,69,000 | |
| Demand No XII — District Administration and Miscellaneous —Rs 4,16,33,000 | |
| Demand No XXXVII — Compensation to Zamindars —Rs 1,29,86,000 | |
| —Discussion not concluded | 272-340 |

NOTE. *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Forty-seventh day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 5th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### POINTS OF INFORMATION

#### *(i) re : Fishing rights to Panchayats*

*శ్రీ డి. నరసయ్య (హుజూర్‌నగర్): అధ్యక్షా, మత్స్యపారిశ్రామికుల సమస్యమీద ఇటీవల ఒక G. O. ను పంపినట్లుగా మంత్రిగారు చెప్పారు. అది అటవీశాఖలో దేవులాడినా దొరకడంలేదు, రెవిన్యూశాఖలో దేవులాడినా దొరకడంలేదు. వ్యవసాయశాఖలో దేవులాడినా దొరకడంలేదు. ఒక కాపీ మాకు ఇప్పిస్తారా?

*అటవీశాఖామంత్రి (శ్రీ ఎం. పల్లంరాజు): అది వారికి issue చేయలేదు. Department కి issue చేశారు. 4,018 State tanks ఉన్నాయి. దానిలో first preference పంచాయతీలకు యివ్వవలసినది, open bid చేసి అని ఒక సర్క్యులరు Fisheries Department కి issue చేశాము. రెవిన్యూ చెరువులు, పంచాయతీ చెరువులనుగురించి వారు కోరితే అవి మా department లో లేవని వ్రాసినవారందరికి జవాబులు ఇచ్చాము.

#### *(ii) re : Continuence of Fast Passenger from Puri to Hyderabad*

*శ్రీమతి పి. అమ్మన్నరాజా (అత్తిలి): మనకు ప్రస్తుతము వైజాగ్ నుంచి హైదరాబాదుకి తిన్నగా ఉండే రైళ్లు రెండున్నాయి. ఒకటి జనతా ఎక్స్‌ప్రెస్. రెండవది పూరీ-వాడి Fast Passenger. దానిలో Fast Passenger ను

ఏప్రిలు మొదటి తేదీనుండి రద్దుచేస్తారని పేపర్లో చూశాము శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మొన్న ఈ మధ్య ఆ విషయం చెప్పారు. Fast passenger ను రద్దుచేస్తే సర్కారుజిల్లాలవారు ఇక్కడకు రావడానికి ఇబ్బంది అవుతుంది. దానిని retain చేయించాలి. మదరాసునుంచి హైదరాబాదుకి అదనముగా రైలు వేస్తున్నారు కాబట్టి ఇది అవసరంలేదని రద్దుచేస్తున్నారు రెండింటికి కూడా చాలా అవసరముంది. ఇది capital అయిన తరువాత చాలమంది ఇక్కడకు వస్తూ ఉంటారు. మెంబర్లు కూడా అసెంబ్లీ సెషనుకి రావలసి ఉంటుంది. అందుచేత centre కి గట్టిగా represent చేసి అది cancel చేయకుండా చేస్తే చాలా అనుకూలంగా ఉంటుంది. కాబట్టి గవర్నమెంటు శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను.

*ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : అది ఏదో కనుక్కుంటాము

శ్రీ ఎం. పల్లంరాజు : మొన్న శ్రీ జగజీవనరాం గారు వెళ్లేటప్పుడు కూడా represent చేయడమైనది. వారు శ్రీమతి యశోదా రెడ్డి గారిని కూడా ఒక petition ఇవ్వమన్నారు మొన్న aerodrome లో. మన గవర్నమెంటు తరఫున కూడా move చేస్తే త్వరగా అవుతుందని నేను అనుకుంటున్నాను

*శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్ (తణుకు) : Consultative Committee లో శ్రీమతి అమ్మన్నరాజాగారు పనిచేస్తున్నారు. వారు ఏమి చర్య తీసుకుంటున్నారో తెలవిస్తారా ?

శ్రీమతి సి. అమ్మన్నరాజా : నేను ఈ డివిజనుకు మాత్రమే Consultative Committee కి మెంబరును. అదీ advisory మాత్రమే. అనేకమైన సలహాలను ఇస్తూఉంటాము. వాళ్లు యిష్టం అయితే తీసుకుంటారు పదిమంది మగవాళ్లలో ఒక లేడీ మెంబరుని. నా సలహాలను తోసిపారేస్తూఉంటారు. చాల సార్లు నేను స్పష్టముగా ప్రతి క్లాసులోనూ లేడీస్ కి ప్రతి ట్రెయినులోనూ separate గా ఒక కంపార్టుమెంటు వేయాలని అడుగుతూఉంటే చాలా ఖాళీగా వెళుతూఉంటాయి అని వారందరూ ఏకమై తోసిపారేస్తూ ఉంటారు. అదికూడా చాలా అవసరం. ఎందుకంటే ఏమి బాగుంటుందండి ? Ladies sometimes want some privacy. They would like to travel at nights separately in their own compartments. ఆ విషయం కూడా దయచేసి వ్రాస్తే చాలా సంతోషిస్తాను. నా శక్తికొలది ఏదైనా చేయవలసిన పని చేయుస్తూనేఉంటాను.

*Mr. Speaker* : So you have already moved.

*Srimathi C. Ammanna Raja* : I have already moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : శాసన సభ్యులము చాల మంది ఈ సందర్భములో ఒక విజ్ఞప్తి కూడా చేశాము.

*Mr. Speaker :* I shall send it to the Government and the Government will take it up.

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. I—Land Revenue—Rs.* 3,29,69,000

### *DEMAND No. XII—District Administration and Miscellaneous—Rs.* 4,16,33,000

### *DEMAND No. XXXVII—Compensation to Zamindars—Rs.* 1,29,86,000

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, రివిన్యూమంత్రిగారు రివిన్యూ శాఖకు సంబంధించి, జిల్లా పరిపాలనకు సంబంధించి జమీందారీల రద్దుకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలను తీసుకొని వచ్చారు. అందులో ముఖ్యముగా మన ప్రభుత్వము చేసిన పొరపాటును దిద్దుకొని వేసిన పన్నును, ముఖ్యంగా commercial crops మీద వేసిన పన్నును తాత్కాలికముగా రద్దుచేయడానికి అంగీకరించినందుకు ప్రభుత్వమును అభినందిస్తున్నాను కాని ఇంకొకమాటు అటువంటి పొరపాటుచేసి మరల దిద్దుకోవలసిన పరిస్థితి తీసుకుని రావద్దని హెచ్చరిక చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందువల్లనంటే అన్నిరాష్ట్రములకంటె మన రాష్ట్రం ఎక్కువగా పన్నులు వేస్తున్నది అనే ప్రఖ్యాతి మన రాష్ట్రానికి ఉన్నది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తలకాయ ఊపుతున్నారు కాని ఉన్న వాస్తవం అదే. కేంద్రప్రభుత్వమువారు రెండవ పంచవర్ష ప్రణాళిక కోసం ఆంధ్రప్రదేశ్ 11 కోట్ల రూపాయలు వేసుకోవచ్చునని చెప్పారు అదేవిధముగా మిగతా రాష్ట్రప్రభుత్వములకు కూడా చెప్పారు. ఇతర రాష్ట్రములలో మన రాష్ట్రము కంటె చాలా తక్కువ పన్నులు వేశారు మన plan outlay తో మన plan resources తో మనం వేసిన పన్నులను పోల్చి చూడగా ఇప్పటికి 10 కోట్లు దాటిపోయాయి మన పన్నులు, అందుచేత ఇంక అదనముగా పన్నులు వేయవలసిన పరిస్థితి లేదని తోస్తున్నది. ఇక తరువాత అంశం అనంతరామన్ కమిటీ. పన్నుల యొక్క re-organization కు సంబంధించి అనంతరామన్ కమిటీని అభినందించాల్సిన అవసరం ఉంది. దొరికిన information అంతా వ్యాఖ్యానములతో బాగా ఇచ్చారు. అయితే ఇది ఎందుకు పనికివస్తుంది ? ఏమీ తెలియనివాడికి కూడా గవర్నమెంటు ఎన్నిరకాల పన్నులను వేస్తున్నదో తెలుపుతుంది వారి రిపోర్టు. మన రాష్ట్రంలో taxation కి సంబంధించి Principles of Revenue settlement అని ఒక

పుస్తకం ఉంది. మొట్టమొదట 8 పద్దులు చూపించారు. దానిమీద 5 పద్దులు చూపించారు. దాంట్లో జిరాయతీ 3 చూపించారు ఇవన్నీ కలిపి వారు చేసినది ఏమిటి ? మొత్తం consolidate చేయడానికి ఆలోచించారు. Consolidation చేసినందుకు సంతోషమే. ఇచ్చే డబ్బుకి consolidation వచ్చింది కాని పెరిగిన డబ్బు మాత్రం చూపలేదు. రైతుల మీద చాలాభారం పడినమాట నిజం ఆ విషయాలన్నీ అనంతరామన్ కమిటీ రిపోర్టు సందర్భములో మనం పరిశీలన చేయవలసిన అవసరంఉంది. తరువాత మూడవ పంచవర్ష ప్రణాళిక కోసం ఖచ్చితముగా Agricultural Income Tax తప్పకుండా వేయండి. మనం ఏమి చేశామంటే commercial crops మీద additional taxes వేసి Agricultural Income Tax రద్దుచేశాము. దేనివల్లనైతే డబ్బు రాగలిగిన పరిస్థితి ఉందో అది పెద్దవాళ్ల మీద పడుతుందనే భయముతో వదలివేశాము. చిన్నవాళ్ల మీద 5 ఎకరాలు, 10 ఎకరాలు భూమి గలిగిన వాళ్లమీద పన్నులు పెంచాము మూడవ ప్రణాళిక రాబోతున్నది కదా అని మంత్రిగారి speech అంతా చదివాను. దాంట్లో పన్నులువేసే విధానమే చెప్పారు. కాని పన్నులను రద్దుచేసే విధానము మాత్రము ఏమీ చెప్పలేదు. కనుక ఒక విషయం ప్రభుత్వం ఆలోచించాలి. Regressive taxation పనికిరాదు. Progressive taxation కావాలని కోరుతున్నాను. Progressive taxation లో మొట్టమొదట దశలలో exemption ఇవ్వకపోతే పేదవారికి relief యిచ్చినట్లు కాదని మనవిచేస్తున్నాను.

అనంతరామన్ కమిటీ land revenue పరిపాలనావిధానంలో ఒక సంగతి ఆలోచిస్తున్నారు. ప్రభుత్వము ఏమి ఆలోచిస్తున్నదంటే రెవిన్యూ బోర్డును తీసివేయడమా ఉంచడమా అని ఆలోచిస్తున్నారు. ఈనడుమంగా పత్రికలలో చూశాము, రెవిన్యూబోర్డును రద్దుచేయదలచుకున్నారని. అంత వరకు చాలా సంతోషము. దాంతోపాటు ఆర్థికమంత్రిగారు రెవిన్యూబోర్డును రద్దుచేస్తే alternative ఏమిటో తేలలేదు కాబట్టి దానిని abeyance లో పెట్టామన్నారు. రెవిన్యూబోర్డును రద్దుచేసి Divisional Commisioners ను పెట్టే ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తున్నది. రెవిన్యూబోర్డుకు బదులు డివిజనల్ కమీషనర్సును పెట్టుకోవడం దూలం తీసివేసి దుంగను పెట్టుకున్నట్లు అవుతుంది. డివిజనల్ కమీషనర్సు మదరాసు రాష్ట్రములో లేదు. బొంబాయిరాష్ట్రములో కమీషనర్సును పెట్టారు గాని తరువాత రద్దుచేశారు. ఇది మంచిదికాదని కార్ కమిటీవారు చెప్పారు. మళ్లా రెవిన్యూబోర్డును వేయడానికి ఇష్టంలేదని వేయకుండాచేశారు. గవర్నరుగా కొన్నాళ్లు ఉన్న శ్రీ మాధవరావు గారి అధ్యక్షతను రాజస్థాన్ గవర్నమెంటు ఒక Administrative Committee ని

వేసినది. వారు చెప్పింది ఏమిటంటే డివిజనల్ కమీషనర్సు వల్ల ప్రయోజనం లేదు, వారిని తీసివేయండి, వీలైతేనని చెప్పారు.

మనము జాయింటు మద్రాసు ప్రభుత్వములో ఉన్నపుడు ఈ రెవెన్యూ బోర్డు విషయములో ఒక రిపోర్టు వచ్చింది తరువాత సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు వచ్చింది. రెవెన్యూ బోర్డును తీసివేస్తే దాని పనులు ఎలా కొనసాగుతవని ఆలోచించారు. బెంగాలులో reorganisation జరిగింది. అక్కడ రెవెన్యూ బోర్డు ఉంది. రెవెన్యూ సెక్రటేరియట్ లేదు. రెవెన్యూ బోర్డులో ఉన్న మెంబర్లే రెవెన్యూ సెక్రటరీలుగా ఉంటారు. వారినే ఉంచితే సరిపోతుంది అలాగే సుబ్రహ్మణ్యంగారు కూడ రెవెన్యూ బోర్డును తీసివేయమన్నారు. రెవెన్యూ బోర్డును, రెవెన్యూ సెక్రటేరియట్ను రెండింటినీ ఉంచడము అనవసరమౌతుంది అని మనవి చేస్తున్నాను బొంబాయి గవర్నమెంటు వీరి కిచ్చిన అధికారాలు చూస్తే చాల ఆశ్చర్యము వేస్తుంది. రెవెన్యూబోర్డు మెంబర్లకు ఎవ్వరికి లేని అధికారాలు ఉన్నవి. టైము చాల కొద్దిగా వుంది కనుక చదివి వినిపించడము లేదు. మనకు చాల విషయాలు తెలుసు. దానికి అవకాశాలు కూడ ఉన్నవి

"Wide powers have been delegated to the Divisional Commissioners in keeping with Government's policy of decentralisation of power. Under the Community Development and National Extension Service Programme, they will have full powers to accord programme approval (financial estimates and working plans) for the whole project period. They will also sanction individual schemes and authorise expenditure involved therein within the approved programme, without prior reference to the Finance Department, upto Rs. 4 lakhs for irrigation schemes, upto Rs. 1 lakh for reclamation schemes, upto Rs. 1 lakh for rural housing schemes, upto Rs. 1 lakh for housing schemes for project staff and up to Rs. 50,000 for all schemes other than these. They will accord administrative approval for all works, including irrigation, roads, etc. and expenditure involved therein, within the approved programme, upto Rs. 1 lakh for bandhars, upto another Rs. 1 lakh for other irrigation works and upto Rs. 50,000 for all works other than these. They will also sanction loans within the approved programme upto Rs. 25,000 in one item.

In Revenue matters, the Divisional Commissioners will have power to revise the limits of sub-divisions of districts, to sanction reduction of assessment consequent upon reclassification of agricultural lands upto certain

limits, to grant remission of miscellaneous land revenue upto Rs. 500 in individual cases in relief of local calamities and to remit judi up to Rs. 100. They will also have power to sanction remission in case of total loss of crop due to local calamities up to Rs. 500."

Decentralisation చేశామని మన బ్రహ్మానందరెడ్డిగారు, ప్లానింగు మంత్రి రంగారెడ్డిగారు అంటున్నారు. పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు ఏర్పాటుచేసినందుకు చాల సంతోషము. పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అధికారాలు ఇచ్చామని అంటున్నారు. అలాంటప్పుడు రెవిన్యూబోర్డును తీసివేసి, డివిజనల్ కమీషనర్స్‌ను పెట్టడము అనవసరమని అనుకొంటాను. అందుచేత కమీషనర్సును వేయవద్దని మనవిచేస్తున్నాను. కాబట్టి రెవిన్యూ బోర్డును, రెవిన్యూ సెక్రటేరియట్‌ను కలిపి ఒక్కటిగా చేస్తే ఉపయోగమవుతుందని మనవిచేస్తున్నాను. ఇక జిల్లా పరిపాలన గురించి చెప్పవలసియున్నది. జిల్లాలను ఏమీ విభజించబోవడములేదని మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు సెలవిచ్చారు. కలెక్టర్లకు సహాయముగా మరికొందరిని వేస్తామని అన్నారు. జాయింటు కలెక్టర్లను నియమించి వారికి కొన్ని అధికారాలు ఇస్తామన్నారు. ఇప్పటివరకు P. A. లు డెప్యూటీ కలెక్టర్ల హోదాకలిగినవారు వుంటున్నారు. రేపటినుంచి వచ్చేదానిలో పెద్ద చిక్కువస్తుంది. ప్రభుత్వమిచ్చిన G. O. నుంచి extract చదువుతున్నాను.

"The District Collector will have general supervision over the work done by the Joint Collector and it follows that it is open to him to call for any file dealt with by the Joint Collector and suitably instruct or guide him."

ఏదయినా తప్పు ఆర్డరు కనుక జాయింటు కలెక్టరు వేసివున్నట్లయితే ఆ రికార్డునంతను జాయింటు కలెక్టరునుంచి కలెక్టరు తెప్పించుకొని మార్పు చేసేందుకు సర్వాధికారాలు కలెక్టరుకు ఉన్నవి. ఏ విధమైన ఇబ్బందిలేని ఇటువంటి delegation పద్ధతి మాత్రము ఏమీ సరికాదు. ఈనాడు బ్లాకు సమితికిగాని, జిల్లా పరిషత్తుకుగాని devolving power ఉండాలి కాని మరొకవిధముగా ఉండడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడువున్న కలెక్టర్లకు డెవలప్‌మెంటు వర్క్సు విషయములో అవకాశ మిచ్చారని అనుకొంటాను, ఇంక జిల్లాపరిషత్తుకు ఏమి ఇచ్చారని ప్రశ్నిస్తున్నాను. సర్వాధికారాలు జిల్లాపరిషత్తుల కివ్వాలని కోరుతున్నాను. Decentralization చేస్తున్నామని అంటున్నారు. కాని బ్యూరోక్రసీని తీసుకొనివచ్చి పెట్టడము జరుగుతోంది. డెవలప్‌మెంటు వర్క్సుకూడ కలెక్టరు చూడడమువల్ల కలెక్టరుకు ఎక్కువపని అయింది. అందు

చేత జాయింటు కలెక్టర్లను పెడుతున్నామని అంటున్నారు. దీనివల్ల decentralization అనేది పోయి centralization ను ప్రవేశ పెడుతున్నారని స్పష్ట పడుతోంది. ప్లానింగు డిపార్టుమెంటులో

"I am to state that the work relating to........... was recommended to the Government of India as an additional scheme under the Village Road Development Scheme during 1958-59. Subsequently the Collector..... ......has not recommended it on priority basis during 1958-59. Hence it was not sanctioned by the Government during 1959-60."

పేర్లు చెప్పదలచుకో లేదు. ఒక స్కీమును పూర్తి చేయుటకు మొట్ట మొదట ఒప్పుకొన్న తరువాత కలెక్టరు as it is పంపినపుడు దానిని ఎందుకు ఒప్పుకొని పంపించరు ? అని అడుగుతున్నాను. రాజకీయముగా ఇక్కడ మాట్లాడ దలచుకోలేదు. Administrative structure గూర్చి మాట్లాడుతున్నాను. జాయింటు కలెక్టర్లకు అసలు పనేమీలేదు. జాయింటు కలెక్టర్లను నియమించ డము వలన democracy లో decentralisation జరగలేదని కచ్చితముగా బలపడింది. జిల్లాలో వున్న ఏ ఆఫీసరు సరిగా తన ఆఫీసులో వుండడు. ఆఫీసరుగా వుండి కూడ బాధ్యతలేనివాడుగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఆఫీసరులు ఆఫీసులకు ఎప్పుడు వస్తారో అని పడిగాపులు పడి ప్రజలు కూర్చొనడము జరుగుతోంది. ఒకవేళ దానికి సంబంధించిన పార్టీలవారు రాకపోతారా, రాలేదని absent mark చేయడము. ఒకవేళ వచ్చిన 'ఇవాళ అయ్యగారు రాలేదు. రేపటికి వాయిదా వేశా' మంటారు తెల్లవారేటప్పటికి అక్కడ హాజరవాలి. సరిగా ఆఫీసుకు 10 గంటలకు రావాలని పెట్టారు. ఆ ప్రకారము కలెక్టరు మొదలు చిన్న ఆఫీసరు వరకు ఆఫీసుకు 10 గంటలకు వచ్చితీరాలనేది విధింపబడితే ప్రజల సమస్యలు ఏవైన వున్నట్లయితే వాటిని పరిష్కరించిపంపడానికి వీలు అవుతుంది.

ఈనాడు తాలూకా ఆఫీసు యొక్క Administration చూస్తుంటే అది ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించినపుడు ఉన్న staff తోనే ఉన్నది. వారికి ఎక్కువ work ఉంటుంది. ఎన్ని departments పుట్టినప్పటికీ తాలూకా ఆఫీసునుండి information రావాలి తప్పితే యింకోవిధంగా రావటానికి వీలు లేదు. అందుచేత ఈనాడు తాలూకా ఆఫీసులలో reorganisation తీసుకు రావటం చాలా అవసరం. బల్వంతరాయ్ మెహతా కమిటీ వారికి ఇచ్చిన reference లో రేపు రాబోయే జిల్లాపరిపాలన మార్పు చేయవలసిన అవసరం వుందని తెలుపబడింది. కనుక ఆ విషయాన్ని ఆలోచించి ఎలా మార్పు చేయాలో

అలా చేయవలసిందని కమిటీవారు తెల్పారు. రేపు రాబోయే administration లో ఇప్పుడు ఏర్పడిన block areas administrative areas గా ఏర్పడతాయా అని అనుమానంగా వుంది 5 సంవత్సరముల తర్వాత పోస్టు ఇన్టెన్సివ్, ప్రి ఇన్టెన్సివ్ అంటూ 2 సంవత్సరాలు దాటినా blocks కు దమ్మిడి లేదు. కేవలం 5 వేల రూపాయల్తో staff మిగులుతున్నది. కొంతకాలంపోతే ఆ staff కూడా పోతుంది. అందువల్ల blocks అనేవి టెంపరరీ ఫేజ్‌గా వున్నాయి కాని పర్మనెంట్ ఫేజ్ కావు. దానికొరకు తాలూకా ఆఫీసులలో administration ను తగ్గించి బ్లాకులకు ఇస్తామని చెప్పినా అది సాధ్యంకాదని సీరియస్‌గా ఆలోచిస్తే అర్థం అవుతుంది. అందువల్ల తాలూకా ఆఫీసులు వుండవలసిందే. తాలూకా ఆఫీసులను మారుస్తామనే ఆలోచన ప్రభుత్వానికి వుంటే ఇప్పటి నుండే ఆ విషయాన్ని ఆలోచించాలి. తాలూకా ఆఫీసర్‌కు, కలెక్టర్‌కు మధ్య డివిజనల్ ఆఫీసర్లు వున్నారు. ఇప్పుడు Bombay government పన్నులు వసూలుచేసే పనంతా పంచాయితీలకు అప్పగించింది. మనప్రభుత్వం ఇవ్వాలా, వద్దా అని ఆలోచిస్తున్నది. ఈ పరిపాలనలో డిప్యూటి కలెక్టర్లు వుండాలా అక్కరలేదా అన్నప్పుడు అక్కరలేదని అనేకమంది చెప్పారు డిప్యూటి, డిప్యూటి, డిప్యూటి అనేవారినందరిని—క్షమించండి—ఈ బిల్లును move చేసిన వారు కూడ డిప్యూటిగారు—అయినా వారిని తీసేయమని నేను చెప్పటంలేదు—అది నాకు సంబంధించినది కాదు. మిగిలిన డిప్యూటీలనందరిని——అన్ని డిపార్టుమెంటులలో కూడ తొలగిస్తే గాని ఈ decentralization లో పని జరగదు. ఇవన్నీ నడపవలసింది గ్రామకరణము, మునసబులు. దానికొక కమిటి వేశారు. అనంతరామన్ Committee 1st రిపోర్టు ప్రకారం మేము అన్నీ చేశామని మంత్రిగారు చెప్పారు. ఏమిచేశారని నేను అడుగుతున్నాను. Forms ఇవ్వకుండా వ్రాయమని చెబితే ఎక్కడనుంచి తెచ్చి వ్రాస్తారని నేను అడుగుతున్నాను. గుంటూరుజిల్లాలో జమాబంది ఆగిపోయింది. వారు forms ఇస్తే మేము వ్రాస్తాం అని చెప్పారు. కౌన్సిలులో బ్రహ్మయ్యగారు చెప్పిందికూడా అటువంటి forms ను ఇవ్వవలసిందనే. ప్రభుత్వం forms ఇవ్వలేదు కనుక మేము వ్రాయలేదు. ఇక అక్కడకువచ్చి ఏమి చేయాలి? ఎవరి ముఖాలు చూస్తూ కూర్చోవాలి? అందుకని మేము సెలవు పెడుతున్నాం. అని వారంతా చెబితే ప్రభుత్వానికి కోపం వచ్చింది. వారు మరొకటికూడా అడిగారు: "అందరికి 6 రు. లు ఇచ్చారుకదా! మాకుకూడా అట్లాగే ఇవ్వండి. అట్లాగే forms కూడా ఇప్పిస్తే, మేము వ్రాస్తాము" అని వారు అడిగారు. రాష్ట్రం మొత్తం మీద మనం అనేక acts చేస్తున్నాము. ఈ act కాపీ కావాలంటే ఎక్కడా దొరకదు, వాటిని అమలు చేయాలని కలెక్టర్లకు తహసిల్దార్లకు చెబుతున్నాము. గ్రామ కరణాలను వత్తిడి చేస్తున్నాము. కాని act యొక్క కాపీ ఎక్కడా

దొరకదు. ఈరోజు రెవెన్యూ కోడ్ ఎక్కడైనా వున్నదా అని అడుగుతున్నాను పాత ఆఫీసులలో ఎవరైనా దాస్తే చెదలుపట్టింది ఎక్కడో దొరుకుతుంది. అలాగే ఎడ్మినిస్ట్రేటివ్ కోడ్స్ లేకుండా, పరిపాలనకు సంబంధించిన కాగితాలు లేకుండా జిల్లాకు సంబంధించిన మాన్యువల్స్ లేకుండా, గ్రామ మాన్యువల్స్ లేకుండా కొత్తగా వచ్చినవారిని పరిపాలన జరపమని కోరితే, వారు సరిగా జరపకపోతే, ఆ లోపం ప్రభుత్వానిదే అవుతుంది. కనుక కావలసిన కోడ్స్ అన్నీ అచ్చువేసి వారికి అందచేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది.

శిస్తులు వసూలు చేస్తున్నారు. చాలా సంతోషం వద్దని నేను చెప్పటం లేదు. ఆ విషయంలో మేము సహకారంకూడా ఇస్తాము. సత్తెనపల్లి తాలూకాలో శిస్తులు వసూలు చేయటానికి సుబ్రహ్మణ్యంగారు వచ్చారు. ఆయన వచ్చినప్పుడు ఆయనతో 'మావద్ద పొగాకు వుంది. అది అమ్ముడుపోతే మీడబ్బు ఇవ్వటానికి సిద్ధంగావున్నాము.' అని చెప్పటం జరిగింది. 'మీ కేంద్రమంత్రి వచ్చారు. అయనతో చెప్పండి' అని వారు అన్నారు. కేంద్రమంత్రిని అడిగితే పొగాకు అమ్ముడుపోయే విధం ఆలోచిస్తామని వారు చెప్పారు. కాని అది అమ్ముడుపోలేదు. 'మా పొగాకునే మీరు తీసికోండి. లేదా దానిని హామీ పెట్టుకొని అప్పు ఇవ్వండి. అది అమ్ముడుపోయాక మీ అప్పు తీరుస్తాము' అని వారు చెప్పారు. **Out of 63 million lbs. of tobacco produced during 1958-59, 30 million lbs. only was disposed.**

ఈనాడు సత్తెనపల్లిలో 28 మిలియన్ టన్నుల పొగాకు వుంది. జపాన్ వారి మనాపలి వుంది. కాబట్టి తీసికొంటారని సంతోషించాము. లాల్ బహదూర్ గారికి వ్రాస్తే వారు స్టేట్ కార్పొరేషన్‌కు వ్రాస్తే వారు సమాధానం ఏమి వ్రాశారంటే: **The Japanese Bureau agreed to take a limited quantity under a barter deed.**

ఈనాడు అక్కడ గల పొగాకు చెల్లుబడి కాకుండావుంటే పన్ను ఇవ్వమంటే ఎలా ఇస్తారని అడుగుతున్నాను. అందుచేత వారివద్ద మన్న సరుకు త్వరగా అమ్ముడుపోవటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసికోవలసిన అవసరం వుంది.

**Political sufferers** భూముల విషయం వుంది వారికి ఇవ్వటం తప్పని నేను అనటంలేదు. ఎవరైతే **actual** గా జైలుకు వెళ్ళి బాధపడి **apply** చేసి ఈనాడు చనిపోయారో, వారి కుటుంబాలకు ప్రభుత్వం 'ఈ అడియాసలు పెట్టుకోవద్దు' అని చెప్పాలి. లేదా 'ఇది మీకు ఇస్తున్నాము, తీసికోండి' అని అయినా చెప్పాలి. మా తోటి దేశభక్తులు, ఆనాడు జైళ్ళలో తిరిగిన యువకుల భార్యలు ఈనాడు వితంతువులై బజార్లవెంట తిరుగుతూ, నీళ్ళు మోయటానికి

కూడా సిద్ధపడితే, నేను, నేతి సుబ్రహ్మణ్యంగారు మా తెలివి తేటలు ఉపయోగించి గుంటూరు హైస్కూలులో నీళ్ళు మోసేపని ఇప్పిస్తే, బుజంపై కాయలు కాచి నీళ్ళు మోయలేక తిరుగుతున్న వారికి భూములు ఇవ్వకుండా political sufferers కు భూములు ఇస్తున్నామని ఈ ప్రభుత్వం చెప్పే మాటలను ఎలా నమ్మాలి ? ఏదో పలుకుబడి వున్నవారికి, బెదిరించేవాళ్ళకు, కావాలని అడిగే వారికి, జైలుకు వెళ్ళనివారికి ఇస్తున్నారు. కాని వాస్తవంగా బాధపడి జైళ్ళకు వెళ్ళినవారి భార్యలు నేడు ఎన్నో బాధలు పడుతుంటే వారు బ్రతికారో, చచ్చారో అని కాకుండా 'మీ కుటుంబం దేశానికి త్యాగంచేసినందుకు ఈ భూమి ఈ రెండెకరాలు తీసికోండి' అని పట్టా దానంచేసి దేశభక్తి ప్రకటిస్తే అర్థంవుంది. కనుక అటువంటివారికి ఇవ్వాలని కోరుతున్నాను అందుచేత ఈ land policy లో ఖచ్చితమైన ఒక అభిప్రాయానికి రావాలనీ, అదనపు పన్నుల భారాన్ని వేయటానికి ప్రయత్నించవద్దనీ కోరుతున్నాను. ఈనాడు రెవెన్యూ డిపార్టుమెంటు అప్రతిష్ఠపాలైనది. ఒకరికీ సరైన ఎమాల్యుమెంట్స్ లేనందు వల్ల అంతా బాధపడుతున్నారు. ఆ అప్రతిష్ఠను తొలగించి రెవెన్యూ డిపార్టు మెంటును ఉన్నతస్థాయికి తీసుకుపోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదా లర్పిస్తూ సెలవుతీసికొంటున్నాను.

*شری مادھو راؤ (جوکل) ــ جناب صدر ــ آنریبل ریوینیو منسٹر صاحب نے جو ڈیمانڈس پیش فرمائیں ھیں میں اون کی پوری پوری تائید کرتے ھوئے اپنے چند خیالات کا اظہار کرنا مناسب سمجھتا ھوں ۔ میں نے سال گذشتہ بھی ایسے خیالات کا اظہار کیا تھا اور امید کر رھا تھا کہ میں نے جو مشورے دئیے تھے اور جن خیالات کا اظہار کیا تھا اون پر غور کرکے انکو عمل میں لایا جائیگا ۔ لیکن اس عرصہ میں اون کو روبہ عمل نہیں لایا گیا ۔ اس لئے سال گذشتہ میں نے جو مشورے دئیے تھے اون میں کچھہ اضافہ کرتے ھوئے اپنے خیالات ظاھر کر رھا ھوں ۔ گذشتہ سال اننت رامن صاحب کی رپورٹ وصول نہیں ھوئی تھی ۔ سال حال انکی رپورٹ وصول ھو چکی ھے اور اس وقت حکومت کے پاس بغرض منظوری زیر غور ھے ۔ اس سلسلہ میں میرا کہنا یہہ ھے کہ اس مسئلہ پر اول وقت دھیان دے کر اس کو جلد سے جلد عمل میں لانے کی ضرورت ھے ۔ اسکی وجہہ یہہ ھے کہ ھمارے تلنگانہ میں بہت سارے علاقےجات ایسے ھیں جہاں ابھی تک بندوبست نہیں ھوا ھے ۔ صرف خاص کے جو علاقے تھے اون میں دھارہ جات سنگین ھیں ۔ آزادی ملنے کے بعد بھی وھاں کی رعایا کے مطالبات پورے نہیں ھو رھے ھیں ۔ اسلئے اس رپورٹ کی تعمیل کروا کر جن علاقہ جات میں دھارہ جات سنگین ھیں وھاں کم کئے جائیں ۔ اور پورے تلنگانہ اور آندھرا میں یکساں مالگزاری عائد کی جائے ۔ اس سلسلہ میں سابقہ

ریونیو منسٹر صاحب نے ۷-۳-۵۸ء کو کچھہ مواضعات میں جہاں سگیں دھارے قائم ھیں انہیں کم کرنے کا وعدہ فرمایا تھا لیکن اوس پر اب تک عمل نہیں کیا گیا ۔

اسکے بعد لاونی رولس کے تعلق سے میں یہہ کہونگا کہ آنریبل منسٹر صاحب نے تلنگانے کے تعلق سے جو رولس جاری کئے ھیں وہ درست ھیں لیکن مین صرف یہہ چیز واضح کرنا ضروری سمجھتا ہوں کہ انہوں نے جو رولس کے دفعہ (۷) میں یہہ واضح کیا ھے کہ جو مقدمات پنڈنگ ھیں اون پر سابقہ گشتی نشان (۱۴) ھی لاگو ہونا چاھئیے۔ حالیہ احکام اون پر لاگو نہیں ہونا چاھئیے۔ مین سمجھتا ہوں کہ اس پر عمل کرنے سے اوس گشتی کا مقصد ھی فوت ہو جاتا ھے۔ یہہ ایک عام گشتی ھے کس آدمی کو کسقدر زمین دینا چاھئیے۔ کونسی زمین کو خراب سمجھا جائیے۔ کونسا شخص زمیندار کی تعریف میں آتا ھے ان باتوں کی وضاحت اوس میں نہیں ھے۔ اس لئیے اس گشتی کے ذریعہ کچھہ حاصل نہیں ہو سکتا۔ تلنگانہ میں اس گشتی کے ذریعہ کسی کو بھی اراضی نہیں مل سکتی۔ اسلئیے مین اپیل کرونگا کہ جو مقدمات زیر تصفیہ ھیں اون مقدمات پر اس گشتی کو لاگو کرنا چاھئیے۔

گذشتہ سال بھی میں نے حیدرآباد ٹننسی اینڈ اگریکلچرل لینڈس ایکٹ کی دفعہ (۴۷) کی ترمیم کے متعلق عرض کیا تھا۔ منسٹر صاحب نے بھی فرمایا تھا لیکن اوس پر عمل نہیں ہو رہا ھے۔ اسکی وجہہ سے بہت ساری پیچیدگیاں ہمارے تلنگانے میں پیش آ رہی ھیں۔ اراضیات کی بیع اور خرید و فروخت جو ہو رہی ھے وہ بغیر رجسٹری کے ہو رہی ھے۔ ضابطہ کی تکمیل کے بغیر اراضیات خریدنے اور بیچنے جا رھے ھیں۔ اور پھر کئی لوگوں کو ایک ھی اراضی بار بار منتقل کیجا رہی ھے۔ اس سے گورنمنٹ کو بھی نقصان ہو رہا ھے اور رعایا کو بھی مشکلات پیش آرہی ھیں۔ اس میں شک نہیں کہ منسٹر صاحب نے اس چیز کا حل نکالا ھے۔ میں اون کی توجہہ اس رپورٹ کی طرف مبذول کراونگا اور یہہ عرض کرونگا کہ اس کی جلد از جلد تکمیل کیجائے۔ تلنگانے کے مواضعات میں نمونہ نمبر (۴) اور نمونہ نمبر (۳۷) کے تحت جو عملیات ہو رھے ھیں وہ غلط طریقہ سے ہو رھے ھیں۔ نمونہ نمبر (۴) اور (۳۷) کا تعلق شکمداری سے ھے۔ اسمیں اصلاح کرنے کی ضرورت ھے۔

وطنداری سسٹم کو برخاست کرنے کے متعلق اس اسمبلی سے کئی مرتبہ آواز اٹھائی گئی لیکن ابھی تک اس پر غور نہیں کیا جا رہا ھے۔ مین منسٹر صاحب کی توجہہ اس طرف مبذول کراونگا کہ جب سامراجی نظام ختم ہو چکا ھے تو اوسکے ایک جزو کو رکھنا مناسب نہیں ھے۔ اسکو ختم کرنے کی

ضرورت ہے۔ ایک بات میں اس سلسلہ میں ضرور عرض کرونگا کہ اس وقت جو بھی پٹیل پٹواری وطن‌دار یا گماشتے ہیں اونکی تنخواہیں بہت کم ہیں۔ گذشتہ اسکیل کے بہ نسبت اس میں ڈیڑہ گنا اضافہ کیا گیا حالانکہ دوگنا اضافے کی ضرورت ہے۔ بلوتہ‌داروں کو چھہ روپیہ ماہانہ تنخواہ ملتی ہے اس تنخواہ میں وہ لوگ کیسے زندگی بسر کرسکتے ہیں۔ لہذا ان بلوتہ‌داروں کو بھی معقول تنخواہ دینے کی ضرورت ہے۔ انعامات کے تعلق سے قانون نافذ ہونے والا تھا لیکن اب تک وہ قانون نافذ نہیں ہوا اس لئے ضرورت ہے کہ وہ قانون بھی جلد از جلد نافذ کیا جائے۔ اس سلسلہ میں میں یہہ عرض کرونگا محفوظ قولدار جن اراضیات پر قابض ہیں اون کے حقوق بالکلیہ طور پر محفوظ رکھنا چاہئے۔

مسٹر صاحب نے ہمارے ایریا میں نائب تحصیلدار کو قائم فرمایا ہے میں اس کے لئے اونکا شکریہ ادا کرتا ہوں۔ لیکن وہاں پر نہ تو عملہ ہے اور نہ جرانہ۔ اسلئے جرانہ کی منظوری اور عملہ مقرر کیا جائے تو مناسب ہے۔

آخر میں نظم و نسق کے تعلق سے یہہ عرض کرونگا کہ دفاتر تحت میں یعنی ضلع اور تعلقہ‌جات میں کارروائیوں کے تصفیہ میں بہت ساری تاویلات پیدا ہوتی ہیں اور جلد فیصلے ہونے نہیں پاتے۔ غیر ضروری تاویلات کو روکنے کے لئے ضروری احکامات جاری فرمائیں جائیں تاکہ جلد از جلد فیصلے ہوسکیں۔ مائنر اریگیشن کے متعلق میں یہہ عرض کرونگا کہ اس میں شک نہیں کہ محکمہ مال کے تحت مائنر اریگیشن کا کام آگیا ہے۔ لیکن ٹیکنیکل اڈوائزرس وہاں نہیں ہیں۔ اس لئے مائنر اریگیشن کے تحت ٹیکنیکل عملے کا معقول طور پر انتظام کیا جائے تو کام انجام پا سکیگا۔

*శ్రీ ఎం. వి. సుబ్బరాజు (కొత్తపేట): అధ్యక్షా, ఈనాడు రివిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ revenue demand సందర్భంలో నేను ఒకటిరెండు విజ్ఞాపనలు చేయదలచుకొన్నాను. ముఖ్యంగా, గోదావరి లంకల యొక్క పరిస్థితి, అక్కడ రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులు గురించి గత 2 శతాబ్దాలుగా మా ప్రజానీకం తరఫున అనేకమైన విజ్ఞాపనలు చేయబడుతున్నప్పటికినీ, వాటికి తగిన ప్రతిఫలం రాకపోవడం విచారకరం. గోదావరీ నదీగర్భంలో ఉన్నటువంటి లంకలలో నివాసాలు ఏర్పాటుచేసుకొని జీవనోపాధి జరుపుకొంటున్న అక్కడ రైతులు, వ్యవసాయ కూలీలు వరద వచ్చినప్పుడు ఎత్తైన ప్రదేశాలలో కాపురము చేసుకొంటూ, వ్యవసాయపు పనులు చేసుకొంటూ జీవనోపాధి జరుపుకొంటూ ఉంటారు. వారు గోదావరి వరదల ఉధృతంవల్ల చాలా బాధలకు గురిఅవుతున్నారు. బాగా సాగు అవుతున్నటువంటి భూమి, మంచి పొగాకుతోట, ఇతర పంటలు పండుతున్నటువంటి భూమి ఆ మరుసంవత్సరంలో 7, 8 అడుగుల ఎత్తు ఇసుక మేటలు వేసేయడమో లేక నదీ

గర్భమైపోయి, 20, 30 అడుగులు నీటిలోపల ఆ భూమి ఉండిపోవడమో జరుగుతుంది. ఆ భూమి మళ్ళీ సాగుకు రావాలంటే ఎన్నో సంవత్సరాలు పడుతుంది. ఏ 20, 30 ఏళ్ళకో ఆ నదీమతల్లికి కనికరమేమైనా కలిగితే ఆ నదీగర్భం పూడిపోయి, మట్టివేసి సాగుకురావచ్చు. తరువాత ఇంకొక ప్రాంతములో సాగు అవుతున్న భూమి మళ్లీ నదీగర్భము అయిపోవడమో లేక 7, 8 అడుగుల ఎత్తు ఇసుక మేటలువేసి అమిదపు మొక్కకూడా సాగు అవడానికి వీలులేని పరిస్థితులు సంభవిస్తూ ఉంటాయి. ఈ విధంగా సాగుచేసుకొనేటటువంటి భూములు నదీపాతం అవడమే కాకుండా, అచ్చట నివాసాలు ఏర్పరచుకొని ఉంటున్న వారి గృహాలు, నివాస స్థళాలుకూడా నదీగర్భములో కలిసిపోవడమూ, మళ్ళీ వాళ్ళు మెరక ప్రాంతాలలోకి వెళ్ళి ఇళ్ళు కట్టుకోవడమూ, మళ్ళీ 7, 8 సంవత్సరాల తరువాత, అవికూడా నదీగర్భములో కలసిపోవడమూ జరుగుతూ ఉంటుంది ఇటువంటి పరిస్థితులలో ఆ భూమిమీద పన్నులు వసూలుచేయడము చాలా విచారకరము. ఆ విధంగా నదీగర్భములో ఉన్నటువంటి భూమిమీద, నాగలిపెట్టి దున్నడానికి వీలులేనటువంటి భూమిమీద, ఏ విధమైన ఆదాయము రాకపోయినాకూడా, పన్నులు ఇచ్చుకోవాలి అనడం చాలా విచారకరం. ఈ విషయం గురించి, ఎన్నోసార్లు, ఎన్ని విజ్ఞాపనలు చేసినా, ఇంతవరకు ప్రభుత్వము పట్టించుకోకపోవడము చాలా విచారకరము. ఈ మధ్యనే రివిన్యూమంత్రి గారికికూడా ఒకటి,* రెండు పర్యాయాలు విజ్ఞాపనలు చేసుకోవడం జరిగింది. వారిని, రివిన్యూబోర్డు మెంబరుగారిని కూడా ఒకసారివచ్చి అక్కడ పరిస్థితులు చూచి, తగినచర్య తీసుకోండి అని వారిని ప్రార్థించడం కూడా జరిగింది. ఈ ఏప్రిల్‌లోనో, మేలోనో వస్తామని వారు అంగీకరించారు అందుకు మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఈ విషయములో నేనొకటి మనవి చేస్తున్నాను. ఈనాడు అటువంటి భూములకు ఏదో **nominal rental** ఎకరానికి నాలుగు అణాలో, ఎనిమిది అణాలో ఏర్పాటుచేసి, మళ్ళీ ఆ భూమి సాగులోకి వచ్చినప్పుడు, ఏదైతే పన్ను యిదివరకు యివ్వవలసియుండినదో ఆ పన్ను అప్పుడు వసూలు చేసుకొంటే ఏవిధమైన అభ్యంతరమూ ఉండదు. అదేగాకుండా అదేసమయంలో ఆ రైతులు అక్కడ ఏర్పరుచుకొన్నటువంటి నివాసస్థలాలు, ఇళ్ళు అన్నీకూడా నదీగర్భములో కలిసిపోయినప్పుడు, వాళ్లకు ఇతర సురక్షిత ప్రాంతాలలో నివాసస్థలాలు యివ్వడంకూడా న్యాయము. కాని ఈ విషయములో, వెనుకబడిన జాతులకు తప్ప, యితరులకు నివాసస్థళాలు ఉచితంగా యివ్వడానికి **provision** లేదనే కారణంగా వాళ్ళయొక్క దరఖాస్తులుకూడా త్రోసివేయడం జరుగుతూ ఉంది. ఇది చాలా విచారకరం. వెనుకబడిన తరగతులతోపాటు, వాళ్ళందరికి కూడా ఇళ్ళస్థలాలు యిచ్చే ఏర్పాటు చేయాలని నేను ప్రార్థిస్తున్నాను. ఈమధ్యనే మేము **Revenue Board Member** గారి

దగ్గరకు ఒక విజ్ఞాపనతో వెళ్ళాము. ఈ సంవత్సరం నెలా పదిహేను రోజులు రైతులు నీటిలో కాపురము ఉండే పరిస్థితులు వచ్చినాయి. ప్రభుత్వము లాంచీలు, నావలు తీసుకు వెళ్ళి వారికి భోజన వసతులు కలుగజేసే పరిస్థితులు వచ్చాయి. వాళ్ళకు ఆ లంకలలో ఉండకుండా, సురక్షిత ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వటం న్యాయం. ఆ విధంగా వారికి సురక్షిత ప్రాంతాలలో యిళ్ళ స్థలాలు యిచ్చి, co-operative basis మీద వాళ్లకు యిళ్ళు కట్టించడంగాని, subsidies ఏమైనా ఇవ్వడంగాని చేస్తే చాలా బాగుంటుంది. వాళ్ళను ఆ విధంగా కష్టాలపాలు చేయడం మంచిది కాదని నేను వెళ్ళి రెవిన్యూబోర్డు మెంబరుగారికి మనవిచేస్తే, వారు ప్రతిపాదన చేశారు. ఇప్పుడు లంకలలో వాళ్ళు ఏర్పాటు చేసుకొనినటువంటి నివాసస్థలాలు గనుక వారు ప్రభుత్వానికి యిచ్చివేస్తే, సురక్షితప్రాంతాలలో వాళ్ళకు ఇళ్ళస్థలాలు యివ్వడానికి వీలుంటుంది, లేక పోతే, అగ్రకులాలవారికి ఉచితంగా ఇళ్ళస్థలాలు యివ్వడానికి వీలులేదు అని చెప్పారు. గోదావరిలో కలిసిపోగా మిగిలింది ఏమైనా ఉంటే అది ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఏమీ అభ్యంతరం ఉండదు. కాని ఒక విషయం ఉన్నది. ఆ లంకలో ఒక ఎకరం భూమిలో యిల్లు కట్టుకొని జీవించే రైతుకు ఆ స్థలమేమో ప్రభుత్వము తీసుకొని, ఇవతల 4, 5 సెంట్లు భూమి యిస్తామని అనడం న్యాయమైన విషయం కాదు. అక్కడ ఎంత స్థలమైతే ప్రభుత్వము తీసుకొంటుందో, అంత స్థలము ఇవతల యివ్వడమున్నూ, ఆ స్థలం కూడా లేని బీదలు ఎవరైనా ఉంటే, వారికి ఉచితంగా సురక్షితప్రాంతాలలో ఇళ్ళస్థలాలు యివ్వడమున్నూ న్యాయమని ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను తరువాత లంకలలో వ్యవసాయ కూలీలకు, రైతులకు కూడా గవర్నమెంటు లంకలు ఏవైనా ఉంటే, lease కు యివ్వాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఇప్పుడు Field Labour Societies కు కూడా కొన్నిచోట్ల లంకలు ఇవ్వడంకూడా తటస్థిస్తున్నది. కొన్ని సొసైటీలకు మాత్రం యిస్తున్నారు. అవి ఈ సంవత్సరం వరదలవల్ల 7, 8 అడుగుల ఎత్తున ఇసుకమేటలు వేసేశాయి. ఈ సంవత్సరం వాళ్ళు సాగు చేయలేదు. సాగు చేయడానికి అవకాశంలేక భూమి కూడా hand over చేసుకొననటువంటి సొసైటీలు కొన్ని ఉన్నాయి. వాటికి ప్రత్యేక remissions ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ సంవత్సరం వరదలవల్ల పంటలు పోయి ఏ విధమైన ఆదాయము లేక ఈ సంవత్సరం గ్రాసం ఏ విధంగా గడుస్తుందా అనే ఆలోచన చేస్తూ ఉండేటటువంటి రైతులు remission కొరకు దరఖాస్తులు పెట్టుకొంటే, వారికి remissions ఇవ్వడానికి ప్రభుత్వము సంకల్పించడంకూడా సంతోషించదగిన విషయమే. కాని, ఒక ప్రక్క remission ఇస్తూ 2, 3 సంవత్సరాలుగా బకాయాలు ఉంటే దానికి ఒక drive ఇచ్చి వాటిని వసూలుచేయడానికి

ఇప్పుడు ప్రయత్నం చేస్తున్నారు. ఏ ప్రాంతాలలో అయితే remission ఇచ్చారో, ఆ ప్రాంతాలలో ఈ సంవత్సరానికి పాత బకాయీలు వసూలు చేయకుండా ఇంకా కొంతకాలము time ఇవ్వవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక పన్నులు వసూలుచేసే విధానంలో చాలా లోపాలు ఉన్నాయి. ఎంత పన్ను రైతు కట్టాలో అది రైతుకు తెలియడంలేదు ఏదో ఎకరాకు 15 రూపాయలో, 20 రూపాయలో fixed rental ఏర్పాటుచేసి, దానికిముందు demand notice ఇచ్చి ఇళ్ళ పన్నుకు ఏ విధంగా అయితే demand notice ఇచ్చి వసూలుచేస్తారో, ఆ విధంగా ఇదికూడా వసూలు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఇప్పుడు ఈ పన్నులు వసూలుచేసే విషయంలో, Village Munsif, కరణము చేస్తున్నటువంటి అవకతవకలు చాలా ఉన్నాయి. రైతు కట్టవలసిన దానికంటె ఎక్కువ పన్ను కట్టటం, అది పూర్తిగా ప్రభుత్వానికి రాకుండా ఉండడము, ఈవిధంగా అనేక ఇబ్బందులకు రైతు గురికావడం జరుగుతున్నది. కాబట్టి 15 రూపాయలో, 20 రూపాయలో ఏదో ఒక fixed rental ఏర్పాటుచేసి, ఈపన్నుల విధానంలో కొంత మార్పు తీసుకు రావడం మంచిదని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇక ఈ సంవత్సరం గోదావరి వరదగట్లు ఎత్తుచేసే కార్యక్రమం ప్రభుత్వము తీసుకొని చాలా చురుకుగా సాగిస్తున్నారు. ఆ గోదావరిగట్లు బలపరచేటప్పుడు ఆ గట్లప్రక్కన ఉండేటటువంటి రైతు భూమిని 400 లింకుల పొడుగు 4, 6 అడుగుల వెడల్పు చొప్పున త్రవ్వివేయడం జరుగుతుంది. అది చాలా ఖరీదైన భూమి; డెల్టా భూమి. ఎకరా 5, 6 వేలు ఖరీదు చేస్తుంది. అటువంటి భూమి గట్టు ప్రక్కన ఉన్నందువల్ల ఆ గట్లు బలపరచటానికి త్రవ్వడం జరిగినప్పుడు, దానికి ఆ రైతులకు compensation ఇచ్చే విధానంలో చాలా లోపము ఉన్నది. ఏనాడో 20, 30 సంవత్సరాల క్రితం, ఎకరాకు 2,500 రూపాయలు చొప్పున compensation ఇవ్వడానికి ఒక నిర్ణయం తీసుకొన్నారు. అంత ఖరీదైన భూమి దేనికి పనికిరాకుండా పోతున్నప్పుడు కనీసం ఆభూమి ఖరీదులో మూడవవంతైనా ఇవ్వడం న్యాయం. ఆవిధంగా compensation ఇస్తూ ప్రభుత్వము bulldozers సగం rate కు first priority తో ఆ రైతుకు ఇచ్చి ఆ భూమిని సాగులోకి తీసుకురావడానికి అవకాశాలు కల్పించవలసిందని కోరుతున్నాను.

తరువాత రాజకీయ బాధితులకు భూములు ఇవ్వడం జరిగింది. చాలా మంది రాజకీయ బాధితులకు భూములు ఇచ్చారేకాని, అవి వాళ్ళకు hand over కాకపోవడం, వాటిని సాగుచేసుకొనే పరిస్థితులు లేకపోవడము జరుగు

తున్నది. ఉదాహరణకు మా ప్రాంతములో శంకరగుప్త అనేచోట వంద ఎకరాల భూమి 20 మంది రాజకీయ బాధితులకు ఇచ్చారు. ఇచ్చి మూడు సంవత్సరాలు అయినా, ఇంతవరకు వాళ్ళకు ఆ భూమి **hand over** కాలేదు. దానివల్ల ఈరాజకీయ బాధితులు కోర్టులచుట్టు తిరగడము, భూమి ఖరీదుకంటె ఎక్కువగా కోర్టులకు ఖర్చుపెట్టడము జరుగుతున్నది. కనుక ప్రభుత్వము పట్టా ఇచ్చిన తరువాత ఆభూమిలో వారికి **security** కల్పించవలసిన బాధ్యతకూడా ప్రభుత్వానికి ఉన్నదని నేను మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

*శ్రీ జి లచ్చన్న (సోంపేట) : అధ్యక్షా, మొట్టమొదట, ఈ రోజు జరుగుతున్న **fire accidents** విషయము మంత్రిగారి దృష్టికి తీసుకురావలెనని అనుకొంటున్నాను. ఇటీవల మందసాలో ఒక చాలా ఘోరమైనటువంటి అగ్నిప్రమాదం జరిగింది. ఆ వివరాలు ప్రభుత్వానికి అందిఉంటాయని నేను అనుకొంటున్నాను.

ఈ ఏడు వేసవికాలము ముఖ్యముగా అగ్నిప్రమాదములతో ప్రారంభం అయినది. సుమారు 7 అగ్నిప్రమాదాలు శ్రీకాకుళం జిల్లా 3 తాలూకాలలో జరిగినవి. ఇంకా ఎన్ని జరిగే ప్రమాదం ఉన్నదో చెప్ప వీలులేకుండ ఉన్నది. ఈ అగ్నిప్రమాదాలలో ప్రతి ఏడు ఆహుతి అయిన కుటుంబాలకు రు. 30 లు చొ. సహాయం చేయుటకు ప్రభుత్వమునకు ఒక పాలిసీ ఉన్నది దానితో తమ బాధ్యత తీరిపోతుంది అనే ధోరణిలో ప్రభుత్వం ప్రవర్తించుట పొరపాటు. అగ్నిప్రమాదాలను శాశ్వతంగా అరికట్టుటకు చర్యలు తీసుకొనకపోవడం చాల శోచనీయమైన విషయం. అనేక పథకాలు కేంద్రప్రభుత్వానివి గాని, రాష్ట్రప్రభుత్వానివి గాని ఉన్నవి. **Low-Income Group Housing Schemes, Rural Housing Schemes** అని అనేక స్కీములకు ప్రభుత్వం ప్రకటనలు, ప్రచురణలు చేయుట చూస్తున్నాము. కాని ఇంతవరకు అగ్నిప్రమాదాలు నివారణ చేయుటకు వీలుగా ఈ స్కీమును ఉపయోగించుటకు ప్రభుత్వము ఎందుకు పూనుకొనుటలేదో అర్థముకావడంలేదు. ఈ ఏడు మందసాలో జరిగిన అగ్నిప్రమాదము, నా 30 పండ్ల ప్రజాజీవితములో అంతఘోరమైన కాల్పులు ఎప్పుడూ చూడలేదు. దురదృష్టవశాత్తో, అదృష్టవశాత్తో నేను ఆ కాల్పులు జరిగేసమయానికి సోంపేట చేరడం, కాల్పులు జరుగుతుండగా మందసా వెళ్ళడం తటస్థించింది. ముప్పావుగంట కాలములో కాలినది ప్రభుత్వ లెక్కల ప్రకారం వెయ్యి యిండ్లు అని తేల్చారు. ప్రభుత్వంవారి **Rules & Regulations** ప్రకారం పంచాయితీబోర్డు **assessment members** ను ఆధారంగా చేసుకొని తయారుచేసిన లెక్క అది. ఒక్కొక్క యింటి నెంబరును తీసుకొన్నారుగాని, ఒక్కొక్క యింటి ననుసరించి వరుసగా ముందు యిళ్ళు, వెనక యిళ్ళు ఉండి

రెండుమూడు కుటుంబాలవారు నివసిస్తున్నారు. ఆ పరిస్థితులలో నేను వేసిన అంచనా ప్రకారం కాలిపోయినవి 16 వందల ఇండ్లకు తక్కువలేవు. 4 ప్రాణాలు బలి అయినవి. అయిదు పశువులు కాలిపోయినవి. సుమారు అయిదు, ఏడు లక్షల మధ్య ఆస్తి నష్టము ఉంటుందని నా అంచనా. నాలుగు లక్షలవరకే ఆస్తి నష్టం ఉంటుందని స్థానిక ఉద్యోగులు అంచనా వేసినట్లు వినికిడి. ఒక యింట్లో ఒక రైల్వే సర్వెంట్ తాలూకు ఆయన రైల్వే ఉద్యోగములో సంపాదించు కొన్న డబ్బు (ప్రావిడెంట్ ఫండో, లోనో తెచ్చుకొన్నది) 15 వేల రూపాయలు (వందరూపాయల నోట్లు రొక్కము) తెల్లవారితే రిజిష్టరు చేసుకొనుటకు ఉంచు కొన్నది కాలిపోయినది. వారు సర్వనాశనం అయినారు. ఈ విధంగా సుమారు 10, 15 కుటుంబాలు అవస్థపడుతున్నారు. అసలు తిండికి లేనివారి గతి అదివేరే. కాని ఈ విధంగా కొద్దో, గొప్పో ఆస్తులు ఉన్నవారు దరిద్రులు అయినారు. సర్వదుంబాల ఈనాం మాదిరిగా మందసాగ్రామం తయారయినది. 26వ తేదీన జరిగిన ఈ అగ్నిప్రమాదం గురించి నేను కలెక్టరుగారికి స్వయముగా టెలిగ్రాం యిచ్చినాను. ఫైర్ ఇంజన్ కొరకు దగ్గర 45 మైళ్ళ దూరములోవున్న ఒరిస్సా ప్రావిన్సు ఆఫీసరుతో ఫోనులో మాట్లాడించాము. పళాసాదగ్గర 9 మైళ్ళ దూరములో టెలిఫోను ఉంటే మనిషిని పంపించి ఫోనులో మాట్లాడిస్తే వారికి D. S. P. పర్మిషన్ లేనిదే రావడానికి వీలులేదని Orissa Fire Officers చెప్పారు. అదివరకే వారు బారువలో, సోంపేటలో జరిగిన fire accidnets కు కబురు వెళ్ళిన వెంటనే బరంపురం Fire Station వారు వచ్చి సహాయం చేశారు. కాని దురదృష్టవశాత్తు మందసా కాల్పుల సమయంలో టెలిఫోనులో పిలిస్తే, అది out of jurisdiction అని, బయటకు వెళ్ళుటకు D. S. P. పర్మిషన్ కావాలి అని చెప్పి, రాలేదు. అక్కడికి శ్రీకాకుళం 60 మైళ్ళ దూరములో ఉన్నది. మొత్తం శ్రీకాకుళంజిల్లాకు అంతటికీ ఒక్క శ్రీకాకుళం లోనే Fire Engines ఉన్నవి. తాలూకాకు ఒక Fire Station చొప్పున పెట్టమని ఎన్నాళ్లనుంచో అఘోరిస్తున్నా అవకాశంలేదని, డబ్బులేదని ప్రభుత్వం వారు చెబుతున్నారు. ఇలా ప్రతి ఏడు యిండ్లు తగలబడి కాలిపోతుంటే, సరఫరా చేయుటకు డబ్బు ఉంటుందిగాని, ఇండ్లు తగలబడిపోకుండ ఉండుటకు ఏదైనా పథకము వేసి సహాయము చేయవలెనని అడిగితే డబ్బు లేదంటారు. అది సరైన ధోరణి కాదని మనవిచేస్తున్నాను. ప్రమాదాలు రాకుండా రక్షించేందుకు ప్రభుత్వం ప్రయత్నంచేయాలి. ప్రమాదంవస్తే చూస్తాములే - అనే పద్ధతి సరైనది కాదు. కనీసం తాలూకాకు ఒక Fire Station అయినా తప్పనిసరిగా ఏర్పాటు చేయవలసిన అగత్యం ఉన్నది. కాని "మాకు చేతకావడంలేదు" అని చెప్పితే అది ప్రజల దురదృష్టం అనుకోవలెనో, దౌర్భాగ్యము అనుకొనవలెనో, లేక ప్రభుత్వ మును గురించి ఏమి చెప్పవలెనో నాకు అర్థము కావడంలేదు. ఇది చాలా తీవ్ర

మైన విషయము. అక్కడ మందసా ఫారెస్టు కూడ ఉన్నది. ఇండ్లు కాలిపోయిన వారికి రు. 30 లు చొప్పున యిచ్చినాము, ప్రభుత్వము డ్యూటీ అయిపోయినది అని అనుకుంటే అక్కడి ప్రజలు తిరిగి తేరుకొని తమ జీవితమును నడిపించుకునే అవకాశము లేదు. అక్కడి పరిస్థితి గురించి నేను కూడ ఒక రిపోర్టు వ్రాస్తున్నాను. త్వరలోనే ప్రభుత్వమునకు అందజేస్తాను. ఇప్పుడు కాలిపోయిన ఇండ్లకు material కొరకు లోను యిస్తే, ఆ లోను ద్వారా జింక్ షీట్సు వగైరా సప్లయిచేస్తే, loan basis మీద వాటిని సప్లయిచేస్తే ప్రయోజనంగా ఉంటుంది. లేనిచో తిరిగి గడ్డి, చెత్త చెదారముతో ఇంటి కప్పులు వెనుకుంటే, మళ్ళీ అగ్ని ప్రమాదాలకు లోనుకావడం, మళ్ళీ రు 25 లు గాని, రు 30 లు గాని యివ్వడం జరుగుతూ ఉంటుంది. ఈ సహాయంకొరకు ప్రభుత్వ అధికారులు అక్కడకు వెళ్ళి చూచేందుకు ప్రయాణపు ఖర్చులు, ప్రజల సహాయానికి ఇచ్చే డబ్బు సరిసమానం అవుతూంటాయి. దీనికంటె లోనుక్రింద ఇండ్ల కొరకు material supply చేస్తే బాగుంటుందని. నా మనవి. Low Income Housing Schemes, Rural Housing Schemes ఉన్నవి. వాటిని ఆచరణలో పెట్టుటకు ఒక పథకము వేయాలి. ఈ ఏడు ఇన్ని గ్రామాలలో ఇన్ని ఇండ్లు కట్టిస్తాము అని ఒక ప్లాను వేసుకొని అమలుజరిపి అయిదు, పది ఏండ్లలో అగ్నిప్రమాదములనుండి పూర్తిగా ప్రజలను రక్షించుటకు పూనుకొనవలెనని ప్రభుత్వానికి మరీ నొక్కి చెబుతున్నాను. ఆ విధంగా ఒక పథకం వెంటనే తయారుచేస్తారని ఆశిస్తున్నాను. మందసా అగ్ని ప్రమాద పరిస్థితిని స్వయముగా చూచి తెలుసుకొనుటకు రెవిన్యూబోర్డు మెంబరు గాని, మంత్రిగారు గాని వెళ్ళితే చాల సంతోషము. కనీసము రెవిన్యూబోర్డు మెంబరును పంపినా బాగుంటుంది. అక్కడ 26 వ తేదిన అగ్నిప్రమాదము జరిగింది. 27 వ తేదీ ఉదయం శ్రీకాకుళంనుంచి fire engines రావడంవల్ల ఆనాడు కొంత రక్షణ జరిగింది. తిరిగి 27 వ తేదీ ఉదయం 4 ఇండ్లు, సాయంత్రం 20 ఇండ్లు కాలినవి. హైస్కూలు ప్రధాన భవనము కూడ దగ్ధము అయ్యేది. కాని అప్పటికి fire engines వచ్చి ఉండటంవలన హైస్కూలును రక్షించుకోగలిగారు. స్కూలుకు సంబంధించిన ఒక షెడ్ మాత్రం కాలిపోయింది. 26 వ తేదికి fire engines వచ్చివుంటే 27 వ తేదిన తిరిగి అగ్నిప్రమాదము వచ్చే అవకాశం ఉండేది కాదు. అగ్నిజ్వాలలు ఆర్పుకోలేక, నీరులేక అక్కడి ప్రజలు నిరాశచెంది, నిస్పృహచెంది పడివుంటే ఏ మూలనుంచో మళ్ళీ అగ్నిరగుల్కొని రెండుసార్లు అగ్నిజ్వాలలు లేవడం జరిగింది. అదృష్టవశాత్తు 27 వ తేది ఉదయానికి fire engines రావడంవల్ల పెద్ద ప్రమాదం సంభవించకుండ రక్షించుకోగలిగారు. దీనికితోడు 1, 2 తేదీలలో పెద్ద వానలుపడినవి. సుమారు అన్నీకలిసి 1700 ఇండ్లు కాలిపోతే వారందరూ ఇండ్లలో ఉండే

ఆస్కారము లేకుండపోయింది. ఏ పంచలలోనో, హైస్కూలు భవనము లోనో, షెడ్లలోనో, రాజాగారి కోటషెడ్లలోనో తలదాచుకొని సంసారాలు సాగిస్తున్నారు. వానలు పడుటవల్ల చాల భీభత్సపరిస్థితి ఏర్పడినది. నేను 2వ తేదీన వెళ్ళి చూచిరావడం తటస్థించింది. వీలైతే మంత్రిగారుగాని, లేక బోర్డు మెంబరు గాని తప్పకుండ వెళ్లి చూడవలెనని కోరుతున్నాను. రూల్సుప్రకారము ఇచ్చాము, మిగతాది మాకు సంబంధములేదు అనే మొండి ధోరణి మానివేసి వారికి కావలసిన సహాయం పూర్తిగా లభించే విధానము చూడవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రెవిన్యూకు సంబంధించి మూడేండ్లనుంచి, ప్రతి అసెంబ్లీ సమావేశము లోను, బడ్జెటు సమావేశములలోను అవకాశము వచ్చినప్పుడల్లా మొరబెట్టు కొంటున్నాము. మైనర్ ఇర్రిగేషన్‌కు సంబంధించి ఆ ప్రాంతంలో ఈనాటి వరకు ముక్తిలేదు. శిస్తులు జబర్దస్తీగా వసూలుచేస్తున్నారు. రెండుసంవత్సర ముల శిస్తులు బకాయీలు ఒకేసారి కట్టాలంటున్నారు. ఇవిగాక ఒకవైపు స్మాల్ సేవింగ్స్‌కు కట్టాలి. రెండోప్రక్క బ్లాక్ డెవలప్‌మెంట్ మేళాలు, గోలలు జరుగుతూనే ఉన్నవి పంచవర్ష ప్రణాళికలు ఉన్నవి. అన్నింటికీ చందాలు ఇవ్వాలి. నీటివసతులు కల్పించకుండ, **Minor irrigation works** ఏవీ తీసుకొనకుండ, మరమ్మతులు చేయకుండ, రెండేండ్ల శిస్తులు బకాయీలు వసూలుచేస్తూ, ఇవిగాక వలంటరీగా ఇవ్వవలసిన స్మాల్ సేవింగ్స్‌ను జబర్దస్తీగా వసూలుచేస్తుంటే, దీనిని 'దుర్మార్గము' అంటే తప్పుకాదని మీరు అంగీకరిస్తారని నా నమ్మకము. పచ్చిదుర్మార్గము. ఇంతకంటె దుర్మార్గము ప్రపంచంలో ఉండదని నా నమ్మకం. రైతులకు కావలసిన నీటిసరఫరా చేయుటలేదు. ఎస్టేట్సుపోయి ఎన్నాళ్ళు అయినదో ఆలోచించండి "వీరు ఊరికెనే నోటి మాటలు అసెంబ్లీలో చెబుతూంటారు. వీరిపని ఇంతే, వీరు చేసేది ఏమీలేదు" అనే ధోరణిలో ప్రభుత్వము ఉన్నదేమో! ఒకవేళ ప్రజలనుంచి "శిస్తులుకట్టము, ఏమీకట్టము, మీరు ఏజెంరి తాశిల్దారుగారు? వచ్చినదోవను దయచేయండి" అని చెప్పే పరిస్థితివస్తే అది ప్రభుత్వంయొక్క బాధ్యత, జవాబుదారీ అవుతుందిగాని, ప్రజలదిమాత్రము కాదు అని నేను తమకు మనవి చేయదలచుకొన్నాను. ఈ భరింపరాని పరిస్థితులు రోజురోజుకూ పెరిగిపోతున్నవి. ఈ అక్రమాన్ని అరికట్టాలి. ప్రభుత్వం వెంటనే కనీసం ఇర్రిగేషన్ మరమ్మతులు చేయించాలి. కలెక్టరు "ఏమి చేస్తాము, **staff** లేదు" అంటారు. జిల్లాపరిషత్తుల గురించి గొప్పగా చెబుతున్నారు. మా జిల్లాపరిషత్తు జనరల్‌బాడీ మీటింగ్ మొన్న 2 వ తేదీన అయినది. మాకు ఏ అధికారాలు ఉన్నాయో తెలియదని అంటారు మా **Chairman. Chairman** కు తెలియకపోతే తెలియకపోవచ్చు. **District Planning**

Secretary గా గత 10 సంవత్సరాల అనుభవం ఉన్న ఆయన యిప్పుడు జిల్లా పరిషత్తుకు సెక్రటరీగా ఉంటున్నాడు. ఆయనను అడిగితే నేనుకూడ గవర్న మెంటుకు వ్రాసి కనుక్కోవాలి అంటాడు. బ్లాక్ సమితులు జిల్లా పరిషత్‌ల ద్వారా సర్వాధికారాలు ప్రజల చేతులలో పెట్టేశాము అని పత్రికలలో తాటికాయంత అక్షరాలను చదువుకోలేక చస్తున్నారు జనం. అక్కడికి వెళ్ళి అడిగితే ఏమి కనబడదు వాళ్ళకు గ్రాంటులు లేవు అంటారు. Minor Irrigation అంతా జిల్లా పరిషత్‌దే అంటారు. అది ఎవరిదైనా కాని ప్రజలదిమాత్రం జవాబుదారీ కాదు. జిల్లా పరిషత్ చేస్తుందా? కలెక్టర్ చేస్తారా? P W D. Divisional Engineer చేస్తాడా? Superintending Engineer sanction చేయవలెనా? అనే వాటితో ప్రజలకు నిమిత్తంలేదు. వాళ్ళకు కావలసింది వాళ్ళయొక్క పొలానికి సకాలంలో సక్రమంగా నీటిసరఫరా. అది చేయ నప్పుడు వచ్చిన అధికారిని తిరిగి పొమ్మనిచెప్పే అధికారం ప్రజలకు ఉన్నది. "వాళ్ళు అమలు పరచలేదు. చూస్తాము" అనే ధీమాలో ప్రభుత్వం ఉంటే ఆ సవాలును అందుకోడానికి మేము తయారుగా ఉన్నాము. మేము దానికేమి జంకము. ఆ సవాల్ తప్పకుండా అందుకుంటామని మనవి చేస్తున్నాను. ఇప్పటి కైన మించిపోయినది ఏమీలేదు. ఒకరోజు కాదు, రెండురోజులు కాదు, 12 సంవత్సరాలు ఓర్పుతో ఉన్నారు. Minor Irrigation మరమ్మతులు లేవు. Major Irrigation మాట దేముడెరుగు. వాళ్లు కట్టేదిఎప్పుడో? Minor Irrigation ద్వారా నీరు సరఫరా చేసుకునే అవకాశం లేకున్నప్పుడు, రైతులు ఎందుకు ఈ ప్రభుత్వాన్ని గుర్తించాలి, ఎందుకు ఈ ప్రభుత్వాన్ని బలపరచవల సిన అవసరంఉన్నదని అడుగుతున్నాను. అందువల్ల ఈ విషయంకూడ పరిశీలించ వలసిన అవసరం ఉన్నది.

Survey settlement వ్యవహారం చెప్పనక్కరలేదు. ఎవరి భూమి ఎవరి పేర నమోదు అవుతున్నదో బ్రహ్మదేముడికే తెలుసు. ఆ Settlement Officer కు కూడ తెలియదు. సంతకాలు పెట్టడం తెలుసు ఆయనకు. ఆయన సంతకాలు పెడుతున్నాడు. Batches after batches వెళ్ళిపోతున్నాయి. తీరా చూస్తే రామయ్య భూమి ఎల్లయ్య పేర, ఎల్లయ్య భూమి కామయ్య పేర పట్టా అయింది. ఇది ఎంత విపరీతమైన విషయం? దీనికి appeal చేసుకో డానికి కూడా ఆస్కారం లేకుండాపోతున్నది. Individual notice లేదు. ఇస్తామని ఇదివరకు శాసనసభలో హామీయిచ్చింది ప్రభుత్వం. ఇంతవరకు యివ్వ లేదు. Appeal కు వెడదామంటే నీ notice ఏది? అది తీసుకురమ్మంటారు. Individual notice లేదు. తాసిల్దారు వాడిదగ్గర చెవినులిపి, ముక్కునులిపి ఆ భూమికే శిస్తు వసూలు చేస్తాడు. కాని, పట్టామాత్రం మరొకరి పేర నమోదు

అయిఉంటుంది. ఇది ఈనాటి Survey Settlement విధానం. ప్రస్తుతం దీని యొక్క పరిస్థితి ఏమో ప్రభుత్వానికి అర్థం కాకపోవచ్చు. కొద్దిరోజులలోనే యిది చాల అరాజకానికి, ఆందోళనకు, అల్లరికి దారితీస్తుంది. దీనిని సర్దుకోవలసిన అవసరం ఉన్నది దీనిని జాగ్రత్తగా పరిశీలించకపోయినట్లయితే చాల చిక్కులువస్తాయి. గ్రామాలలో ఒకరి భూమి మరొకరి పేర నమోదు అయిపోతున్నది. ఇది చాల ప్రమాదమైన పరిస్థితి అని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

సహకారసేద్యం అని ఎన్నివందలో, ఎన్నివేలో సహకార సంఘాలు పెడతామంటున్నారు. పేపర్లలో చదువుతున్నాం. అవి ఎక్కడ పెడుతున్నారో భూమి ఉన్నచోట పెడుతున్నారో, కాగితాలమీద పెట్టుకుంటున్నారో బ్రహ్మదేముడికి తెలియాలి. మాకు ఎవరికి తెలియదు. పెనాల్టీలు కట్టుకొని దిక్కులేని వాళ్ళు బంజరుభూములు దున్నుకునే పద్ధతిని యింకా ఎన్నాళ్ళు సాగించాలి? దానికి కూడ ఒక పంచవర్ష ప్రణాళిక తయారుచేయాలని ఉద్దేశ్యము ఉంటే మాకేమి అభ్యంతరం లేదు. Unauthorised occupation క్రింద ఉన్న భూములను, బంజరుభూములను penalty కట్టి దున్నుకునే భూములను యిన్ని ఏళ్ళలోగా—3 ఏళ్ళో, 5 ఏళ్ళో assignment programme complete చేస్తామని limit పెట్టుకోడానికి ప్రభుత్వానికి ఏమి అడ్డు వచ్చినది? ఎందుకు ఆ పని చేయలేకపోతున్నారు? రెవెన్యూ విధానంలో గవర్నమెంటు ఒకప్రక్క, Board of Revenue ఒకప్రక్క ద్వంద్వప్రభుత్వంసాగిస్తున్నారు. ఈ రెండూ ఉండికూడ 25 సంవత్సరాలనుంచి ఈ చిన్నపనిని చేయలేక పెనాల్టీలు కట్టుకుని భూములు దున్నుకునే పద్ధతిని యింకా కొనసాగిస్తున్నది. ఇలా ఎంతకాలం సాగిస్తారు? ఒక limit పెట్టి 5 ఏళ్లలోగా మిమ్మల్ని ఈ భూమినుండి తొలగించి గౌతు లచ్చన్నకో, ఎల్లయ్యకో, రామయ్యకో, రాజకీయబాధితుడికో, వ్యాధితుడికో యిచ్చేశామంటే పీడపోతుంది. ఆ పద్ధతి చేసినా మంచిదే. ఏదో ఒకటి తేల్చకుండా చావుకాక, బ్రతుకుకాక ముంచుతున్నారు వాళ్ళను. Assignment programme కు ఒక limit పెట్టుకుని త్వరగా complete చేయాలని తమద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Famine conditions గురించి ఒక విషయం మనవిచేయాలి. ఎంతమంది చచ్చిపోయారో చెప్పండి, అప్పుడు మేము అది famine అవుతుందో, కాదో కొలతబద్ద పెట్టి నిర్ణయిస్తామనే policy యింకా సాగుతున్నది. ఇది సరైనపద్ధతి కాదు. Famine conditions లేకుండా చేసే programme ఒకటి కావాలి. చిత్తూరుజిల్లాలో క్షామపరిస్థితి అని ఒప్పుకుంటే అక్కడ Famine Code ప్రకారంగా, అక్కడ ఆపని చేయాలి యీపనిచేయాలి, యిన్ని ఖర్చులు ఖర్చుఅవుతుంది, ఈ బాధ అంతా మన కెందుకు? Famine అని ఒప్పుకోకుండా ఏదో సహాయం

చేదాము అనేపద్ధతిలో ప్రభుత్వ పాలసీలు వస్తున్నాయి. ఈ policy కొన్ని సంవత్సరాలనుంచి వస్తున్నది. చిత్తూరుజిల్లాలోనేకాదు, అనంతపురం జిల్లాకాని, శ్రీకాకుళం జిల్లాకాని, కృష్ణా జిల్లాకాని, ఆదిలాబాద్ జిల్లాకాని, వరంగల్ జిల్లా కాని ఎక్కడైనసరే famine conditions లేకుండా చర్యతీసుకునే విధానాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచించవలసి ఉన్నది. Famine అని ఒప్పుకుంటే Famine code అంతా మన నెత్తిమీద పడుతుందనుకుంటే Famine code మార్చండి. Famine code మార్చడానికి అవకాశం ఉన్నది. India Government తో consult చేయండి. ఏనాడో మన తాతలు, ముత్తాతలు పుట్టక ముందు తయారైన famine code ను ఈ కాలానికి అవసరమైన రీతిగా సవరించుకుని వ్యవహారం చేయవలసిన అగత్యం ఎంతైన ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో 1958 లో వచ్చిన వరదల నష్టాలను గురించి పరిశీలించడానికి రెవిన్యూ మంత్రిగారు దయతో శ్రీకాకుళం జిల్లాలో పర్యటన చేశారు. చాలమంది మంత్రులు వెనకటి Chief Minister గారు, వెంకటరావుగారు, జె. వి. నరసింగరావుగారు అంతా అరడజన్ మంది పర్యటనచేసి "మీ శిస్తులు వసూలు చేయము. ఫరవాలేదు" అని చెబితే నిజమేననుకున్నారు వాళ్ళు. కాని ఈనాడు గత సంవత్సరం శిస్తు, ఈ సంవత్సరం శిస్తు ఒకేసారి కట్టాలని అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో నరసన్నపేట తాలూకాలో "మంత్రిగారు యిలా చెప్పారు అని అంటే మాకు అదంతా తెలియదు అని అంటున్నారు. కలెక్టరు దగ్గరకుపోయి మొఱపెట్టుకుంటే "మీకు పంటపోయి నట్లుగా కరణంగారు, తహసిల్దారుగారు వ్రాయలేదు కాబట్టి కట్టుకోవాలి" అని అంటున్నారు కరణాలు, తహసిల్దారు దయ ధర్మంమీద ఈనాడు రెమిషన్‌పొందే అవకాశం కలుగుతున్నది. ఇది చాల ఘోరమైన పరిస్థితి. గ్రామాలలో చాల అలజడిగా ఉన్నది. ఈ మధ్య నేను నరసన్నపేట ప్రాంతంలో తిరిగాను. ఏఊరువెళ్ళినా ప్రతివారు యిదే బాధపడుతున్నారు. Secretariat వారు Revenue Board కు వ్రాస్తారట. Revenue Board కలెక్టరుకు వ్రాస్తే, కలెక్టరు R. D. O. కు, R. D. O. తహసిల్దారులకు వ్రాస్తారు, ఆఖరకు తహసిల్దారు V. Ms. ను, Revenue Inspectors ను తిట్టడం. తహసిల్దారును కలెక్టరు అనడం ఈ పద్ధతిలో వసూళ్ళు జరుగుతున్నాయి. ఇది ప్రభుత్వం అనుకోవాలో, దానికి మర్యాద ఉన్నదో లేదో నాకు తెలియదు. Public meeting లో చేసిన announcements ను honour చేసుకోలేక technical difficulties అని కాగితాలు అడ్డుపెట్టుకొని పంటలు సర్వనాశనమై దుంపాలా అయిపోయి దివాళాతీసిన రైతును—sand cast relief loans అని, మట్టి అని, మశానం అని పేపరులో వందన్నర చదివాము. అవి ఏవి లేవు సరికదా వరదలవల్ల

పంట పాడైన ఏడాదికి శిస్తు రెమిషన్ లేకుండా ఆ శిస్తు కూడ ముదరాతో కట్టుకోమని చెప్పే విధానాన్ని ప్రభుత్వం ఈ రోజు అమలుపెడుతున్నది. ఇరుగు పొరుగు భూములలోనే ఒక పొలంలో పంట పోయింది అని రెమిషన్ ఉన్నది, మరొకదానికి పంట పండింది అని రెమిషన్ లేదు. ఇటువంటి అవకతవకలు రెవెన్యూ విధానంలో జరుగుతున్నాయి. ప్రభుత్వాన్ని దీనినిగురించి పరిశీలించ మని కోరుతున్నాను.

ఆఖరుసారిగా **minor irrigation** గురించి మనవిచేయాలనుకుంటు న్నాను. **Minor irrigation** ను జిల్లా కలెక్టరుకు యిస్తారో, జిల్లా పరిషత్‌కు యిస్తారో నాకు తెలియదు. ఎవరికి **minor irrigation responsibility** యిస్తారో ఆ అధికారిక్రింద ఒక **Assistant Engineer** ను, ప్రత్యేక **staff** ను ఏర్పాటుచేస్తేగాని **minor irrigation** పనులు జరగవు. **Estate** గ్రామా లలో నీటి సరఫరా విషయంలో ప్రతి ఏటా రైతులు దెబ్బలాడుకొని బుర్రలు పగులగొట్టుకొనే పరిస్థితులు వస్తున్నాయి. వాటికి లస్కర్స్ **appointment** జరగలేదు. లస్కర్స్ **appointment** జరిపించడం, ప్రత్యేక **staff** ను **minor irrigation** పనులు చూడటానికి **minor irrigation** పనుల బాధ్యత నిర్వర్తించే అధికారికి అప్పగించే విధానం చూడాలని మనవిచేస్తూ తమదగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. పోతరాజు (నరసపట్నం-రిజర్వుడు) : అధ్యక్షా, మాజీమంత్రి శ్రీ లచ్చన్నగారు......... .

మిస్టర్ స్పీకర్ : మీరు యిప్పుడు ఏమీ చెప్పడానికి వీలులేదు. మీకు యిచ్చే అవకాశములో చెప్పండి.

*శ్రీ యం. మునుస్వామి (గూడూరు-రిజర్వుడు) : అధ్యక్షా, రెవిన్యూ డిమాండుపై మాట్లాడుతూ నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా, బంజరుభూముల పంపకములోనున్న సాధకబాధకములను గురించి చాలమంది గౌరవసభ్యులు చెప్పారు. గతసంవత్సరం, శ్రీ కళా వెంకటరావు గారు రెవిన్యూమంత్రిగా ఉండిన సమయమున, వారు యీ బంజరుభూముల పంపకము ఒక సమస్యగా అయిపోయినదని, యీ సంవత్సరమే తాము యీ సమస్యను పూర్తిగా పరిష్కరించదలచుకున్నట్లు, అందుకుగాను యీ సంవత్సర మునకు 'బంజరు భూముల పంపకపు సంవత్సరం' అని నామకరణం చేయుదా మన్నట్లుగాను అన్నారు. ఆయన యీ సమస్యను సంపూర్ణముగా పరిష్క రించాం యింక బంజరుభూముల గురించి ఎటువంటితగాదాలు వుండవని, ఏఒక్క ఎకరము పంపకము చేయకుండ మిగిలివుండదని చెప్పారు. కాని దురదృష్ట

వశాత్తు వారు యింక మనకు లేకుండ పోయినారు. ఆ సమస్య కూడ పరిష్కారము కాకుండ అలానే, పూర్తిగాకుండా వుండిపోయినది. ఇప్పుడు శ్రీ రంగారెడ్డిగారు మంత్రిగానుంటున్నారు. వారుకూడ చాలా అనుభవముగలవారు హైదరాబాదు ప్రభుత్వములో రెవిన్యూమంత్రిగా నుండినవారు. వారు యీ బంజరుభూముల పంపకములో వచ్చు సమస్యలను అన్నింటిని సాకల్యముగ పరిశీలించి, కళా వెంకటరావుగారు ప్రారంభించిన యీ కార్యమును పూర్తి చేయుదురని విశ్వసిస్తున్నాను. దీనిలో మద్రాసు ల్యాండు ఆక్టు అని వేనకువేల ఆక్టులున్నవి. ఎన్ని వున్నాయో మంత్రులకు గాని, కలెక్టర్లకు గాని, సెక్రటరీలకుగాని ఎవరికీ తెలియదు. దీనిలోనున్నన్ని చిక్కులు మరెందులోను లేవు. ఒక భూమిని అసైన్ చేయవలయునన్న గ్రామాధికారి లెవల్ నుండి ప్రభుత్వపు లెవల్ వరకు ఎన్నో చిక్కులు ఏర్పడుతున్నవి దరఖాస్తులు పెట్టుకొంటే తొందరగా పరిష్కారమవవు, కొన్నింటికి జవాబులు కూడ రావు. ప్రభుత్వం అధికోత్పత్తి సాధించవలయునని ఒకప్రక్క చెబుతూ యీ ఆక్టులవలన వచ్చే చిక్కులను తీర్చలేక దానిని సరిగాఅమలు జేయలేకపోతున్నది. బంజరుభూములు కావాలని భూమిలేని పేదవారు దరఖాస్తులు పెట్టుకుంటే దానికి, ప్రభుత్వమే ఆక్షేపణ చెబుతుంది. అంతేగాక, దీనికి ప్రజాసహాకారము లేకపోవడం కూడ ఒక కారణమవుతున్నది. సామాన్యముగా గ్రామములలో భూమిలేనివారు హారిజనులై వుంటార్రు. మిగతా తరగతులలోను వుంటారనుకోండి, కాని, ముఖ్యంగా హారిజనులే భూమిలేనివారై వుంటూరు. వారికి భూమి యివ్వడంలో ప్రాముఖ్యం యివ్వవలసిందే. కాని వూరిలోవుండే యితరకులాల రైతులు తమ పశువులు మేయడానికి భూమి లేదనో, పోరంబోకులేదనో ఏదోకారణముతో వారికి యివ్వకుండా వుండడానికి మార్గాలు అన్వేషిస్తూ వుంటూరు. అంతకు మితిమీరి కోర్టులకుకూడ వెడుతున్నారు. అందువలన భూమిని అసైన్ చేయు విషయములో వస్తున్న యీ చిక్కులకు వెంటనే ఒక పరిష్కారమార్గమును వెంటనే ఆలోచించవలసిందిగా మనవిజేస్తున్నాను.

రాజకీయ బాధితులసమస్య ఉన్నది. నాకు తెలిసిన నలుగురైదుగురు జైళ్ళకు వెళ్ళి వచ్చిన రాజకీయ బాధితులున్నారు. వారు ఎన్నో అవస్థలు పడుతున్నారు. రాజకీయబాధితుల విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. భూములివ్వడములో కూడ కొన్ని చిక్కులు ఏర్పడుతున్నవి. ఒక రాజకీయ బాధితునికి సాగుచేసుకో వలసిందిగా ప్రభుత్వము కొంత భూమి నిచ్చినది. దానికి వ్యతిరేకంగా అక్కడి వి. యం. తనకు కావాలని సెటిల్మెంట్ వారిచేత తనకు పట్టా తెప్పించుకున్నాడు. గత సంవత్సరం శ్రీ రంగా రెడ్డిగారు ఆ రాజకీయ బాధితునికి మరల ఆ భూమిని శాంక్షన్ చేశారు. యింతకుముందు

సెటిల్మెంటువారి ఆర్డర్సును కాన్సిల్ చేసి. కాని ఆ వి. యం. యిప్పుడు కోర్టుకు ఎక్కాడు. ఇంక అది ఎప్పుడు పరిష్కారమవుతుందో, చివరకు ఆ భూమి అతనికి వస్తుందో, రాదో కూడ తెలియదు. కనుక యీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించుటకు పూనుకోవలసిందిగా కోరుతున్నాను.

తరువాత, రైతులు యింతంత శిస్తును యిన్ని దినములలోగా చెల్లింపవలయునని విలేజి ఆఫీసర్లు ముందుగా ఒక పట్టిక తయారుచేసి వాటిని రైతులకు అందజేయవలసి వున్నది. తద్వారా వారు తాము ఎప్పటిలోగా, ఎంత శిస్తు చెల్లింపవలయుననే విషయమును తెలుసుకొని సమయములోనే శిస్తును చెల్లించడానికి సిద్ధమవుతారు. అట్లాగాకుండ తహసీల్దారు, కరణం, రెవిన్యూ యిన్స్పెక్టర్ ఒకసారివచ్చి పశువులను విప్పుకొనిపోతుంటే అప్పుడు వారు వసూళ్ళకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఇటువంటి యిబ్బందులు రైతులకు కలుగకుండా ఫలానా తేదీలోపల యింతసొమ్మును ఫలానావారు చెల్లించవలయునని వారికి ముందుగా నోటీసు యిప్పించే ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతున్నాను.

1957-58 సంవత్సరంలో నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట తాలూకాలో వరదలు వచ్చినవి. ఎంతో ఆస్తి, పశునష్టము జరిగింది. కొంతమంది మనుష్యులు కూడ చనిపోయినారు. ఆ విషయమును గురించి మన మిక్కడ చర్చించాము కూడ. అటువంటి పరిస్థితిలో ఆటులతుల రూపాయిలు లోనుగా యిచ్చినారు. అప్పటికే అచ్చట 10, 15 లక్షల రూపాయిల అప్పుల వసూళ్ళు నిలిచివున్నవి. ఇంకొక పది సంవత్సరములకుగాని వారు కోలుకొనే అవకాశములు కనిపించడం లేదు. ఇటువంటి పరిస్థితిలో వారిని యిప్పుడు మొత్తము బకాయి చెల్లించమని పట్టుబడుతున్నారు. వారు చెల్లించలేని స్థితిలోనున్నారు. శ్రీ సంజీవయ్యగారు, కళా వెంకటరావుగారు అక్కడకు వచ్చినప్పుడు నేను పరిస్థితులను వారికి విశదముగా చెప్పినాను. కనీసం ఆ లోన్ ఎరియర్స్ పైన అయ్యే వడ్డీని అయినా తీసివేస్తే వారికి కొంత సులభమవుతుందని నేను అప్పుడు చెప్పాను. దినదినమునకు చక్రవడ్డీతో ఆ మొత్తము పెరిగిపోతున్నది గనుక వడ్డీనైనా తీసివేయవలసిందిగా ప్రభుత్వమును కోరుతున్నాను. తెలంగాణాలో కొన్నిచోట్ల ఆ విధముగా చేశారు. ఆ విధంగానే యిక్కడకూడ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (అనవర్తి) : అధ్యక్షా, ఈ నాడు మన ముందున్న పద్దును బలపరుస్తూ, ఒకటి రెండు ప్రధానమైన విషయములను చెప్పదలచుకున్నాను.

ప్రధానముగా, భూమిశిస్తు విధానములో మార్పులు రావాలని చాలకాలమునుండి అందరూ చెబుతున్నారు. అయినప్పటికీ, యింతకాలము నుండి

ఆ విధానములో ఏ విధమైన మార్పులు తీసుకొని రాకపోవుటకుగల కారణము లేమో తెలియుటలేదు.

ఈనాడు చాలమంది రైతులు అమాయకులు, చదువురానివారు. అసలు వారికి ప్రభుత్వం లెక్కలలో ఎంతభూమి ఉన్నదో ఎంత శిస్తు చెల్లించాలో కూడ తెలియకుండా ఉన్నది. Taxation principles లో పన్ను కట్టేవారికి ఎంతపన్ను కట్టాలో నిశితంగా తెలియజేయడమనేది ఒక ముఖ్యమైన principle కాబట్టి వారికి తెలియజేయుట చాల అవసరం. Taxation note book గాని, ఒక form గాని ఇస్తూ, ఎంత కట్టవలెనో ముందుగా తెలియజేయడం చాల అవసరం. ఈ విషయం పదేపదే చెప్పవలసిన అవసరంలేదు. మంత్రిగారు దీనిని గురించి తగు శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను. ఈనాడు village officers పన్నులు వసూలుచేయడం జరుగుతుంది. అసలు institution of village officers ఉండాలా; అక్కరలేదా అనేదానిని ప్రధాన విషయంగా మనం గమనించాలి. నా అభిప్రాయం ప్రకారం village officers institution చాల పురాతనమైనది. ఇది feudalistic relic గా మాత్రమే ఉన్నదను కొంటున్నాను. ఇది త్వరగా పోతేనేగాని villages లో ప్రజలకు ముక్తి ఉండదనుకొంటున్నాను. ఈనాడు village officers కు 20, 25 రూపాయల జీతం ఇస్తున్నాము. Village officers ఇదివరకు హోదాగా, హుందాగా, గౌరవంగా ఉండేవారు. ఇప్పుడుకూడ కొద్దిమంది ఉంటూనే ఉన్నారు. కాని రోజులు మారినకొలదీ, set up లో, social status లో economy లో మార్పులు వస్తున్నాయి. జీతం ఉన్నా లేకపోయినా న్యాయంగా పదవి నిర్వహించాలనే అభిలాష యీనాడు village officers లో ఉంటుందను కోవడం పొరపాటు కాబట్టి యీ institution లో మార్పులు తేవాలి. దీనిని పూర్తిగా abolish చేసి, దానికి ప్రత్యామ్నాయంగా ఏ పంచాయతీ బోర్డు లకో యీ కార్యక్రమాలను అప్పజెప్పితే బాగుంటుంది. అట్లు కానిపక్షంలో village officers కు పూర్తిజీతాలిస్తూ, permanent employees గా భావించి వారిని సంతృప్తి పరచి, ఇబ్బందులు లేకుండా చేయడం మంచిది. అంతేకాని ఇప్పుడున్న institution continue చేయడం బాగుగాలేదని నేననుకొంటున్నాను.

ఈనాడు villages లో service inams ఉన్నాయి. వెట్టి, చాకలి మున్నగు వృత్తులవారికి ఇచ్చిన ఈనాములున్నాయి. అవి ఇప్పుడు సర్వీసులో ఉన్నవారి చేతులలో లేనేలేవు. వారు అమ్ముకోవడమో, ఇతరులు తీసేసుకోవ డమో జరిగిపోయింది. ఇవి litigation కు, తగాదాలకు కారణభూతమవు తున్నాయి.

*Mr. Speaker :* I shall hold the Congress Party responsible if there is no quorum, and I shall adjourn the House for the whole day. So let the Congress Party take care. Others (referring to the opposition benches) have no responsibility. On the other hand, they may be interested in getting it in confusion. I am thankful to them : they are all sitting. So, I am warning the Congress that they should always see that the quorum is maintained.

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి : సర్వీసు ఈనాములు ఎవరిచేతిలో ఉన్నాయి ఎవరు అనుభవిస్తున్నారు; ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఈనాములు యిచ్చినదో, ఆ ఉద్దేశం నెరవేరుతున్నదా అనే విషయాలను examine చేయాలి. Enquiry చేసి పట్టాలివ్వడమో, లేక resumption చేయడమో జరగాలి కాని, వాటిని అట్లాగే ఉంచడం బాగుగాలేదని నేననుకొంటున్నాను.

Flood victims కు 30 రూపాయలు ఇస్తున్నట్లుగా మాకు యిచ్చిన note లో ఉన్నది. ఎప్పుడో పూర్వం రూపాయి వెల ఎక్కువగా ఉన్నప్పుడు అప్పటి ధరలనుబట్టి 30 రూపాయలు సరిపోతాయని ఉద్దేశించి code లో వ్రాశారు. అప్పటినుంచి ఇప్పటివరకు కూడ ఆ 30 రూపాయలనే continue చేయడం బాగుగాలేదు. ఇప్పుడు రూపాయి విలువ తగ్గింది కాబట్టి 100 రూపాయలైనా యివ్వడం న్యాయమని నేననుకొంటున్నాను గోదావరినదీతీర గ్రామాలకు, రాజమండ్రివంటి పట్టణాలకు ప్రతి ఏడాది floods రావడం, కొన్నికుటుంబాలు లేచిపోవలసిన అవసరం ఏర్పడ్డం జరుగుతోంది. ప్రభుత్వం అట్టి ప్రజలకు సహాయం చేయడం securing expenditure లోకి వచ్చేటట్లుంది. కాబట్టి ప్రభుత్వంవారు త్వరగా ఆలోచించి 30 రూపాయలనేదానిని 100 రూపాయలకు పెంచుతారని నేననుకొంటున్నాను.

Villages లో community lands అనేవి బొత్తిగా లేకుండాపోతున్నాయి. ప్రతిగ్రామంలోని ప్రతి అంగుళం భూమి కూడ పంటభూమిగానో, ఇళ్లు ఉన్న భూమిగానో ఉంటున్నది, ఆక్రమణలు జరగడంవల్ల community lands అనేవి అసలు లేకుండాపోతున్నాయి. Villages లో community lands చాల అవసరమని మనందరకూ తెలుసు. గ్రామాలలో రైతులు ధాన్యం కొట్టుకోడానికో, పశువులను నిలబెట్టుకోడానికో community lands చాల అవసరం. ఈనాడు అటువంటి lands లేవు. ఇతరులు ఆక్రమణ చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు యీ విషయంలో తగుశ్రద్ధతీసుకొంటారని నేననుకొంటున్నాను.

ఈనాడు గ్రామంలో grazing lands కూడ లేకుండపోతున్నాయి. అందువలన పాడిపంటలతో సుఖితముగ నుండవలసిన గ్రామాలలో పశువులను నిలబెట్టుకోడానికి, మేపుకోడానికి అవకాశాలు దొరుకుటలేదు. పశుగణము క్రమేపి నాశనం అయిపోతున్నది గ్రామములను బట్టి, అవసరానికి సరిపోవు నట్లు కొంత భూమిని grazing land గా నిర్ణయించి పశుగణాన్ని రక్షిస్తారని నేననుకొంటున్నాను.

*(Sri P. Narasinga Rao in the Chair)*

కోలుదారీ చట్టం ఉన్నది. ఇందులో తహశీల్దారును, సబ్-కలక్టరును న్యాయనిర్ణేతలుగా నిర్ణయించారు. దీనివలన పార్టీలకు, advocates కు కూడా ఇబ్బందులు ఉన్నాయి. ఈ Touring Officers రోజులో ఏ 4 లేక 5 గంటలకో వచ్చి, పార్టీలు గాని, advocates గాని లేరని ex-parte orders pass చేసుకోవడం జరుగుతోంది. వారు న్యాయంకోసం చూడడంలేదు. ఈనాటి తహశీల్దారులకు law కు సంబంధించిన జ్ఞానం కూడ తక్కువగానే ఉన్నది. వారు కేవలం administrative affairs వలె చూస్తారు గాని, అందులో వున్న law points ఏమిటి, ఏది న్యాయం అని చూసే తహతహ వారిలో లేదు. ఇటువంటి ఇబ్బందులు ఉన్నట్లు అనుభవంమీద తెలుస్తున్నది. అందువల్ల District Munsiffs Courts కు అధికారాన్నిస్తూ తగిన మార్పులు చేయాలని కోరుతున్నాను.

ఒకటి రెండు జిల్లాలలో Joint Collectors ను నియమించటం జరిగింది. ప్రభుత్వంవారి అనుభవం ఎట్లా ఉన్నదో నాకు తెలియదు, కాని, court duties కలక్టరుకే ఉంటున్నాయి. Joint Collectors కు కూడా అటువంటి duties ఉండాలని నేననుకుంటున్నాను. ఒక కేసు కాని, దావా గాని ఉన్నట్లయితే ౫, ౬ నెలల తరువాత గాని తీర్పులు రావడం లేదు. ఇటువంటివి అనేక ఉదాహరణలున్నాయి. ఇట్లా జరగకుండా ఉండాలంటే Joint Collectors కు తప్పనిసరిగా కోర్టు వ్యవహారాలు ఇవ్వాలి లేకపోతే యీ అధికారాలను కలక్టరులకు లేకుండాచేసి మామూలు న్యాయస్థానాలకు ఇవ్వవలసి వుంటుంది.

Board of Revenue ఉన్నది. Board Standing Orders ద్వారా రెవిన్యూ పరిపాలన జరుగుతోంది. ఇంతవరకు Board Standing Orders ప్రకటించియుండలేదు. ఎప్పుడో మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు వుండే వాటినే follow కావలసివస్తోంది. Board Standing Orders ను తప్పనిసరిగా ఒక Volume గా ప్రకటించాలి. లేకపోతే అధికారులకే కాకుండా,

advocates కు కూడా చాల ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి మన ప్రభుత్వం వారు వెంటనే ప్రకటిస్తారనుకొంటున్నాను.

రెవిన్యూబోర్డు ఉండాలా, వద్దా అనేది ఒక పెద్ద సమస్యగా ఉన్నది. ఈ విషయం Chief Secretary గారు పరిశీలించడం, ఇప్పటికి ఇట్లాగే ఉండాలని అనుకోవడం జరిగినట్లు ఆర్థిక మంత్రిగారు చెప్పారు. Secretariat లో ఒక రెవిన్యూ డిపార్టుమెంటు ఉన్నది. అందువల్ల మళ్ళీ రెవిన్యూబోర్డు ఉండడం superfluous అవుతుందని అనుకొంటున్నాము. రెండూఉంటే తప్పకుండా superfluous అవుతుంది. రెవిన్యూ డిపార్టుమెంటును తీసేస్తే రెవిన్యూబోర్డు, లేకపోతే రెవిన్యూబోర్డును తీసేస్తే రెవిన్యూ డిపార్టుమెంటు అసలు purpose ను serve చేస్తాయి. ఏమైనా రెవిన్యూబోర్డును రద్దుచేసి సెక్రటేరియట్‌లోని డిపార్టుమెంటుద్వారా యీ పని చేయించినట్లయితే బాగుంటుందని నేనభిప్రాయ పడుతున్నాను.

*శ్రీ డి. వరదయ్య : అధ్యక్షా, ఈ సమస్యమీద రెండురోజులుగా చర్చ జరుగుతున్నది. రైతులమీద భూమిమీద పడుతున్న అదనపు పన్నుల సమస్యను ప్రభుత్వం కొంతవరకు అర్థంచేసుకున్నట్లే కనిపిస్తున్నది. ప్రభుత్వం తన పొర పాటును ఒకరకంగా అర్థం చేసుకున్నట్లు కనిపిస్తున్నది. ఇంతమాత్రం చేతనే సంతృప్తిపడి అభినందనలు చెప్పడం నాకు ఒక సందేహంగాను అనుమానంగాను ఉంది. వ్యాపార పంటలపై శిస్తువిధానం తీసుకుంటాము. ప్రభుత్వానికి కూడా తెలుసు ; దీనివల్లఉండే సాధకబాధకాలు, ఇబ్బందులు, ప్రమాదాలు ఆనాడు ఎలుగెత్తి చాటాము. ఇంతచెప్పినా, ఆచరణలోని ఇబ్బందులను అనుభవాలను చెప్పినా, ససేమిరా, 'మేము పట్టినపట్టు వదులుకోము' అని మొండిపట్టుదలతో ఆనాడు చట్టాన్ని ప్యాసుచేయించు కున్నారు. వీటన్నింటిలోను గ్రామాలలో ఫ్యూడల్ ఏజెంట్లుగా ఉంటున్న వతన్‌దారీ సిస్టమ్‌మీద ఆధారపడి రైతులపై పన్నులభారాన్ని వేస్తున్నామని ఆనాడే మేము చెప్పాము. కాదంటే కాదని, గ్రామోద్యోగులు పెద్దమనుష్యులు, విజ్ఞానవంతులు, ప్రజలతో కలిసిమెలసిబ్రతికే వారని సత్యదూరమైన వాదనలు తెచ్చి తమ మెజారిటీ బలంతో ప్యాసు చేయించు కున్నారు. దాని ఫలితంగా గత రెండుమూడు సంవత్సరాలుగా రైతాంగం అనేక సాధక బాధకాలకు గురి అయినారు. గ్రామాధికారులు తప్పుడు లెక్కలను చూపించి ఇటు రైతులను మోసగించారు, అటు ప్రభుత్వాన్నికూడా మోసం చేశారు. రైతాంగానికి కష్టాలు తప్పలేదు. దాని పర్యవసానంగా మంత్రులైనవారు ప్రజలముందుకుపోయి మేము ఈ మంచిపని చేశామని చెప్పుకోలేకపోతున్నారు. ఈ స్థితిలో గ్రామాలలోని ప్రజానీకంనుంచి వత్తిడి వచ్చిన తరువాత అయినా ప్రభుత్వం ఒక అడుగు వెనుకకు వేసినందుకు

సంతోషిస్తున్నాను. మూడు సంవత్సరాలు వాయిదా వేయడమే కాదు; అసలు మొత్తం వసూలు చేయమని మంత్రిగారు చెప్పారు అంతవరకు సంతోషించవలసిందే. అయితే మూడు సంవత్సరాల తరువాతమాత్రం ఈపన్ను ఎందుకు ఉండాలి? దానివల్ల రైతాంగానికి కష్టమని ప్రమాదమని ప్రభుత్వం అర్థం చేసుకున్న తరువాత, బొప్పికట్టి అనుభవం వచ్చిన తరువాత దానిని పూర్తిగా తీసివేయకుండా, ఆపామును బుట్టలో పెడుతున్నామని మూడు సంవత్సరాల తరువాత అవసరమైతే తీస్తామనే వాదనను విశ్వసించడానికి వీలులేదు ఒక రాజకీయ దురుద్దేశం ఇందులో ఉన్నదని ప్రజలు అనుకుంటున్నారు. అదే నా అభిప్రాయం కూడాను. మూడు సంవత్సరాలైన తరువాత మరల దానిని తీస్తారనే అనిపిస్తున్నది. ఈ మూడు సంవత్సరాలలోను మరల ఎన్నికలు రాబోతున్నాయి. ఈ పన్నులు ఇట్లాగే ఉంచి ఎన్నికల సమయంలో ప్రజల దగ్గరకుపోతే పుట్టగతులుండవనే ఉద్దేశం పెట్టుకుని ఈనాటకం ఆడుతున్నారు. ఈ అనుమానం లేకుండా చేయాలంటే ఈ అక్రమ చట్టాన్ని పూర్తిగా ఎత్తి వేయండి, అపుడు ప్రభుత్వానికి ఎటువంటి అనుమానాలు ఉండవు. పన్నుల భారం విషయమై నాకు పూర్వం మాట్లాడిన మిత్రులందరూ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రెండవ ప్రణాళిక అవసరాలకై రాష్ట్రాలకు వేరు వేరుగా పద్దులను కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11 కోట్ల రూపాయలవరకు పన్నులు వేసుకోవచ్చునని ఒక సలహా కూడా ఇచ్చారు. దానిని మించి మరొక 11 కోట్లు అంటే దాదాపు 22 కోట్ల రూపాయలు, వివిధమైన పేర్లతో పన్నులుగా plan period లో విధించారు. ఈ ప్రభుత్వానికి పన్నుల ప్రభుత్వమని ఇదివరకే నామకరణం వచ్చిందికూడా. ఇంకా అదనంగా రైతులమీద మోపిన భారాన్ని కూడా చూడాలి. నీటి తీరువ విషయం తీసుకుందాము. రివెన్యూమంత్రిగా ఉన్న కొండా వెంకటరంగారెడ్డిగారు కావలసినంత అనుభవం గలవారు. ఆంధ్రమహాసభ రోజులలో మేమందరమూ చిన్నకుర్రవాళ్ళుగా ఉండేవారము. ఆయన హైదరాబాదు నీటితీరువను గురించి పెద్దపెద్ద ఉపన్యాసాలు చేసి మమ్ములను మేల్కొలిపారు. అటువంటివారు అధికారం చేతికి చిక్కిన తరువాత ఆంధ్రమహాసభ రోజులలో ఉండే ఆలోచనలను ఎక్కడనో వదలి హోదాలో కూర్చుని ఎందుకు మరచి పోయారో అర్థంగాకుండాఉంది. ఇది చాలా అన్యాయం, అక్రమమైనవిషయం. రంగారెడ్డిగారు కాని మరొకరు కాని నీటి తీరువ విషయంలో తెలంగాణా రైతాంగానికి మోయడానికి వీలులేని బరువుపడుతున్నదనే విషయాన్ని కాదనగలరా? ఇదికూడా సరళమైన న్యాయమైన పద్ధతిలో లేదు. 10 ఎకరాలు సాగుచేసుకునే చెరువుకు ఒకటే పద్ధతి; 100 ఎకరాలు సాగుఅయ్యే చెరువునకు ఒకటే పద్ధతి. గ్యారంటీగా సాగుకు నీరు అందే నిజాంసాగరునకు ఒకటే పద్ధతి ఇదంతా ఒకటే బండసూత్రంతో. నైజాంనవాబు కాలంనాటి రూళ్ళకర్ర

సిద్ధాంతంతో, నీటితీరువ విధానాన్ని అనుసరిస్తున్నారు. రైతాంగానికి కష్టపడే వారికి కలిగిస్తున్న సౌకర్యాలు లేవు. ఇందాక లచ్చన్నగారు మాట్లాడుతూ చెప్పారు. పచ్చిదుర్మార్గం అన్నారు. పచ్చిదుర్మార్గమో, ఎందుదుర్మార్గమో కాని దుర్మార్గం! చెరువు పదిసార్లు నిండితేనేకాని ఒక కారు పండని భూములకు నీరే ఇవ్వని భూములకు బాగా నీరు అందేవాటికి— అన్నింటికి ఒకటే flat rate. ఈనాటివరకు ఈ విషయం ఆలోచించబడలేదు గత సంవత్సరం ఈ సమస్యను గురించి చర్చించినపుడు తెలంగాణాకు సూర్చడానికి వీలులేదు. ఇక్కడవుండే లెవెలుకే అక్కడ పన్నుల విధానం మారుస్తామని అన్నారు ఈ పన్నుల విధానాన్ని పునరాలోచించాలని మనవిచేస్తున్నాను. కాని శాఖలోని అనుభవాలు చూస్తే చాలా విచారం వేస్తుంది. మంత్రిగారు మొదటి పేజీలో చాలా ఘనంగా చెప్పుకున్నారు ఈ సంవత్సరం బ్రహ్మాండమైన కృషిచేసి 146 లక్షలరూపాయిల బకాయిలు వసూలుచేసామని చెప్పారు. వసూలు చేసినందుకు వారిని వారు అభినందించుకుంటున్నారు కాని ప్రజలుమాత్రం అల్లోలకల్లోలం అని అలమటిస్తున్నారు. గతసంవత్సరమో, నాలుగు సంవత్సరాలబట్టి ఉన్న బకాయిలను వసూలు చేసుకుంటే అది ఒక పద్ధతి. నల్గొండజిల్లాలో మా అనుభవం చెబుతాను. ఎప్పుడో 30, 40 సంవత్సరాలనాడు నైజాం కాలంనాటి బకాయిలన్నీ కలిపి వసూలుచేసారు. పన్నులుకట్టి పటేల్ పట్వారీలచే రసీదులపై ఆధారపడిన వారినుంచి కూడా వసూలుచేశారు డబ్బుకట్టిన వారెవరైనా అటువంటి రసీదులను చిత్తుకాగితాలలో ఎక్కడైనా పడవేస్తే వాటిని వెదకి తెచ్చి చూపించినా అధికారులు లెక్కచేయమని చెప్పి గోళ్ళూడకొట్టి — ఆస్తులను జప్తుచేసి, పశువులను జప్తుచేసి వసూలుచేసారు అక్కడ బాధ్యత గలిగిన నాయకులు, కాంగ్రెసు పార్టీవారు, కమ్యూనిస్టు పార్టీవారు కూడా, లాయర్లు కూడా అనేక representations ఇచ్చారు. వాటిని వేటిని లెక్కలోనికి తీసుకోలేదు. ఈ రకంగా బకాయిలను వసూలుచేసే పద్ధతి రైతాంగానికి పీడాకరంగా పరిణమించినది. ఏదో efforts లో బకాయిలను వసూలు చేసారు; వడిపించారు. ఇప్పటికైనా ఆలోచిస్తారా - ఈ బకాయిలు ఎప్పటివో, ఏమిటో. బకాయిలు వసూలుకావాలని మంత్రులు ఒక ప్రక్క చెబుతుంటే, తహశీల్దారులు, కలెక్టరులు రికార్డును కూడా చూపించడంలేదు. ఆ కారణంగా చాలా అన్యాయం జరిగింది. ఈ విషయం మంత్రిగారు తప్పకుండా పునరాలోచించాలని కోరుతున్నాను. మంత్రిగారు నోట్‌లోనే భూమి పంపకం విషయంకూడా చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యం వేస్తున్నది. రోజూ ఇక్కడ లావూనీ భూములగురించి చర్చ జరుగుతూనే ఉంటుంది. ప్రశ్నల సమయంలో రెండు మూడు ప్రశ్నలైనా వాటిని గురించి ఉంటాయి. మంత్రిగారు దీర్ఘ ఉపన్యాసంలో 14 వ నెంబరు సర్క్యులరు అంటారు. కళా వెంకటరావుగారు పోయారు కనుక ఆ సర్క్యులరు

పోయింది అంటారు. మరల క్రొత్త సర్క్యులరు వచ్చింది అంటారు. అయితే ఈ రోజు ప్రశ్న వేస్తే తెలుస్తున్నది హుజూర్‌నగర్ తాలూకాలో బంజరు భూములు, పోరంబోకులు సాగుచేసే పేదప్రజలపై 5 వేల చిల్లరకు - నోటీసులు ఇచ్చే పని పెట్టుకున్నారు.

ఈ 14 ఏమిటో, 1724 ఎక్కడికి పోయిందో 25 ఎక్కడికి పోయిందో అర్థంకావడములేదు. వారిచ్చిన లెక్కలప్రకారమయినా సరే ఆంధ్రలో దాదాపు 8,18,000 ఎకరాల భూమి పంపకం చేశామని చెప్పారు. ఇంతవరకు 96,800 మందికి 3 లక్షల ఎకరాలు పంపకం చేశారంటే తలకు 2½ ఎకరాలు పంపకం చేశామని చెప్పారు. సరే రాజకీయబాధితులకు 176 మందికి ఆ రకంగా పంపకం చేశామని లెక్కలు ఇచ్చారనుకోండి. గవర్నమెంటు లెక్కలప్రకారం సాగుకు లాయకీ అయిన waste land 13 లేక 14 లక్షల ఎకరాలు ఉండగా కేవలం 3 లక్షల ఎకరాలు మాత్రమే పంపకం చేయడం ఎందుకు జరిగింది? మిగతా భూమిని కూడా పంచాలి. G. O. ఉన్నప్పటికీ అసెంబ్లీలో చెప్పినప్పటికీ ఆలస్యం జరుగుతున్నది. ఆలస్యం లేకుండా వెంటనే పంచాలి. పోతే, తెలంగాణాలో 30 లక్షల ఎకరాల భూమి అట్లాంటిది ఉంది. తెలంగాణాలో 13 లక్షల ఎకరాల భూమి యిచ్చామని చెబుతున్నారు. కాని దానికి కావలసిన వివరాలుమాత్రం లేవు. 1358 ఫసలీ రికార్డుమాత్రమే దొరికింది. అది Administration Report. దానిలో ఒక్కొక్కజిల్లాలో ఎంతెంతమంది దరఖాస్తులు పెట్టుకున్నారో ఎన్ని dispose of అయినవో, ఎన్ని pending లో ఉన్నవో వివరాలున్నవి. పనికిమాలిన గవర్నమెంటు అనుకునే ఆరోజులలోనే అట్లాంటి రిపోర్టు దొరికింది. కాని యివ్వాళ 13 లక్షల ఎకరాలు పంచిపెట్టారంటే ఎంతమంది apply చేసుకుంటే ఎంత మందికి పంచిపెట్టారనే లెక్కలు యీగవర్నమెంటుకి వెతుక్కున్నా దొరకడం లేదు. అందుకోసం గుండుగుత్తగా ఎక్కడైనా యిచ్చారేమో తెలియదు. యీ సమస్యను పరిష్కరించడానికి 13 లక్షల ఎకరాలు సరిపోతవా? ఆంధ్రలో 20 ఎకరాలకు పైబడిన కమతందారుల లిస్టు తయారుచేసిన సందర్భములో కొన్ని లెక్కలు యిచ్చారు. దానిప్రకారం 40,500 ఎకరాల మాగాణి, 9,50,000 ఎకరాల మెట్ట, మొత్తం 9,90,500 ఎకరాల భూమి 20 ఎకరాల పైబడిన భూస్వాముల చేతులలో ఉందని తెలుతున్నది. ఇన్ని లక్షల ఎకరాల భూమి పెద్ద పెద్ద భూస్వాముల దగ్గర ఉండగా కేవలం 3 లక్షల ఎకరాలు పంపకం చేశామని చెబితే అది ఆహార ఉత్పత్తిని పెంచడానికిగాని వ్యవసాయమును అభివృద్ధి చేయడానికిగాని తగనిపని. పోతే, ఈ సందర్భములో రివిన్యూశాఖలో అబ్కారీకి సంబంధించిన తాటిచెట్ల మొదళ్లనన్ను, హక్కైమూల్యానాగురించి నిన్న మాటలాడిన మిత్రులు చెప్పారు. నేను కొంచెం చెప్పవలసిఉంది. 1957 ఎన్నికలు జరిగిన దగ్గర

నుంచి నేను దీనికోసం రివిన్యూబోర్డు చుట్టూ తిరిగి తిరిగి నా కాళ్లు కాయలు కాసి నాయి రెండుసంవత్సరములుప్రయత్నంచేస్తే చివరకు శ్రీకళా వెంకటరావుగారు రైతుల డబ్బు ఖజానానుంచి dispose of చేయవలసినదిగా ఆర్డరు ఇచ్చారు. ఇచ్చిన తరువాత ఇప్పటికి 3 సంవత్సరాలు అయినప్పటికీ రైతుల డబ్బు ఇంకా ఖజానాలోనే ఉంది వారి దగ్గరనుంచి రావలసిన డబ్బును గోళ్ళూడగొట్టి వసూలుచేస్తారు కాని రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వానికి బుద్ధిపుట్టడములేదు. Treasury rules వేరే ఉన్నాయి అన్నారు ఈ సంగతి మంత్రిగారు శ్రీ రంగా రెడ్డిగారికి తెలుసును వారి చేతులలోనికి రెవిన్యూ అధికారం వచ్చినప్పటికీ పరిస్థితులు ఇదేవిధంగా ఉన్నవి ఆదిలాబాదునుంచి వచ్చిన ఒక మిత్రుడు అవతల బెంచినుంచి ఒక సంగతి చెప్పారు హాక్కె మాల్ఖానా గురించి రైతులు "అసలు మాకు ఎవడిస్తాడయ్యా" అడుగుతున్నారని వారు చెప్పారు. ఈ సందర్భములో మరొక విషయం చెప్పదలచుకున్నాను ఆబ్కారీ ఆదాయము ఈ నాలుగు సంవత్సరములలో 2,10,00,000 రూపాయల వరకు పెరిగింది. కాని చెట్లకు ఇచ్చే పద్ధతిచూస్తే 12,00,000 రూపాయలు రైతులకు ఆదాయము తగ్గిపోయింది. ఇప్పుడు రైతులకు మరొకరకమైన అన్యాయం జరుగుతున్నది. చెట్లకు నంబర్లు పడవు గీత మాత్రం జరుగుతుంది ఆబ్కారీ ఉద్యోగులు కంట్రాక్టర్లు కలిసి చేస్తున్న మోసము చూస్తే ప్రజల ఎడల ప్రభుత్వానికి బాధ్యత లేదనక తప్పడములేదు. దీనిని త్వరగా పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది.

—

*శ్రీ సి. పి. తిమ్మారెడ్డి (పిర్వెల్) : అధ్యక్షా, మన రివిన్యూమంత్రిగారు కోరిన డిమాండును నేను హృదయపూర్వకంగా **support** చేస్తున్నాను. ఇందులో వేదాంతం ఏమీలేదు. సామాన్యమైనవిషయాలనే చెప్పదలచుకున్నాను. పట్టా ట్రాన్సఫరు విషయం చెప్పదలచుకున్నాను. మామూలుగా రిజిస్ట్రరీకి ఇచ్చి నప్పుడు ఫలానావారి ట్రాన్సఫరు చేయాలని కోరుతూ ఉంటారు, అది తాలూకా ఫీసుకి వెళ్ళుతుంది. అక్కడ మాత్రం ట్రాన్సఫరు చేయకుండా అక్కడనే పడేస్తున్నారు. ఇప్పటికీ ట్రాన్సఫరు కావడంలేదు. దీని విషయములో గవర్న మెంటు జోక్యం కలిగించుకుని ఒక పట్టా మారినప్పుడు నమోజు అయేటట్లు చూస్తేనేగాని రైతుకి నష్టం కలుగుతుంది. **Loans** ఇచ్చేటప్పుడు ఇబ్బందులు వస్తాయి. గొంచిపట్టాల సందర్భములో ఇంకొకరికి అమ్మినప్పుడు **sub-division** చేయడంకూడా అత్యవసరం. దానికి ప్రత్యేకంగా సర్వేడిపార్టుమెంటు ఉంది. పట్టాట్రాన్సఫరు చేయడము, భూములను సర్వేచేసి ప్రత్యేకించినప్పుడే రైతుకి సౌకర్యముగా ఉంటుంది. లేకుంటే ఎంతమంది వ్యక్తులకు మారినప్పటికీ ఆ భూమి గొంచిగానే ఉండిపోతుంది. గొంచిగా ఉండడంవల్ల రైతుకి ఇబ్బందిగా ఉంటుంది. తరువాత, పన్నులు ఎక్కువ కావాలనే ఉద్దేశముతో సర్వేను ఇనా

ములకు, దేవాదాయ ఇనాములకు పట్టాలు ట్రాన్స్ఫరు చేయాలని శ్రీ వెంకటరావుగారు పెట్టారు. సర్వీసు ఇనాములకు క్విట్ రెంటు ఉంటూవచ్చింది దాని స్థానంలో పట్టాలు మార్చడంవల్ల గవర్నమెంటుకి ఎక్కువ లాభం వచ్చింది అయితే దేవాదాయ ఇనాములను ఎవరిపేర మార్చాలనే సమస్య వచ్చినప్పుడు పూజార్లు తమపేర మార్చుకున్నారు ఇది చాలా అక్రమమైనది దేవునిమీద భక్తిగలవారు దేవునికోసం ఇచ్చిన భూములను వ్యక్తిపరంగా చేసుకోవడం సరియైన విధానం కాదు దేవతా ఇనాములకు ఇదివరకు క్విట్ రెంటు కూడా లేదు. వాటిపైన సెస్సులుమాత్రం వసూలు చేస్తున్నారు ఆ భూములను మినహాయించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారికి శ్రీశైలం ధర్మకర్తల కాన్ఫరెన్సులో మనవిచేయగా "పరిశీలిస్తాము" అని చెప్పారు. దీనిని గురించి శ్రీ వెంకటరావుగారితో చెప్పాము అది ఆలోచించతగిన విషయమేననీ పట్టాలు ఇవ్వడంలో అన్నీ మార్పుచేసినప్పుడు కొన్నిటికి మినహాయింపులు ఇవ్వడానికి వీలులేదనీ తరువాత వాటినిగురించి consider చేయవలసి ఉందనీ చెప్పారు మనం దేవతా ఇనాములకు దేవునిపేర పట్టాలుఇస్తూ ఏలాంటిశిస్తూ లేకుండా మినహాయించి సెస్సులుమాత్రం వసూలుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తరువాతి అంశము 18 వ నంబరు రశీదు ఇదివరకు కరణములు, రెడ్లు రైతులకు రసీదులుఇచ్చే పద్ధతి ఉండేది. ఆ పద్ధతి అంతా bogus గా ఉండేది. ఏ కులములో ఎవరిని వేశారో, ఎవరి సర్వేనంబరు ఎవ్వరికి వేశారో కరణమయ్యవారికే తెలియాలిగాని ఇతరులెవ్వరికీ తెలియదు. కులవారి పద్ధతిలో అన్యాయం జరగడానికి అవకాశాలుంటాయి. కాబట్టి 18 వ నంబరు రశీదును పెట్టారు. 18 వ నంబరు రశీదులో ఫలానా సర్వేనంబరు గల భూమికి ఫలానా అంత శిస్తు అని వివరములు ఉంటాయి. అది సక్రమంగా ఉంటుంది అందుచేత ఆ రశీదులు ఇవ్వడానికి గ్రామోద్యోగులు ఒప్పుకోడంలేదు. 18 వ నంబరు రశీదు కావాలని రైతులు అడిగితే వారిపైన లేనిపోని demand ఎక్కువచేసి ఎక్కువగా వసూలు చేసి గ్రామోద్యోగులు రైతులను ఇబ్బందిపెడుతున్నారు. అందుచేత గ్రామోద్యోగులచేత 18 వ నంబరు రశీదును ఇప్పించడానికి ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు ఫలానా రైతుకు భూమి ఎంత వుంది, ఏ ఏ సర్వే నెంబర్లు, వానికి వున్న రేటు ఎంత, వానిమీద విధించే cess లు ఎంత, వానికి వున్న నీటి తీరువా ఎంత అనే వివరాలతో కూడిన ఒక book ను maintain చేయాలి. అలా book ను maintain చేసినపుడు రైతు కరణమువద్దకు పోయిగాని, తాలూకా కచేరికి పోయిగాని తనకు వున్న శిస్తు మొత్తమును పూర్తిగా చెల్లించడానికి అవకాశ ముంటుంది. ముఖ్యముగా

పల్లె ప్రాంతాలలోని ప్రజలనుంచి గవర్నమెంటుకు చెడ్డపేరు రావడానికి కారకులు విలేజి ఆఫీసరులు తప్ప ఇంకొకరు కాదు. వారు చేసే ఘోరాలు విపరీత పరిస్థితులకు దారితీస్తున్నవి వారు రైతులను సక్రమపంథాల చూడడము లేదు. రైతులకు కావలసిన వసతులను అందుబాటులో వుంచడములేదు. ప్రభుత్వము ఎన్నో tax లు వేస్తున్నది సర్-చార్జీలు వేస్తున్నది. వాటన్నింటిని సక్రమముగా రూపొందించి, చదువురాని, లెక్కలు తెలియని ఆ రైతు ప్రజలనుంచి వసూలుచేస్తే బాగుంటుంది కాని . విపరీత పద్ధతులలో వసూలుచేసే పద్ధతిని తగ్గించాలని మనవిచేస్తున్నాను పన్నులు దేశ అభివృద్ధికొరకు వేశారు. అది ఏ విధముగా భరిస్తారు అనేది వేరే విషయమనుకోండి ఏదో ఇంత శిస్తు అని స్పష్టముగా చెబితే బాగుంటుంది. ఎప్పుడో 2 సంవత్సరములనాడు చేసిన పన్నులు ఈనాడు అమలులోనికి వస్తున్నవి ఎకరానికి ఇంత అని చెప్పకపోవడమువల్ల గ్రామోద్యోగస్థులు బీద రైతులను నానా అవస్థలు పెడుతున్నారు. ఫలానా భూమికి ఇంత నీటి తీరువా. ఇంత శిస్తు అని నిర్దిష్టముగా చెప్పండి. లేకపోతే ప్రతిరోజూ మారుతున్న పరిస్థితులవల్ల, ఆ మార్పులను గ్రామోద్యోగస్థులు, రెడ్లు అనండి. కరణాలు అనండి, కుంభకోణముచేసి కొంత డబ్బును ఆర్జించేదానికి అవకాశాన్ని కల్పించినవారమవుతున్నాము. ఒక నిర్దిష్టమైన పద్ధతి తెల్పమని రైతులు అడుగుతున్నారు ఇది దేశములో వున్న సమస్త రైతాంగము యొక్క ఉద్దేశము. ఆ భూమి యొక్క తరహాను బట్టి శిస్తు వేయాలని వుందనుకోండి. ఆ పద్ధతిని తప్పించి నిష్కర్షగా ఫలానా భూమికి ఇంత అని నిర్ధారణచేయండి. గ్రామోద్యోగస్థులను తమ స్థానాలలోనుంచి తొలగించే ఆస్పదము కలిగించవలసినదే. మనకు ఎన్నో ప్రణాళికలు వస్తున్నవి. Decentralisation చేస్తున్నామని అంటున్నాము. గ్రామాలలో కూడ decentralisation కావాలి. పన్నులు వసూలుచేసే విధానములో ఒక book ను maintain చేసి ఫలానా తేదీలోపల చెల్లించినట్లయితే వారికి పెనాల్టీ లేదు ఫలానా తేదీనుంచి ఫలానా తేదీవరకు ఇంత పెనాల్టీ అని rules ను పెట్టినట్లయితే ఎంతమందో రైతులు వారంతటవారే పంచాయితీలలో గాని, తాలూకా ఆఫీసులలో గాని చెల్లించడానికి ఆస్పదము కలుగుతుంది అలా కలిగించిన ఎంతో బాగుంటుందికూడ. ఈ పద్ధతులను అవలంబించి గ్రామోద్యోగస్థులను తీసివేసి పంచాయితీలకే సర్వాధికారాలు ఇస్తే బాగుంటుంది. ఇప్పుడు గ్రామాలలో village level workers అని వున్నారు. ఆ post కన్న నిష్ప్రయోజనమైన post ఇంకొక post వుండదనుకొంటాను. ఆ V.L.Ws ను ఆ గ్రామాలలో Revenue Inspectors గా వేసి వారివల్లనే ఎన్నో పనులు అయ్యేటట్లు ఆస్పదము కలిగిస్తే బాగుంటుంది. అతను పంచాయితీలకు తగు సలహాలు యిచ్చి తోడ్పడేటట్లు ఒక నూతన విధానాన్ని రూపొందిస్తే

చాల బాగుంటుంది అని మనవిచేస్తున్నాను. ఆవులు మొదలైన పశువుల వల్ల పైరులు పాడవకుండా రక్షించడము అత్యవసరమని భావిస్తున్నాను. సోమరిపోతులు, మంచినికూడ చెడ్డగా ఉపయోగించుకొన్న వ్యక్తులు కొందరు ఈ ఆవులను పొలముల మీదికి వదిలివేస్తున్నారు. ఆవులు చాల పుణ్యమైన జంతువనే భావముతో వాటిని కొట్టడము లేదు. ఈ ఆవులవలన యజమానులు పాలువగైరాలను పొందడమే కాకుండా రైతులకు ఎంతో నష్టాన్ని కలుగ చేస్తున్నారు ఆవులను దొడ్డికి తీసుకొనిరావాలంటే వీలుపడదు. కాని వాటివలన నష్టము జాస్తిగా ఉంటుంది. పగలు అంతా రైతు కష్టపడి పొలములోపనిచేస్తాడు రాత్రి కూడ పోయి పొలములో కావలి ఉండాలంటే ఉండలేడు. గ్రామములోని రైతులు ఫలానా ఆవులవల్లగాని, పందులవల్లగాని ఈ విధముగా నష్టము కలుగుతోందని అర్జీపెట్టుకొన్నట్లయితే ఇంజన్క్షను ఆర్డరు ఇచ్చినట్లుగా ఎక్కడికక్కడ విచారణపెట్టి, అదుపాజ్ఞలలో పెట్టేదానికి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. లేక పోతే యజమానులకు ఆ పశువులమీద పెత్తనము లేకుండా చేయాలి. బందిలదొడ్లున్నాయని అంటారు. ఆ పశువులను తీసుకొనివచ్చి దొడ్లలోకి తోలే దానికి రైతులు నానాఅవస్థలు పడుతున్నారు. ఇక fire engines గురించి చెప్ప వలసియున్నది. వాటినిగురించి ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ప్రతితాలూకా హెడ్ క్వార్టర్సులోను ఒక fire station ను పెట్టాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు గ్రామాలలోవున్న గ్రామ చావిళ్ళు చాల అధ్వాన్నముగా ఉన్నవి. ఆ చావిళ్ళను ఎప్పుడో కట్టారు. ఈనాడు అవి పడిపోతూన్నస్థితిలో వున్నవి. పూర్వము నుంచి అవి రెవెన్యూడిపార్టుమెంటు క్రింద వుండేవి. ఇప్పుడు వాటిని ప్లానింగుడిపార్టుమెంటుకు ఇచ్చేసేయండి. రెవెన్యూడిపార్టుమెంటువారి పనులు జాస్తిఅయినాయి వారు పడుతున్నకష్టము జాస్తి. రెవెన్యూడిపార్టుమెంటు వారు గ్రామచావిళ్ళను కూడ బాగుచేయించ పోతున్నారు. వెంటనే రిపేరు చేయిస్తారా చేయించండి. లేకపోతే ప్లానింగు డిపార్టుమెంటుకు ఇచ్చేయండి. వాటిని పంచాయితీబోర్డు ఆఫీసులుగానయినా ఉపయోగించుకొంటారు. ఇటు వంటి చిన్న విషయాలను కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ యస్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం - రిజర్వుడు) : అధ్యక్షా, రెవెన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పద్దును సంపూర్ణముగా బలపరుస్తున్నాను శిస్తువసూళ్ళ సందర్భములోను, మరోకొన్ని సందర్భములలోను గవర్నమెంటు పచ్చిదుర్మార్గముగాను, ఎందు దుర్మార్గముగాను ప్రవర్తిస్తోందని మిత్రులు లచ్చన్నగారు ఉద్ఘాటించారు. చాల సంతోషము. అయితే నేను వారిని తమ ద్వారా straight గా ఒక ప్రశ్నను అడుగుతున్నాను. వారు మంత్రివర్యులుగా వున్నపుడు కాబినెట్ అంతను lead తీసుకొని ఎటువంటి పచ్చిదుర్మార్గము

పదియుగాలవరకు జరుగకుండా వారు ఏమైన కృషిచేసియుంటే వారిని చాల అభినందించే వారలము. వారు ప్రభుత్వములో వున్నంతకాలము ప్రభుత్వము చాల సవ్యముగా వుంది. ఇవాళ వారు పదభ్రష్టులైన తరువాత పచ్చిదుర్మార్గముగా వుందని అనడము ఎంతవరకు న్యాయముగావుందో ఆలోచించండి. వినేవారికిమాకే చాల కటువుగా వుందనిపిస్తోంది. అంతమాత్రముచేత ప్రభుత్వమంతా బాగావుందని చెప్పడము లేదు. పరిపాలనలోని డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులోని ఆఫీసర్లు, తహశీలుదారులు, రెవెన్యూ ఇనస్పెక్టర్లనుగూర్చి నిర్మాణయుతమైన సలహాలు, సూచనలు ఇవ్వవచ్చును. సోదరసభ్యులందరు సుదీర్ఘముగా యోచించి రకరకాలయిన సలహాలు ప్రభుత్వమునకు చెప్పవలసియున్నది అని భావిస్తున్నాను. ఈ అవసరాలను విని tape recording చేయించి రేపు పొద్దున పుస్తకాలను మాకు పంచిపెట్టడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టాలి గత సంవత్సరము మేము చేసిన సూచనలను ఈ సంవత్సరము ఎంతవరకు అమలుచేయగలిగారు, తద్వారా ఎలాంటి ఫలితాలను పొందగలిగాము అనే విధానముతో ప్రభుత్వము యోచనచేసినట్లయితే సవ్యముగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈనాడు యావత్తు భారతదేశములో మానవ ఉత్పత్తి ప్రచండోద్వేగముగా పెరుగుతున్నదనే విషయము సర్వజనాంగీకారము. ఆ మానవ ఉత్పత్తి మేరకు proportionate గా ఇతర రంగాలలో ఉత్పత్తి జరగడములేదని కూడ మన కందరకు తెలిసినదే. మానవ జీవితావసర వస్తువులలో ప్రప్రథమ మైనది ఆహారము. భోజనముచేసిన తరువాత వస్త్రాలు, toilets మొదలైన వ్యవహారాలు. 'భోజనమే జగతికల్ల భోంతలమల్ల' అని పూర్వ మొక మహాకవీశ్వరుడు చెప్పారు. స్పీకరుగారి మొదలు సామాన్యునివరకు ప్రతివానికి కాస్తో కూస్తో భోజనము కావాలి. ఈనాడు ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేసేవారిసంఖ్య యెంతోచూడాలి. నా కుటుంబంలో చూస్తే పెద్దవాడినైన నేను కాంగ్రెసు, నా తమ్ముడు కమ్యూనిష్టు, మూడవవాడు సోషలిష్టు, నాల్గవవాడు ఉపాయం పార్టీ, మా చెల్లెలు మహిళా సంఘం. మేము ఎవ్వరము పనిచెయ్యము. వట్టి ఉపన్యాసాలు చెప్పి సాయంకాలము వస్తూ ఉంటాము. వచ్చేటప్పటికి బ్రహ్మాండమైన మృష్టాన్నం—వడ్డించిరి పాయసములు దొడ్డకు శాకప్రయుక్త తొమ్మిది కూరలు, లడ్లు, ఆవడలు, పెండలంగడ్డలు, నాన్ విజిటేరియన్ అవుతే కోడిగుడ్లు—కావాలి. ఈ సమస్యను పరిష్కరించాలంటే వ్యవసాయరంగంలో ఎక్కువమంది కృషి చేయాలి. ఈనాడు ప్రభుత్వ యంత్రాంగం యెక్కువ మందిని కృషిచేయనీయకుండా అడుగడుగున మీరు కృషిచేయడానికి వీలులేదు అంటున్నది. 'కృషితో నాస్తి దుర్భిక్షం జపతో నాస్తి పాతకః' అన్నారు పెద్దలు. మేము కృషి చేస్తాము, మేము భూమిని దున్నుతాము అని వారు అంటే అది చెరువుగర్భ

భూమాయె, ఇది పల్లమాయె, అది మెరకాయె అని ప్రభుత్వం చెప్పటమే జరుగుతుంది కాని వారికి ఆ అవకాశాన్ని యివ్వటంలేదు. మేము సోమరిపోతులం, మేము పార్టీలలోనికి తిరుగుతాము అని కొందరు చెబుతూంటే మేము పేదలం, హరిజనులం, మేము పండిస్తాం, పండించినదంతా తీసుకోము, తట్ట, పిచ్చి మానికలతో కొలిచినా మేము శ్రమపడుతూ పండిస్తూవుంటాము అని వారు చెపుతూంటే వారికి ఎలాంటి ఎంకరేజ్‌మెంటు యివ్వటంలేదని నేను విచారిస్తూ కూడా మీ దృష్టికి యీ విషయాన్ని తీసుకువస్తున్నాను.

ప్రభుత్వము భూసంస్కరణలను తీసుకువస్తాము అని చెబుతోంది దానికి ఒక కమీషన్ వేసింది. నా అంచనా ప్రకారం కనీసం యింకొక పది సంవత్సరాల వరకు ఒక యకరం, అరయకరం భూమి తీసుకొని మన్నుకొనే అవకాశం కలగదు. ఇప్పుడు ఇవ్వటానికి సిద్ధంగా వున్న 30 లక్షల ఎకరాలలో మూడు లక్షలను పంచియిచ్చినా యింకా మిగిలిన 27 లక్షల ఎకరాలను లాండ్ కమీషన్‌తో సంబంధం లేకుండా పంపకం చేయటానికి అవకాశం వుందనే సంగతి అందరికీ తెలుసు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వనట్లు గ్రామంలో ఉండే కరణం—బహుశ చిత్రగుప్తుని వంశంలో పుట్టి ఉండవచ్చు—వ్రాసే లెక్కలు మనకు అర్థంకావు. నూటికి 80 మంది హరిజనులు గల వ్యవసాయపు కూలీలకు చదువురాదు. నన్ను, నా తమ్ముడిని, నా వేలువిడిచిన మేనమామ బావమరిదిని అందరిని కలిపి 'బి' ఫారమ్‌లో పెడతాడు 15 ఏండ్లు చేసిన తర్వాత నన్ను తీసేస్తే నేను మంత్రిగారి దగ్గరకు వెళ్లి చెప్పకుంటే నువ్వు చెప్పింది నమ్మాలా, నా ఉద్యోగస్థుడు చెప్పింది నమ్మాలా అంటారు. 'వినదగు నెవ్వరు చెప్పిన' అన్నట్లుగా అందరు చెప్పింది వినాలి ఎవరిదాంట్లో న్యాయం వుందో విచారించాలి. అంతేకాని, ఉద్యోగస్థుడు నాకు బంధువు, ఆంధ్రుడు, నా ఉద్యోగస్థుడు చెప్పిందే కరక్టు. నా తహసిల్‌దార్ పంపిన రిపోర్టే కరక్టు. ఇంక ఎవరిమాట నేను వినను, శాసనసభ్యులు చెప్పినది వినను, కాంగ్రెసువారు చెప్పింది నేను వినను అనే విధానం మాత్రం న్యాయమైనది కాదని మనవిచేస్తున్నాను. మేము నామినేట్ చేయబడిన సభ్యులము కాము. కార్లలో తిరిగి, పెట్రోలు తగలేసి, వింతవింత ప్రచారాలపై జి. వరలక్ష్మిని తీసుకువచ్చి ప్రచారం చేయించుకొని ఎన్నికైనవారము కాము 30 సంవత్సరాలుగా గ్రామాలలో, పల్లెలలో పనిచేస్తూ, జమీందారీ ఎంక్వైరీ కమిటీలో, రైతు సత్యాగ్రహాలలో, ఉప్పు సత్యాగ్రహాలలో, రకరకాల సమస్యలలో, సమ్మెలలో పాల్గొని పదిసంవత్సరాలు జైలుశిక్ష అనుభవించి నిత్యం ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో యీ విషయాలన్నీ సమగ్రంగా పరిశీలించి ఒక రిపోర్టు యిస్తే మా కలక్టరు చెప్పిందే న్యాయంకాని, నీవు చెప్పింది న్యాయంకాదు

అని చెప్పటం కూడా సరైన పద్ధతి కాదని నేను విచారిస్తూ మనవిచేస్తున్నాను. ఉదాహరణకు ఒక విషయం మనవిచేస్తాను ఏలూరు తాలూకా, కొవ్వలి గ్రామంలో 300 ఎకరాల భూమి అనవసరంగా పడివుంది. అక్కడ ఉండే ధన వంతులు తమకు నీరు కావాలని చెప్పి బ్రిటీష్ పరిపాలనా కాలంలో సెంటు భూమి కూడా దున్ననీయకుండా చేశారు అయితే గత సంవత్సరం మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని దానిలో 100 ఎకరాలను సీడ్ ఫారమ్ కోసం తీసుకొన్నది దానికికూడా అక్కడ వున్నవారు అభ్యంతరపెట్టారు వారు ఎన్ని చెప్పినప్పటికి డిపార్టుమెంటువారు సవ్యంగానే వుందని చెప్పి 100 ఎకరాలను తీసుకోవటం జరిగింది. యింకా 200 ఎకరాలు మిగిలివుంది. ఆ భూమిని నేను శ్రీ కె. వి. రంగారెడ్డిగారిని స్వయంగా తీసుకువెళ్ళి చూపించేను. వారు చూసారు. అక్కడివారు నీరుపెట్టుకున్న తర్వాత ఎవ్వరికి అభ్యంతరము లేని పద్ధతిని వ్యవసాయ కూలీలు వ్యవసాయం చేస్తారు అని చెపితే మంత్రిగారు ఆ విషయాన్ని ఎంక్వైరీ చేయించి రిపోర్టు పంపమన్నారు ఇది జరిగి 6 మాసాలు అయింది రోజుకు అంగుళం నడచినా కాలినడకనైనా, ఆ ఫైలు యీపాటికి యిచ్చటికిచేరియుండవచ్చు. కానీ, యిప్పటివరకు యిక్కడకు రాలేదు. మంత్రిగారినుండి టెలిగ్రాము వెళ్ళింది, వారు శ్రద్ధవహించి చేస్తున్నారు అని చెప్పారు. ఇంతకాలం ఆలస్యం అయ్యేటప్పటికి రెండు పంటలు, దాదాపు కొన్నివేల బస్తాలు చేపలాగా నాశనంచేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను

ఇక ఎర్రకాల్వ విషయం ఉంది అది మా జిల్లాలో 5 తాలూకాలను ముంచుతోంది. అది మైనరు యిరిగేషన్ స్కీము మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని "మీరు మాకు డబ్బు యివ్వండి, మేము మీకు ధాన్యంరూపంలో చెల్లిస్తాము, విదేశాలనుండి ఎందుకు దిగుమతి చేసుకోవాలి ? పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలో మైనరు ఇరిగేషన్ స్కీముకొరకు మీరు కొంత డబ్బు యిస్తే మేము హెచ్చు ధాన్యాన్ని యిస్తాము" అని చెప్పాలి. గతంలో ఆహారశాఖామంత్రి అయిన శ్రీ తిమ్మారెడ్డిగారు కేంద్రంతో మాట్లాడేమని చెప్పారు. దాని రిజల్టు ఏమీ తెలియలేదు. ఇప్పటికైనా యీ ప్రభుత్వం కేంద్రప్రభుత్వం వరద నిరోధక పథకాలకొరకు కేటాయించిన డబ్బునుండి ఎక్కువ ధనాన్ని తెచ్చి, మన మైనరు ఇరిగేషన్ స్కీములకు ఖర్చుపెడితే యెక్కువ ఆహారాన్ని పండించటానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

ఈనాడు చేనేత సప్తాహాలు, సన్మానాలు జరుగుతున్నాయి, చక్కచక్కని రంగులు వేసి విదేశాలకు కూడా ఆ వస్త్రాలను పంపేము. కొన్ని కోట్లు ఖర్చు పెట్టి సహకార సంఘాలు, ఎపెక్స్ సొసైటీలు పెట్టేము. చాల సంతోషం.

ఈ వస్త్రాలకోసం యెక్కువ శ్రద్ధవహించాము. ఎగ్జిబిషన్‌లు పెట్టేము. దీనికింత శ్రద్ధవహిస్తున్న ప్రభుత్వాన్ని, ఆహారోత్పత్తినిగురించి ప్రశ్నిస్తే మేము ఎంక్వైరీ కమిటీ వేశామని చెప్పవచ్చు. వేజెస్‌ను నిర్ణయించటం కోసం కూర్మయ్య గారు చిత్తూరునుండి శ్రీకాకుళంవరకు తిరిగారు. వారు రిపోర్టు తయారుచేసి ఇచ్చారు. ఆ రిపోర్టువల్ల మాకు వచ్చిన లాభ మేమిటని ప్రశ్నిస్తున్నాను. సంవత్సరంలో ఎన్ని నెలలు, ఎన్నిరోజులు వ్యవసాయకూలీలకు పనిచెప్పే పరిస్థితి నేడు ఉన్నది? తెలంగాణాలో సారవంతమైన భూములు లేవు. అందుచేత రెండు మాసాలకంటె ఎక్కువ పనిఉండదు. ఆంధ్రలో అయితే నాలుగు మాసాలకంటే మించి పని చెప్పడానికి అవకాశంలేదు. వారు మిగిలిన ఎనిమిది మాసాలు గోళ్ళు గిల్లుకొంటూ కూర్చోవలసివస్తున్నది. అందువల్ల బంజర్లను పంపకంచేస్తే కొంతవరకు వారికి కొంతపని కల్పించినవారం అవుతాము. వ్యవసాయ కూలీలలో చేనేత నేసేవారున్నారు. చెప్పులు కుట్టేవారున్నారు. బుట్టలు అల్లేవారున్నారు. రకరకాల చేతివృత్తుల వారున్నారు ఖాదీబోర్డు ఫండ్‌నుండి కొద్ది పెొచ్చుధనాన్ని పరిషత్‌లకు ఇచ్చి సర్వే చేయించాలని కోరుతున్నాను. వ్యవసాయ కూలీలుగా వుంటున్న వారుయింకా ఏ ఏ పనులు చేయగలరో వారికి అవి తయారుచేసుకొనే అవకాశాలను కల్పించాలి. పీచులు అల్లటం, చర్మపరిశ్రమలలో అనుభవం వున్నవారు చాలమంది వున్నారు.

ముఖ్యంగా మన రాష్ట్రంలోగల 40 వేల ఎకరాల గురించి రంగారెడ్డి గారికి పద్యాలద్వారా, పాటలద్వారా, బుర్రకథలద్వారా అనేకసార్లు చెప్పాను. ఆ భూమి కొల్లేరులో వుంది అక్కడ నీరుపోవటానికి కొద్దిగా అవకాశాలు కల్పిస్తే 300, 400 ఎకరాలకు ఒక సొసైటీ ఏర్పాటుచేస్తే సాగుచేసుకొనే రైతులు, వ్యవసాయకూలీలు వున్నారు. ఒకొక్క మనిషికి 2 ఎకరాలను పట్టాకిచ్చి సమిష్టి వ్యవసాయక్షేత్రంగా ఏర్పాటుచేసి అక్కడ అవసరమైన ఇంజనులు, మిగిలిన సౌకర్యాలను కలుగజేస్తే ఒక సంవత్సరంలోనే ఆ 40 వేల ఎకరాలను సాగుచేయటానికి అవకాశం వుంటుంది. రెవెన్యూమంత్రిగారు, అర్థికమంత్రిగారు, దానికి సంబంధించిన మంత్రులందరు ఈ సెషన్ అయిన తరువాత ఏప్రెల్‌లో కొల్లేరునది ఒడ్డున మకాంవేసి, టెక్నికల్ పీపుల్‌నుకూడా పిలిపించుకొని దీనికి సమగ్రమైన ప్రణాళికను తయారుచేసుకొన్నట్లయితే దేశానికి, నానిరుద్యోగవర్గానికి ఉపకారం అవుతుంది. రేపు వెడితే రెండుపట్లు బియ్యం దొరకటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ పి. చొక్కారావు (ఇందుర్తి) : అధ్యక్షా! రెవెన్యూ డిమాండుపై జరుగుతున్న చర్చ సందర్భంలో నేను ఈ రోజు మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలను తీసుకురాదలచుకొన్నాను. మనం ఈనాడు ప్రణాళికాయుగంలో

ప్రయాణిస్తూ వివిధరంగాలలో వివిధ కార్యక్రమాలకు కొంత డబ్బును కేటాయించుకొంటున్నాము. ఏ కార్యక్రమం అయినా విజయవంతం కావాలంటే ప్రజల సహకారము, సానుభూతి అవసరం అయితే మన ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ప్రజలకు ఎంత సన్నిహితంగా ఉన్నదో, ప్రజలుకూడ ఉత్సాహవంతంగా పని చేయటానికి ప్రభుత్వంవారి సహకారాన్ని కోరుతున్నదా అన్నసంగతిని విచారిస్తే గుత్తదార్ల, గ్రామపెత్తందార్లను తప్పించి ప్రజలయొక్క సంపూర్ణ సహకారంతో ఈ ప్రభుత్వం పనిచేయటంలేదని తెలుస్తున్నది ప్రజలకు అనుకూలంగా వుండని పనులేచేస్తూ ప్రజలను ఇబ్బందిపెడుతున్నది. ఈనాడు రైతులపై వేసిన పన్నులు చూచినా, ప్రభుత్వంవారి సమస్యలపట్ల చూపుతున్న వైఖరినిచూచినా ప్రభుత్వం వారికి దూరంగా వుంటున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం - జనరల్) : "ఇవాళ కోరం లేకపోతే adjourn చేస్తాను. కోరం వుంచుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీవారిది కాని opposition వారిది కాదు." అని స్పీకరుగారు చెప్పారు. ఇప్పుడు కోరంలేదు-(the bell was rung).

మిస్టర్ చైర్మన్ : ఇంతకుముందు స్పీకరుగారు కోరం లేకపోతే adjourn చేస్తామని చెప్పారు కనుక ఇకముందు సభ్యులు బైటకువెళ్ళకుండా ఇక్కడే కూర్చుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ బసవమానయ్య : ఇంతకుముందే కోరం లేకపోతే adjourn చేస్తామని చెప్పారుకదా! ఇప్పుడు ఎంతవరకు adjourn చేస్తారు. (నవ్వు)

శ్రీ పి. చొక్కారావు : 8 సంవత్సరాలనుండి ఈ ప్రభుత్వం వేసిన పన్నులను చూచుకొంటే— తహసిల్‌ను పెంచటం జరిగింది. నీటితీరువను పెంచటం జరిగింది. కమర్షియల్ క్రాప్స్‌పై పన్ను వేయటం జరిగింది. ఏదో ఈ బడ్జెటులో మాత్రం పల్లికాయలపై, పత్తిపై పన్ను తగ్గించినట్లుగా తెల్పినందుకు సంతోషం. ఏమైనా ప్రజల జీవనప్రమాణం తగ్గిందా? పెరిగిందా అని చూచుకొంటే పెరిగినట్లు కన్పించటంలేదు. తక్కావి అప్పును అధికారులు నిర్బంధంచేసి వసూలుచేస్తున్నారు. తక్కావి లోన్ మంజూరుకావాలంటే తహసిల్ కచేరిలో, రెవెన్యూ డిపార్టుమెంటులో ఎంతో జాప్యం జరుగుతున్నది. ఈ మధ్య ఒక కొత్త rule వచ్చింది. బావికొరకు కాని, ఎరువుల కొరకు కాని తక్కావి లోన్ అడిగినపుడు రైతు తన భూమిని రిజిష్టర్ చేయాలనే rule ఒకటి వచ్చింది. ఈనాడు ఈ rule చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియటంలేదు. ప్రతి సంవత్సరం పంట రాగానే రైతునుండి వసూలుచేస్తూనే వున్నారు. Short time loans-ను ఆ సంవత్సరం లోపుననే వసూలుచేశారు.

ఈనాడు భూమిని రిజిష్టరు చేసిగాని తక్కావి లోన్ తీసుకోకూడదని ప్రభుత్వం ఒక రూల్ చేయటం సరిగాలేదని మనవిచేస్తున్నాను. అప్పు మంజూరు కావటానికి రైతు ఎంతో డబ్బు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. ఈనాడు భూమిని రిజిష్టరు చేసుకోవాలంటే దానికి కూడా డబ్బు పెట్టుకోవలసివస్తుంది. ఎరువులకు, విత్తనాలకు అవసరమని తక్కావి లోన్ కావాలని కోరితే పంటపూర్తయినపుడు అది మంజూరు అవుతుంది. ఒకవేళ అది మంజూరు అయితే పంట రాక పూర్వమే వసూలుచేయటం జరుగుతున్నది. రైతులకువున్న ఆస్థిఅంతా తాము పండించిన పంట. అది రాకముందే, నవంబరులోనే బలవంతంగా వసూలు చేయటం, పశువులను తోలుకుపోవటం, వస్తువులను జప్తుచేయటం, నిర్బంధంచేసి భేదఖల్ చేయటం జరుగుతున్నది. ఇటువంటప్పుడు రైతులు ప్రభుత్వంతో ఏవిధంగా సహకరిస్తారని అడుగుతున్నాను. అధికారులు రైతులను నొప్పించి ప్రవర్తించేటంతకాలం వారి సహకారం ప్రభుత్వానికి దొరకదు. రైతుల భూముల సమస్య పరిష్కారం కావాలని జవహర్‌లాల్ నెహ్రూ, ప్లానింగ్ కమిషన్‌వారు, నాగపూరు తీర్మానము చెబుతున్న విషయం మనందరకు తెలుసు. మనది వ్యవసాయక దేశం. ఇక్కడ భూసమస్య పరిష్కారం కానిదే రైతు యొక్క జీవనప్రమాణము పెరగదు వారి పరిస్థితి బాగుపడదు. ఇప్పుడువున్న ప్రభుత్వ భూములను వారికి పంచియిస్తే నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. వారి జీవనప్రమాణం పెరుగుతుంది. వారు శక్తివంతంగా, ఉత్సాహంగా ముందుకు వచ్చి ప్రభుత్వంతో సహకరిస్తారు ఇదివరకటి హైదరాబాదుప్రభుత్వం భూసంస్కరణల చట్టాన్ని తెచ్చింది కాని ఇంతవరకూ ఎవరికీ ఒక కుంట భూమి కూడా యివ్వలేదు. చిన్న భూస్వాములు 15, 20 ఎకరాలు ఉన్నవారు పంచుకొనే వీలులేకుండా ఆ ప్రభుత్వం చేసింది 500, 200 ఎకరాలు గలవారికి పంచుకొనే అవకాశాన్ని కల్గించింది. బీదవారికి ఒక కుంట భూమికూడ పంచుకొనే వీలులేకుండా చేసింది. సోషలిస్టు సమాజవ్యవస్థను స్థాపించాలనుకొనే ఈ ప్రభుత్వం ఈవిషయాన్ని శ్రద్ధగా పరిశీలించాలని కోరుతున్నాను.

అయితే, ఇప్పుడు హైదరాబాద్ చట్టం ప్రకారం 3,600 రూపాయలు నికరాదాయము ఉండేటట్టు భూమిపైన సీలింగు పెట్టారు. కాని దాని ప్రకారముగా ఇప్పుడు కుంటెడు భూమి కూడా తీసివేయలేదు. చాలామంది బీద రైతులు హరిజనులు, వెనుకబడినవారు ఈ భూసంస్కరణల ప్రకారం ఏదో కుంటెడో, ఎకరానో, రెండు ఎకరాలో వారికి వస్తుందని ఆశించియుండిరి. వారు ఆశించిన ప్రకారం ఈ భూసంస్కరణలు, కౌలుదారీ చట్టము వచ్చాయి కాని ఆ ప్రకారంగా, బీదప్రజలకు బీదరైతులకు ఒక కుంటెడు భూమి కూడా దొరకలేదు. ఆ విధంగా 3,600 రూపాయలకు సీలింగు పెట్టినప్పుడే ఏమీ

దొరకనప్పుడు, ఇప్పుడు మళ్ళీ దాన్ని తీసిపారేసి, 5,400 రూపాయలకు సీలింగు ఉండే విధముగా చట్టము తీసుకొని వస్తున్నారు ఈ విధంగా చేస్తే, భూమి అసలు ఏమీ రాదు గనుక ప్రభుత్వము ఊరికే ఆశలు కల్పించుటకు బదులు, బీదలకు భూములు మేము ఇవ్వదలచుకోలేదు అని ఖచ్చితంగా ప్రభుత్వము చెప్పితే బాగుంటుంది ఇది ఊరికే ఏడిచేవాళ్ళ కళ్ళనీళ్ళు తుడువడంతప్ప మరేమి కాదు అనవసరంగా ప్రజలను మోసపుచ్చే పద్ధతి వద్దు, బీదవారికి భూమి రాదని ప్రభుత్వము ఖచ్చితంగా చెప్పమని అంటున్నాను. కౌలుదారీ చట్టము తీసుకువచ్చినారు. అది వచ్చిన తరువాత, ఆ కాస్తా కౌలుకు ఇచ్చేటటువంటి పద్ధతి కూడా గ్రామాల్లలో చెడిపోయింది. ఆ కాస్తా ఇస్తూ ఉండిన కౌలు కూడా భయంవలన ఇవ్వడంలేదు. అంతే కాదు. ఈ వేళ సర్కారు భూములు ఉన్నాయి. కనీసం వాటిలోనైనా పట్టాలు చేయకుండా పోతున్నారు చాలా గ్రామాలలో గత 10, 12 సంవత్సరములనుంచి వ్యవసాయం చేసుకొంటూ, జుల్మానాలు కట్టుకొంటూ వస్తున్నాకూడా, కబ్జా మాత్రం వారికి ఇవ్వడం లేదు. ఆ జుల్మానాలు ఎంతవరకు ప్రభుత్వానికి అందుతున్నాయో గాని, గ్రామాలలో ఉండేటటువంటి పటేలు, పట్వారీలు మాత్రం వాటిని ఖచ్చితంగా వసూలుచేస్తున్నారు. రైతులు రేపో, మాపో పట్టాలు ఇస్తారని ఆశించి, ఇంక అది తప్పితే ఇక వేరే జీవనాధారము లేదని, అది విడిస్తే ఇక ఏ నాగపూరుకో మద్రాసుకో పోయి బ్రతకవలసిన గతి వస్తుందని, ఆ భూమిని గట్టిగా పట్టుకొని నానా బాధలు పడుతూ ఆ భూమిని మాత్రం విడిచిపెట్టకుండా ఉన్నారు. అటువంటి భూమికి ఇదివరకు కబ్జా ఇవ్వడంలేదు. త్వరలోనే పట్టాలు ఇస్తామని సంజీవయ్యగారు చెప్పారు, చాలా సంతోషమే. కాని ఎట్లానమ్మేది ? ఇదివరకు ప్రభుత్వము ఇచ్చిన హామీలు ఏవి పూర్తిఅయినాయి ? వేనిని సక్రమంగా అమలుపెట్టింది? భూసంస్కరణలు పోయినాయి, కౌలుదారీచట్టము పోయింది. 1954 లో శ్రీ రంగారెడ్డిగారు 14 వ నంబర్ సర్క్యులర్ issue చేశారు. అది కూడా పోయింది. మళ్ళీ ఇంకొక circular వచ్చింది, అదికూడా పోయింది. కాని, ఇప్పుడు ఏదైతే సర్క్యులర్ జారీచేశారో, దానిని గురించి చాలా సంతోషమైంది. దానిప్రకారంగానైనా తొందరగా, 6 మాసములలోనో, 10 మాసములలోనో, సంవత్సరములోనో, 2 సంవత్సరములలోనో మొత్తము అక్కరకు వచ్చినటువంటి భూములన్నిటికి ఖచ్చితంగా పట్టాలుచేస్తామని ప్రకటించండి. అధికారులకు ఆవిధంగా ఉత్తరువులుపంపించండి. ఈ భూములనైనా ప్రభుత్వము కాస్తా వారికి ఇస్తేగాని, లేకపోతే, ప్రభుత్వానికి పరువుప్రతిష్టలు ఉండవు అని మనవిచేస్తున్నాను.

1952 కి పూర్వంతీసినటువంటి తక్కావీ ఆయిల్ ఇంజన్ల విషయంలో 1366 ఫస్లీకన్నా మొదట్లో వంద రూపాయలు తీస్తుకన్నా తక్కువఉన్న ఆసాము

లకు, ఆ తక్కావీ బకాయీలు మాఫీ చేయవలెనని ఉత్తరువులు ఇచ్చారు కాని ఆ circular ప్రకారంగా ఎందరికి మాఫీ అయినదో ఒక list ఇవ్వవలసిందిగా కరీంనగర్ జిల్లా కలెక్టరుగారికి నేను వ్రాశాను ఎందుకంటే చాలా మంది 1366 ఫస్లీకన్నా మొదట వంద రూపాయలకంటె తక్కువ శిస్తు ఉన్నట్లు దొంగలెక్కలు చూపించి మాఫీచేసుకొన్నారు. లక్షల రూపాయలు అనవసరంగా మాఫీ అయింది. ఆ వివరాలు ఇవ్వమంటే కలెక్టరు ఇవ్వలేదు మా దగ్గర లేవన్నారు. అందువల్ల ఇక్కడ ఆ question raise చేశాను. ఇదివరకు దానికి సమాధానం రాలేదు. నాకు ఆర్థిక చిక్కులు బాగా ఉన్నాయని మంత్రిగారు చెప్పేటట్లయితే, ఈ విధంగా మోసముచేసి, దొంగలెక్కలు చూపించి మాఫీ చేయించుకొనే విషయాలు జాగ్రత్తగా విచారించి తగు చర్య తీసుకోవలెనని కోరుతున్నాను ఈ విషయంలో నేను challenge కూడా చేస్తాను ఏవేవో తప్పుడు లెక్కలు చూపించి బకాయీలు మాఫీచేయించుకొన్నవారు చాలా మంది ఉన్నారు. ఆ విషయంలో సక్రమమైన విచారణ జరిపిస్తే, నూటికి 90 మంది బయటపడతారు. ఇదివరకు ఏదో ఒక circular వచ్చినప్పటికినీ, వాళ్ళు సరియైన లెక్కలు చూపించడంలేదు మళ్ళీ దానిని సవరించి ఏదోవిధంగా పంపుతారు. పట్వారీలు, తహశీలు, ఉద్యోగస్తులు ఈ విధంగా చేసినారు. కనుక ఇది ఒక ముఖ్యమైన సమస్యగా తీసుకొని పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. తరువాత హక్కేమాలీకానా గురించి ఇంతవరకు Rule 74 క్రింద notice పంపినాను. దానికి సమాధానం రాలేదు. కళా వెంకటరావుగారి కాలములో ఒక కొత్త circular వచ్చింది ప్రతి అసామికి 4 ఫారములలో వ్రాయాలని. దాని ప్రకారంగా ఒక్కొక్కరికి 4 ఫారాలు తయారుచేయడం అంటే, అది అసాధ్యమైన విషయము. తహశీలు ఆఫీసులో కూడా అది అసాధ్యమనిచెప్పారు. ఒక ఫారం వ్రాయడమే కష్టమని అనుకొంటూ ఉంటే, 4 ఫారాలలో వ్రాయడము ఎట్లా సాధ్యమో అర్థంకాకుండా ఉంది కళా వెంకటరావుగారి కాలంలో దాన్ని గురించి వివరంగా చెప్పితే, దానిని రద్దుచేశారు. కాని, మరీ, ఈ సంవత్సరం అటువంటి సర్క్యులరే వచ్చింది. ఆ వివరాలన్నీ 4 ఫారాలలో వ్రాయవలసిందని, ఒకటి తహశీలు ఆఫీసుకు, ఒకటి డిప్యూటీ కలెక్టరుకు, ఒకటి కలెక్టరుకు, ఇంకొకటి గవర్నమెంటుకు పంపడానికి కావలెనని అన్నారు. ఇది చాలా అన్యాయము. కనుక ఆ circular రద్దుచేసి పూర్వము ఉన్నటువంటి పద్ధతి ప్రకారమే ఇవ్వడానికి orders జారీచేయించవలెనని కోరుతున్నాను.

ఆఖరున, సుంకరి జీతాల గురించి చెప్పదలచుకొన్నాను. ఈ వేళ వారు ఆరు రూపాయల నెల జీతముతో పనిచేస్తున్నారు. వత్తన్దార్లు వాళ్ళచేత పని

చేయించుకొంటూ ఉంటారు గాని, వాళ్ళకు జీతాలు ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతూ ఉన్నది కనుక వాళ్ళ జీతాలు సక్రమముగా, వెంటనే ఇచ్చే ఏర్పాటుచేయవలెనని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

*శ్రీ యస్. కె. వి. క్రిష్ణావతారం : అధ్యక్షా, Land Revenue, జిల్లా పరిపాలనకు సంబంధించి Revenue Minister గారు ఒక note అందరికి యిచ్చారు. అది చాలా సమగ్రంగా ఉన్నది. దానివలన మాకు చాలావిషయాలు తెలిసినవి. కాబట్టి అటువంటి note సభవారందరికి ఇచ్చినందుకు రెవిన్యూ మంత్రిగారికి నేను అభినందనలు తెలియపరుస్తు న్నాను. రాష్ట్రము యొక్కగాని, దేశము యొక్కగాని పరిస్థితి అంతా జిల్లా పరిపాలన మీద ఆధారపడి ఉంటుంది. అందులో ప్రత్యేకంగా revenue administration అనేది pivot of the whole administration అని చెప్పవలసియుంటుంది. Revenue Administration చక్కగా, చురుకుగా చాలా సమర్థవంతంగా జరిగినట్లయితే, మిగతా పరిపాలన అంతా చాలా బాగుంటుంది. Revenue Administration లో లోపము ఉన్నట్లయితే, మిగతా శాఖలు సరిగా పనిచేయడానికి ఏమీ అవకాశం ఉండదు. ముఖ్యంగా ఈ planning period లో, పంచాయితీ సమితుల విషయంలోగాని, జిల్లాపరిషత్తుల విషయంలోగాని, ప్రతి చిన్నపనికి revenue administration తోటి సంబంధం ఉంటుంది. ఒక రోడ్డు వేయాలన్నా, ఒక కుంట త్రవ్వాలన్నా, ముందు Revenue Department వాళ్ళ దగ్గరకు వెళ్ళవలసియుంటుంది. ఒకగ్రామంలో, ఆ గ్రామకంఠంలో కాళీగా ఉన్నచోట ఒక స్కూలు కట్టాలన్నా, ముందు Revenue Inspector దగ్గరకు వెళ్ళాలి. కాబట్టి Revenue Administration చురుకుగా జరిగితేనే, మిగతాశాఖలన్నీ కూడా చాలా చురుకుగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది ఈ Revenue Administration కు ముందు కలెక్టరు బాధ్యుడు. కలెక్టరు తనయొక్క విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించినట్లయితే, మిగతా అన్ని శాఖలు కూడా సక్రమంగా పనిచేయడానికి వీలు అవుతుంది. ఎందుకంటె, కలెక్టరుకు అన్ని శాఖలలోని లోపాలను ప్రభుత్వానికి తెలియపరచడానికి సర్వ విధాలా హక్కులు ఉన్నాయి. కాబట్టి కలెక్టరు హెడ్ క్వార్టర్సులో ఉన్నప్పుడు కలెక్టరు ఆఫీసులో ఆఫీసు నిర్ణీతకాలములో ఉదయం 11 మొదలు సాయంత్రం 5 గంటలవరకు కూర్చొని ఉంటే తన అడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన విషయాలు చూచుకొంటూ, జిల్లాలోని వివిధప్రాంతాలనుంచి అనేక పనులమీద వచ్చిన ప్రజలయొక్క విజ్ఞప్తులు విని చాల శ్రద్ధగా పనిచేస్తే జిల్లాపరిపాలన చాలబాగా సాగుతుంది. ఈ విషయములో ప్రకాశం ప్రభుత్వంనాటినుంచి చూస్తున్నాము. జిల్లా కలెక్టర్సు హెడ్ క్వార్టర్సులో ఉన్నప్పటికికూడ ఏ 11½ గంటలకో, 12½

గంటలకో ఆఫీసుకు వచ్చి ఒంటిగంటకు బంగళాకు వెళ్ళిపోవడం జరుగుతోంది వివిధ ప్రాంతాలనుంచి వచ్చే రైతులు తెలిసియో, తెలియకనో ప్రయాణములో ఆలస్యం జరిగినందువలననో, కలెక్టరువారి ఆఫీసుకు ఆలస్యంగా చేరితే వారి విజ్ఞప్తులు కలెక్టరుకు చెప్పుకొనే అవకాశంలేకుండ పోతోంది మంత్రులు ఇక్కడ హెడ్ క్వార్టర్సులో ఉన్నప్పుడు, ఇతరత్రా కమిటీ మీటింగులు మొదలైనవి లేనప్పుడు సెక్రటేరియట్‌కు వెళ్ళి వాళ్ళ ఆఫీసులలో కూర్చొంటున్నప్పుడు, కలెక్టర్సు వారి ఆఫీసు వర్కింగు కాలములో ఎందుకు కూర్చొనరు? వారికి ప్రభుత్వము ఎందుకు strict గా instructions యివ్వడంలేదు? మునుపు ఈవిషయం రెండు, మూడుసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. ఆ ప్రకారం instructions యివ్వడం జరిగింది. కాని ఈ రెవిన్యూ మినిష్టరుగారికి నేను చెప్పలేదు. ఇప్పుడు చెబుతున్నాను జిల్లా కలెక్టర్సు హెడ్ క్వార్టర్సులో ఉన్నప్పుడు working hours లో వారి ఆఫీసులలో కూర్చొని ఉండవలెను. ఉన్నట్లయితే ప్రజలు వారి యొక్క కష్టసుఖాలు చెప్పుకొనుటకు వీలుండుటయేగాక, కలెక్టర్సు ఆఫీసులోని క్రింది ఉద్యోగస్థులందరూ కూడ చాలపని చేయుటకు అవకాశం ఉంటుంది లేనియెడల కలెక్టరు యొక్క P. A. ఉన్నంతమాత్రాన క్రింది ఉద్యోగస్థులు సరిగా పనిచేయుటలేదు. అంతేగాక కొన్ని జటిలసమస్యలు ఉంటవి, చాలకాలంనుంచి పరిష్కారము కాని సమస్యలు ఒకరువెళ్ళి చెప్పినప్పుడు కలెక్టరు తన ఆఫీసులో కూర్చొనిఉంటే, దానికి సంబంధించిన కాగితాలను వెంటనే తెప్పించిచూచి తొందరగా అనవసర కాలయాపన లేకుండ పరిష్కారంచేసేందుకు వీలుంటుంది. కాబట్టి జిల్లా కలెక్టర్సుకు ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను

Land revenue collections లో పరిస్థితులు చాల తికమకలుగా ఉన్నవి. Land revenue ఏ పేడు ఎంత చెల్లించాలో పట్టాదార్లకు తెలియుట లేదు. ఎందుచేతనంటే రైతు చెల్లించవలసిన పన్నులలో చాలా మార్పులు వస్తున్నాయి. భూమిశిస్తు ఎంత? నీటి తీరువా ఎంత? సరిచార్జి ఎంత? కమ్మర్షల్ క్రాప్స్ వేస్తే పన్నుఎంత? ఇవన్నీ చాల తికమకలుగా ఉన్నవి. లోగడ అనంతరామన్ కమిటీవారు సిఫార్సుచేసినట్లు ఎందుకని ఈ పట్టాదార్లకు pass-books యివ్వడంలేదు? మన ప్రభుత్వ యంత్రాంగంలో ఏమిటి ఈ లోపము? ఎందుకు ఈ జాప్యం జరగాలి? ఆ కమిటీసిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. పట్టాదార్లకు వివరాలు తెలియుట లేనందున వారినుంచి గ్రామాధికారులు వసూలుచేసేడబ్బులో ఎంతెంతో defalcations జరుగుతున్నవి. ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే కొన్ని లక్షలు misappropriation జరిగింది. Irrecoverable అని write off చేసే పరిస్థితిలో ప్రభుత్వము ఉన్నది. లోగడ

చంద్రమౌళిగారు రెవిన్యూ మినిష్టరుగా ఉన్నప్పుడు సలహాచెప్పాము, గ్రామాధికారులకు టెంపరరీగా అప్పాయింట్ చేయవలసి వచ్చినప్పుడుగాని, కొత్త అప్పాయింట్‌మెంట్సు చేసేటప్పుడుగాని, ఇప్పుడున్న ఉద్యోగస్థులనుంచిగాని, ఆ ఊరి యొక్క land revenue ఎంత ఉంటుందో అంతకు సెక్యూరిటీ తీసుకొంటే బాగుంటుందని సలహాచెప్పితే వారు అంగీకరించి క్రొత్తగా వేసుకొనే ఉద్యోగస్థులు - గ్రామాధికారులనుంచి అలాంటి సెక్యూరిటీ తీసుకొంటున్నారు ఎంతవరకు సెక్యూరిటీ తీసుకోవాలి? పర్మనెంటు ఉద్యోగులనుంచి తీసుకొనుటకు హెరిడిటరీ విలేజి ఆఫీసర్స్ ఆక్టు అడ్డమువస్తుందా అనేది, ఇవన్నీ పరిశీలించి, తప్పకుండ వారినుంచి సెక్యూరిటీ తీసుకొనేపద్ధతి ప్రవేశపెట్టాలి. ఆంధ్ర ప్రాంతంలో కొన్ని లక్షల మొత్తం defalcations ఉన్నవని చెప్పగలను 30 వేలు 40 వేలు, 50 వేలు defalcations జరుగుచున్నవి. ప్రత్యేకంగా తాసిల్దార్సు, డిప్యూటీకలెక్టర్సు మకాం పెట్టి జబర్‌దస్తీ చేసి కొంతవరకు మూడవవంతు, నాల్గవ నంతు రాబట్టుతున్నారు. చాలడబ్బు ఇటువంటి defalcations వల్ల పోతున్నది: ప్రస్తుతం ఉన్న పర్మనెంట్ ఇన్‌కంబెంట్సు (Permanent Incumbents) వద్ద కూడ ఆ గ్రామం యొక్క రెవిన్యూకు సరిపడిన సెక్యూరిటీ తీసుకొనుట గాని, లేక ఇంకొక విధానం గాని అవలంబిస్తే బాగుంటుంది ఏ విధంగానైనా సరే రైతులు ఇవ్వవలసిన పన్నులు వివరంగా pass books లో enter చేయాలి నెం. 18 రసీదులు వెంటనే రైతాంగానికి ఇచ్చే ఏర్పాట్లు చేయకపోతే చాల నష్టం కలుగుతుంది. అక్కడ గ్రామాధికారులలో విపరీతమైన indiscipline వచ్చింది. చాలమంది నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. కేసులు పెడతారని గాని, జైలుకు పంపుతారని గాని, గౌరవమునకు భంగము కలుగుతుందని గాని ఎంచకుండా misappropriation చేయుట జరుగుతోంది. జైలుకు వెళ్ళి under trial prisoner గా ఉంటూకూడ రు. 400 లు ఇవ్వవలసినదానికి రు. 10 లు యిస్తే రసీదులు యిస్తున్నారు. జైలులో ఉంటూ కొన్ని వేలాది వేలకు పలూరుతాలూకాలో రసీదులుఇచ్చిన కేసులు ఉన్నవి. అంత మొత్తమూ చెల్లించకుండ పది, ఇరవై చెల్లించి తెచ్చుకొన్న రసీదులు ఉన్నవి దీనిని ప్రభుత్వం తిరిగి ఎలా వసూలుచేయాలి? ఇలా చాల చిక్కులు వస్తున్నవి. రాష్ట్రం మొత్తంమీద, అనేకరకాల ఉన్న భూమి శిస్తు నీటి తీరువ విధానాన్ని ఒకే విధంగా చేసేందుకు అనంతరామన్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆ కమిటీవారు కొన్ని రికమెండేషన్సు చేశారు. వాటిని వెంటనే అమలుపరచవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

బంజరు భూముల పంపకం చాల ముఖ్యమైనది. ఇది భూసంస్కరణలకు ప్రథమసోపానము. ఈ కార్యక్రమం ఒక సంవత్సరం లోపుగా పూర్తి అయ్యే...

ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని వేసి పూర్తిచేయవలెనని కోరుతున్నాను. ఇందులో చాల అక్రమాలు జరుగుతున్నవి. ఆ యా గ్రామాలలో ఉన్న బీదప్రజానీకాన్ని వదిలివేసి ఆ గ్రామానికి, ఆ తాలూకాకు సంబంధించని వ్యక్తులకు, వేరే ఉద్యోగములో ఉన్న వ్యక్తులకు, రెవిన్యూ డిపార్టుమెంటువారు పట్టాలు యివ్వడం జరుగుతోంది. ఇటువంటివి చింతలపూడి తాలూకాలో ఏలూరు తాలూకాలో విరివిగా జరుగుతున్నవి. ప్రజా ప్రతినిధులమైన మాకు కూడ అది జరిగిన ఎన్నాళ్ళకో గాని తెలియుటలేదు. లోగడ తెలంగాణాలో Land Assignment కు ఒక కమిటీ ఉన్నదని దాని ఛైర్మన్ నరసింగరావుగారు వారి ఉపన్యాసములో చెప్పారు అలాంటిది ఒక కమిటీని ప్రజా ప్రతినిధులతో ఏర్పాటుచేస్తే బాగుంటుంది. వారిచ్చే సలహాలు మంచివి అయితే పాటించవచ్చును. చెడ్డవి, అక్రమమైనవి, ఆశ్రిత పక్షపాతమైనటువంటి సలహాలైతే వదిలివేయవచ్చును అలాంటి కమిటీలు ప్రతి తాలూకాకు ఏర్పాటుచేస్తే ఈ బంజరు భూముల పంపిణీ వెంటనే జరుగుతుంది.

హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలలో చాలమంది స్థలాలను, భూములను ఆక్రమించుకున్నారు. దానికి వేరే కమిటీని appoint చేశారని Revenue Minister గారి note లో ఉన్నది. ఇలాగే ఆంధ్రస్టేట్‌లో, ఏలూరులో చాల ఖరీదైన స్థలాలను బాగా ఆస్థివున్నవాళ్ళు వేరేచోట్ల ఉన్న ఆస్థిని అమ్మేసి వచ్చి ఆక్రమించుకుని పెద్దపెద్ద buildings కట్టుకున్నారు. ఇది ముఖ్యంగా ఏలూరులో జరుగుతున్నది. ఆ పట్టణంలో 50, 60 సంవత్సరాలనుంచి ఉండే చెంచు, పాముల, ఎరుకల, ఏనాది, మేదరి, దొమ్మరి మొదలైన వాళ్ళందరకు యిళ్ళస్థలాలు లేని పరిస్థితులలో ఉన్నవాళ్ళు యిలా encroach చేయడం అనేది చాలతప్పు అలా encroach అయిన ప్రభుత్వ స్థలాలను అమ్ముకున్నా కూడ చాల డబ్బువస్తుందని నేను మనవిచేస్తున్నాను. గతసంవత్సరం పశ్చిమగోదావరిజిల్లాలో నా నియోజకవర్గంలో పూళ్ళ, భీమడోలు మొదలైన గ్రామాలలో వరదలవల్ల చాలనష్టం సంభవించింది. రెవెన్యూ మంత్రిగారు ఆ గ్రామాదులలో పర్యటనచేసి వెంటనే relief measures ఏర్పాటుచేసినందుకు Revenue Minister గారికి నా తరఫున ఆ ప్రజానీకం తరపున కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

*శ్రీ ఎమ్. పోతరాజు: అధ్యక్షా, రెవెన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను నేను మనస్ఫూర్తిగా ఆమోదిస్తూ బలపరుస్తున్నాను. విశాఖ పట్టణం జిల్లాలో చాల బంజరుభూములు ఉన్నాయి. కాని హరిజనులకు సక్రమంగా యివ్వడం జరగడంలేదు. అనేకమంది హరిజనులు దరఖాస్తులు పెట్టుకొన్నప్పటికీ కనీసం కొందరికిఅయినా వారికి భూములుచిక్కలేదు. కాంగ్రెసు పార్టీకి against గా ఉన్న ఇతర పార్టీవారు కొంతమంది అక్కడ ఉన్న

officers బంజర్లు కలుపుకొని ధనవంతులవద్ద కొంత ఫలాపేక్ష పొంది అక్కడక్కడ కొన్ని భూములు ధనవంతులకే యివ్వడానికి ఏర్పాటుచేస్తున్నటువంటి information నాకు తెలిసింది. ఆ విధంగా జరగకుండా హరిజనులకే ఆ భూములు యిప్పించడానికి ప్రయత్నం చేయవలెనని ప్రభుత్వానికి నేను వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో 1921-22 సంవత్సరంలో non-co-operation time లో జైలుకు వెళ్ళినవారు కొంతమంది ఉన్నారు. వారు ఇప్పటి ప్రభుత్వ list లో రావడం లేదు. Composite Madras Government లో 1921-22 సంవత్సరంలో జైలుకు వెళ్ళినవారికి కూడ భూములుయివ్వబడునని ఒక G.O. pass చేసిఉన్నారు. ఆ G.O. నకలు కూడ నాదగ్గర ఉన్నది. ఆంధ్రరాష్ట్రంలో చంద్రమౌళిగారు రెవెన్యూమంత్రిగా ఉన్నప్పుడు 6-12-55 తేదీన "1921-22 సంవత్సరంలో non-coperation time లో జైలుకువెళ్ళినవారికికూడ భూములు యిస్తారాలేదా" అని అడిగితే "ప్రస్తుతం list లో ఉన్నవారు పూర్తిఅయినతరువాత వారివిషయంకూడ ఆలోచిస్తా"మని తెలవిచ్చినారు. కాని వారికి యింతవరకు భూమి యివ్వలేదు. మిలిటరీలో గవర్నమెంటు తరపున కష్టంపొందేవారుకూడ చాలమంది దరఖాస్తు పెట్టుకున్నప్పటికీ భూమి యివ్వలేదు. హరిజనులు అనేకమంది దరఖాస్తులు పెట్టుకుంటే తాసిల్దారుగారు వాళ్ళను వెనక్కు పంపించి సవర్ణులకు భూములు యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నట్లు నాకు భోగట్టా తెలుస్తున్నది. బీదహరిజనులు చాలమంది ఉన్నారు. వారికి భూములు చిక్కేటట్లు ఏర్పాటుచేస్తారని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. హరిజనులకు నివేశనస్థలాలు మా జిల్లాలో అక్కడక్కడ యిచ్చిఉన్నారు. ఇంకా చాలమందికి నివేశనస్థలాలు యివ్వవలసి ఉన్నది. సర్వసిద్ధితాలూకా, గోలుకొండ తాలూకాలలో అనేకులు నివేశన స్థలాలకు దరఖాస్తులు పెట్టిఉన్నారు. కొంతమందికి అక్కడక్కడ యిచ్చినప్పటికీ చాల మందికి యివ్వవలసి ఉన్నది. ఈ సంవత్సరంలోనైన వారికి నివేశనస్థలాలు యిప్పించవలెనని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

మాజీమంత్రి గౌతు లచ్చన్నగారు చెప్పిన ఉపన్యాసం, శ్రీనివాసరావుగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. వారు మంత్రిగా ఉండే time లో హరిజనులకు ఏమి ఉపకారం చేయలేదన్నట్లే నేను భావిస్తున్నాను. హరిజనులకు, Social Welfare మంత్రిగా ఉన్నప్పుడు agency లో Corporation పెట్టించారన్నమాటే గాని దానివల్ల agency వాళ్ళు కొంత బాధపడుతున్నారు. దానివల్ల ఉపయోగం ఏమీలేదు. హరిజనులంటే వారికి చాలా అయిష్టమేమోనని కూడ నేను భావిస్తున్నాను. సుమారు 15-20 సంవత్సరాలక్రిందట నామవరంలో జిల్లా కాంగ్రెసు మీటింగు సన్యాసిరావుగారు పెట్టే time లో శ్రీ కళా

వెంకటరావుగారు అక్కడికి దయచేశారు. ఇప్పుడు కళా వెంకటరావు లేరు. పరంపదవిపొందారు. హరిజనుల విషయమై ఎక్కువగా అభిమానం చూపి వారికి కావలసిన ఉపకారం చేయవలెనని కళా వెంకటరావుగారు చెబితే హరిజనుల ఊసు తరువాత చూసుకుందాం మిగతా బీదవాళ్ళు ఉన్నారు వారికి చేయాలి అని లచ్చన్నగారు జవాబు చెప్పారు ఆ stage మీద నేను కూడ ఉన్నాను దానికి అడ్డుగా నేను చెప్పదలచుకున్నాను గాని అప్పుడు నేను ధైర్యం వహించి చెప్పలేకపోయాను. హరిజనులు అంటే చాలా కష్టంగానే మాట్లాడారు కర్నూలులో వారు సోషల్ వెల్ ఫేర్ మంత్రిగా వచ్చినప్పటికీ హరిజనులంటే కష్టంగా ఉండి, హరిజనుల విషయంలో పాటుపడినారు అంటే నాకు సమ్మతంగా కనబడలేదు. అలాంటివారు యిప్పుడు కాంగ్రెసు ప్రభుత్వ మును దొంగలని, దుర్మార్గులని, మొండివారని అనడం చాలకష్టతరంగా కనబడు తున్నది. వారు మాత్రం మంత్రి చేయలేదా ? అప్పుడు వారు ఈ దొంగపనులు చేసి ఉండవచ్చునా లేదా ? ప్రభుత్వాన్ని ఆ విధంగా దూషించడం చాల అన్యాయము, బాధాకరము, అవమానకరము అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికే కాదు. కాంగ్రెసు పార్టీలో ఉన్న మాకు కూడ చాల కష్టంగా తోస్తున్నది. ఆ విధంగా దుర్మార్గ ప్రభుత్వం అని వారు అనకూడదని తమ ద్వారా వారికిమనవిచేస్తూ యింతటితో నేను విరమిస్తున్నాను నమస్కారము.

*శ్రీ అనంతరెడ్డి (దొమ్మట్) : అధ్యక్షా, మన రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన **demand** కు సంబంధించి కొన్ని సలహాలు మీద్వారా మంత్రిగారికి యివ్వాలని అనుకుంటున్నాను. కొన్నిపన్నులు కలుపుకొని రెవెన్యూ ఆదాయం ఈ సంవత్సరం 12 కోట్లు అయిందని మంత్రిగారు **report** లో చూపించినారు. **Surcharge** వలన రైతులకు ఎటువంటి అన్యాయం జరిగిందో నేను కొన్ని ఉదాహరణలు మీద్వారా మంత్రిగారికి మనవిచేయదలచుకున్నాను.

10 రూపాయలకంటే ఎక్కువ మాల్ గుజారి ఎవరుకడతారో వారిపై రూపాయికి 13 నయాపైసలు, వందరూపాయలకు పైన కట్టేవారిపై నాలు గణాలు సర్చార్జి వుంది. పటేల్ పట్వారీలు యీ వసూళ్లలో లంచాలుతీసుకుని వందరూపాయలపైన కట్టేవారికి కూడ పదిరూపాయలు కట్టేవారిపై సవరణ చేసి వసూలుచేస్తున్నారు. ఈ లెక్కలను తయారుచేయుటకు తహసీలులో ఒక పేష్కారీ వుంటాడు. అక్కడకూడ ఎంతో లంచమును చెల్లించవలసివస్తున్నది. ఒక్కొక్కచోట కుటుంబములోని నలుగురైదుగురు పేర పట్టాలను వేరువేరుగా చేసుకొనడం జరిగింది. కొన్నిచోట్ల ఇంటి పెద్దవాండ్లతో "నీవు యీ యింటికి పెద్దవాడవు గనుక మొత్తం నీ పేరు మీదనే వ్రాస్తాం" అని అంటున్నారు. ఇటువంటి అన్యాయములు యింకెన్నో జరుగుతున్నవి.

మంత్రిగారు మాకు అందజేసిన note లో 10, 12 లక్షల రూపాయిలు బకాయిలు వసూలు కావని నిరాశపడినట్లు తెలిపినారు. దీనికి కారణం ఏమిటి? దీనిని గురించి ఏమైనా దర్యాప్తు జరిపినారా, లేదా, ఆ విధముగా బాకీలు చెల్లించనివారికి ఏమైనా ఆస్తులు ఉన్నవా, లేవా, ఈ విషయము మంత్రిగారు పునర్విచారించవలసి యున్నది. 1366 ఫసలీవరకు వందరూపాయల శిస్తు చెల్లించవలసివచ్చేవారి బాకీ కొట్టివేయడం జరిగిందని చెప్పారు. వందరూపాయలు శిస్తుకట్టేవారిలో యిప్పుడు తిండికి కూడా లేనివారు ఉన్నారు. అలాగే 50 రూపాయలు శిస్తు కట్టేవారిలో లక్షాధికారులు ఉన్నారు. కనుక యిది మాఫీచేయడానికి గల కారణం ఏమిటి? మాఫీచేయవద్దని నేను అనడంలేదు. ఆస్తివున్నవారికి గాక లేనివారికి యీ మాఫీ వర్తించేట్లు చేయండి.

బావులు త్రవ్వకొనుటకు అప్పులను యిస్తున్నారు. ఆ విధంగా అప్పులు తీసుకున్నవారికి కూడా మాఫీ యిస్తామంటున్నారు. అందుకు కారణ మేమిటి? వారుమాత్రం అప్పులు తీసుకుని బావులు త్రవ్వకొనలేదా? నేను మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే—ఆస్తులను గమనించి వెంటనే ఈవిధంగా ఆస్తులు లేనివారికి మాఫీని యిచ్చి, బావులను త్రవ్వనివారినుండి తిరిగి యీ డబ్బును రాబట్టుకొనవలయును

ఇప్పుడు కొత్తగా యిచ్చిన 114 లక్షల రూపాయలు కలుపుకొని మొత్తం 394 లక్షల రూపాయలు తక్కావీ అప్పుల క్రింద చూపించారు. ఇందులో 280 లక్షల రూపాయలు పాత బకాయిలు అన్నమాట. అవి వసూలు అవుతవా, కావా? ఈ విషయమును మంత్రిగారు పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతములో పూర్వం నైజాం ప్రభుత్వములో రివిజును అనే బందోబస్తు జరిగింది. అప్పుడు ఎక్కడ బొందకనబడితే అక్కడ సేద్యం చేస్తున్నారు. అట్టివాటిని బొంద మరియు గూడ మరియు యాతం అని జర్యావారిలో వ్రాసి వాటిని మాగాణిక్రింద చేర్చినారు. ఏర్పాటుచేసిన జర్యానుంచి ఒకవేళ సేద్యం అయితే దానికి సంబంధించి మొత్తం పాఫలా వసూలుచేస్తారట. వేరే బావులక్రింద వుంటే అచ్చట 3-4-0 చొప్పున వసూలుచేస్తున్నారు. ఈ విధంగా యింకెంత కాలం వసూలుచేస్తుంటారో తెలియదు. దీని ప్రకారం ఎకరం, రెండకరాలు వుండి బొందలక్రింద సాగుచేసుకునేవారు ఎంతో బాధపడుతున్నారు. పూర్వపు నిజాంపరిపాలనవలె యిప్పటికే యీ విధానమును అనుసరించడం న్యాయంగాలేదని మనవిచేస్తున్నాను. మంత్రిగారికి ఈ విషయం తెలియకపోలేదు. రెవిన్యూమంత్రిగారికి తెలంగాణా పరిస్థితులు పూర్తిగా తెలుసు. కనుక వారు యీ విషయములను సాకల్యంగా పరిశీలనచేయాలి.

ఎక్కడ నీరు ప్రభుత్వం సరఫరాచేయదో అక్కడ నీటికిజ్ను వసూలుచేయకుండ చేయవలసిందిగా కోరుతున్నాను. బల్కిజిరేర్ బావితో సేద్యం అయినట్లు షరహ్రాస్తే ఖుష్కి ధారా అమలు అవుతున్నది. లేకపోతే పారూధారా తీసుకుంటారు. దీనిని తీసివేయవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

ఖాస్రాపాహారములు ప్రభుత్వం కొన్ని లక్షల రూప్యములు ఖర్చుపెట్టి వ్రాయించినది. ఏ ఏ భూములు ఎవరెవరికైతే ఖబ్జా వుందో, దానిప్రకారం వ్రాయడం జరిగింది. దానికి సంబంధించి ఒక సర్క్యులర్ జారీ అయినట్లు తెలుస్తున్నది. పటేల్ పట్వారీలు యీ విషయములో ఎంతో లంచాలు తీసుకుంటూ ఖాస్రాకాగితాలపై వెనుక పెన్సిలుతో వ్రాస్తూ అన్యాయాలు చేస్తున్నారు. రైతులు ఎంతో బాధపడుతున్నారు. మంత్రిగారు యీ అన్యాయములు జరుగకుండా అపుటకు తమ **department** కు సరియైన **instructions** యివ్వవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి (వెంకటగిరి - జనరల్) : అధ్యక్షా, డిప్యూటీ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన రెవిన్యూ డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయములు వారి దృష్టికి తేదలచుకున్నాను.

తెలంగాణా ప్రాంతములో తక్కావి ఋణములు ఎక్కువగా **accumulate** అయినవని, ప్రభుత్వంవారు దానిని స్థూలంగా పరిశీలించినతరువాత వారికి **relief** యివ్వవలయునని ప్రకటనచేశారు చాలా సంతోషం. ఈ సందర్భములో మంత్రిగారికి నేను ఒక విషయమును చెప్పదలచుకున్నాను. ఆంధ్ర ప్రాంతంలో జమీందారీ ప్రాంతాలలో కూడప్రజలు చెల్లించవలసిన ఋణములు చాలా పెద్ద మొత్తాలకు పెరిగిపోయిన విషయం మంత్రిగారికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ఈ ప్రాంతములలో జమీందారీల కాలములో నీటివనరులకు సరియైన మరమ్మతులులేక పడివున్నవి.

**Drought** పరిస్థితులు ఏర్పడుతున్నట్లు మంత్రిగారికి తెలుసును. ప్రభుత్వం వారు తక్కావీ ఋణాలద్వారా రైతులకు సహాయపడ్డారు. క్షామపరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులకు వాయిదాలిచ్చారు. జమీందారీ ప్రాంతాలలో 7 సంవత్సరాలనుంచీ **arrears** ఉన్నాయి. 7 సంవత్సరాలనుంచి **accumulate** అయివున్న **arrears** ను ఒక్కసారి ఇప్పుడు వసూలుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడిప్పుడే నీటివసతులు కలిగి రైతులు కొద్దిగా బాగుపడుతున్నారు, అటువంటి పరిస్థితులలో వారినుంచి ఒకేసారి పాతబకాయిలన్నీ వసూలు చేయడం న్యాయంకాదు. జమీందారీ ప్రాంతాలలోని వ్యవసాయ రైతాంగానికి కూడ

తెలంగాణాలోవలెనే relief ఇచ్చినట్లయితే న్యాయంగా ఉంటుంది. ప్రభుత్వం దయతో పరిశీలించాలని మీద్వారా మనవిచేస్తున్నాను. ఒకవేళ write off చేయడానికి ఇబ్బందులున్నట్లయితే వాయిదాల పద్ధతిపై చెల్లించుకోడానికి అవకాశం ఇవ్వాలి. తెలంగాణాలో annual గా 6 వాయిదాలలో చెల్లించడానికి అవకాశం ఇచ్చారు. ఆ సదుపాయాన్ని ఆంధ్రప్రాంతంలోవారికికూడ కలుగజేయాలని కోరుతున్నాను. Accumulate అయిన arrears పైన penal interest కూడ వసూలుచేస్తున్నారు. కొంతమంది వడ్డీవ్యాపారస్థులు ఇటువంటి వడ్డీ విపరీతముగా వసూలుచేస్తారు. కాని ప్రజాస్వామ్యములో ఇది మంచిపద్ధతి కాధని మనమందరం అనేకచోట్ల చెబుతూ ఉంటున్నాము. ఇప్పుడు రూపాయికి రూపాయికంటె ఎక్కువవడ్డీ accumulate అయివున్నది దానిని ప్రభుత్వం వసూలుచేయడం జరుగుతోంది. మంత్రిగారు వారి పర్యటన సందర్భములో నెల్లూరు, వెంకటగిరి వచ్చారు. అప్పుడు యీ విషయాలను వారిదృష్టికి తెచ్చాము. "ఇది అక్రమమైన పద్ధతేనని నేను నమ్ముతున్నాను. అపరాధపు వడ్డీని లీసేస్తాము, న్యాయం కలుగజేస్తాము" అని హామీ ఇచ్చారు కాని, యీనాడు 100 రూపాయల బాకీవుంటే 4, 5 సంవత్సరాల కాలంలో అపరాధపు వడ్డీతోసహా 100 రూపాయలు అదనంగా చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అపరాధపువడ్డీ విధానం చాల దారుణంగా ఉన్నది. దీనినుంచి రైతులకు విముక్తి కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

Non-delta areas లో subsidy wells విషయంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అది చాల సంతోషించదగిన విషయం. ఇప్పుడు తాలూకాకు 10, 15, 20 బావులచొప్పున ఇస్తున్నారు. అది చాలదు. నీటివనరులు లేని ప్రాంతాలలో బావుల త్రవ్వకంద్వారా అయినా రైతులకు నీటివసతి కల్పించాలి. వ్యవసాయాభివృద్ధికిగాను బావుల త్రవ్వకానికి తోడ్పడి, నీటి సదుపాయాలు కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను. ఈ సందర్భంలో నేనొక చిన్న సలహా ఇస్తాను 750 రూపాయలు subsidy గా ఒక్కసారే ఇస్తున్నారు. 10, 12 సంవత్సరాలైనా రైతులు బావులను త్రవ్వలేకపోతున్నారు. ప్రభుత్వం వారు ఆ సొమ్మును తిరిగి వసూలు చేయడానికి పూనుకొంటున్నారు.

Subsidy కూడ instalment పద్ధతిమీద ఇచ్చినట్లయితే బాగుంటుంది. స్వంత డబ్బుతో కొంతడబ్బు పూర్తిచేసుకున్నతరువాత మొదట 300 రూపాయలు, రెండవ instalment 200 రూపాయలు యీవిధంగా బావి త్రవ్వకోడానికి 500 రూపాయలు ఇచ్చి, తరువాత బావిచుట్టు మొత్తలు కట్టడానికి 150 రూపాయలు ఇచ్చినట్లయితే బాగుంటుంది. ప్రతి applicant కూడ subisdy తో బావులు త్రవ్వకోడానికి అవకాశం ఉంటుంది. కాలయాపన

లేకుండ పని పూర్తిచేసుకోడానికి అవకాశం ఉంటుంది. వాయిదాల ప్రకారం subsidy ఇచ్చినట్లయితే ఆ డబ్బు సద్వినియోగమవుతుంది. అందువల్ల instalment basis పైన subsidy ఇచ్చేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

Minor Irrigation విషయంలో పనులు జరగడంలేదని చాలమంది సభ్యులు మనవిచేశారు. అందువల్ల నేను దానిని గురించి విశేషంగా చెప్పనక్కరలేదు. ఒక ముఖ్య విషయం ఉన్నది. మైనర్ ఇరిగేషన్ ఏడువేల రూపాయలకంటె మించి ఖర్చుచేయడానికి లేదు. 200 ఎకరాలకు లోపు ఆయకట్టకు నీటిపారుదల ఇచ్చే చెరువులు minor irrigation sources క్రిందకు వస్తాయి. పూర్వపు జమీందారీ ప్రాంతాలలో చెరువులు మున్నగు నీటివనరులన్నీ నిర్లక్ష్యం చేయబడ్డాయి. కాని, 7 వేల రూపాయలతో ఏ ఒక్క చెరువు కూడ బాగుచేయడానికి వీలుండదు. కాబట్టి 7 వేల రూపాయలనే పరిమితి లేకుండా చేయాలి. 7 వేలకు పరిమితి పెట్టకుండా మొత్తం ఆయకట్టుకు నీటి వసతి కలుగజేయడానికి 7 వేలకు మించిన మొత్తాన్ని ఖర్చుచేయడానికి అవకాశం ఇవ్వవలసినదని నేను మనవిచేస్తున్నాను 7 వేలకు పరిమితి పెట్టినట్లయితే చెరువుల repairs సక్రమంగా జరగడానికీ, చాలినంత నీరు సప్లయి కావడానికీ వీలుండదు. ఈ విషయాలను ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకొని తగు ఉత్తరువులు జారీ చేయాలని ప్రార్థిస్తున్నాను.

*శ్రీ కె. రాజమల్లు (సిరిపూర్ - జనరల్) : అధ్యక్షా, రెవిన్యూ డిపార్టుమెంటుకు, ప్రజలకు సన్నిహితమైన సంబంధ మున్నది ప్రజలకు కావలసిన పనులు ఎక్కువగా రెవిన్యూడిపార్టుమెంటుకు సంబంధించి ఉంటాయి. కాబట్టి ఈ డిపార్టుమెంటు చాల ముఖ్యమైనది. ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన పనులు జరగడంలో చాల ఆలస్యం జరుగుతోంది. రెవిన్యూడిపార్టుమెంటు, రెవిన్యూబోర్డుకు కావలసినంత సిబ్బంది ఉండికూడ చాల ఆలస్యం జరుగుతోంది. ఉదాహరణకు నేను కొన్ని విషయాలు చెబుతాను. అసలు ఈ డిపార్టుమెంటులో జరిగే ఆలస్యానికి కారణాలు ఏమిటి? సెక్రటరీలు, డిప్యూటీ సెక్రటరీలు, అసిస్టెంటు సెక్రటరీలు staff ఇంతమంది ఉండగా కూడ files maintain చేయడంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. Tottenham system ఇప్పుడు అమలులో ఉన్నది. వీరు records maintain చేయడంలో ఇబ్బందులు ఉన్నవి. అసిస్టెంటు సెక్రటరీ మున్నగు ఉద్యోగులకు ఏ file మీద సంతకం పెడుతున్నదీ, ఏ endorsement మీద సంతకం పెడుతున్నదీ అర్థం కాకుండ ఉన్నది. కావాలంటే ఉదాహరణలు ఇస్తాను. ఇంతమంది డిప్యూటీ సెక్రటరీలు, అసిస్టెంటు సెక్రటరీలు ఉండగా కూడ ఎందుకింత ఆలస్యం జరుగుతోందంటే వారికి వారి పనులలో interest లేకపోవడమే ననిపిస్తున్నది. అందువల్ల

ఇదివరకు మనకున్న పాతపద్ధతినే ఈ files ను maintain చేయడంలో అమలు చేసినట్లయితే మంచిదనుకొంటాను. మైసూరు గవర్నమెంటు పూర్వపు హైదరాబాదు పద్ధతినే అవలంబిస్తున్నారు. అది 'inward and outward' పద్ధతి దీనివల్ల అక్కడ పనులు చురుకుగా జరుగుతున్నాయి. ఇక్కడమాత్రం అటువంటి పద్ధతి కాక కొత్తపద్ధతి పెట్టినందువల్ల ఎక్కువ delay అవుతున్నది. ఇప్పుడు ఏ file ఎక్కడ ఉన్నదో, ఏ endorsement లో ఏమి ఉన్నదో, ఏ కార్యక్రమం ఏ విధంగా జరుగుతున్నదో ఎవ్వరికీ అర్థం కాకుండా ఉన్నది ప్రజలకు అన్ని డిపార్టుమెంటులకంటె ఎక్కువ సహాయం ఈ రెవిన్యూడిపార్టు మెంటు చేయవలసియుంటుంది. కాని వారిలో ఉత్సాహం లేకనో, మరెందు వల్లనో గాని ప్రజలకు పనులు జరగడంలేదు.

ఉదాహరణకు ఒకటి, రెండు విషయాలు చెబుతాను. Short term loans క్రింద ఒక రైతు రు. 100 లు సంపాదించాలంటే రు. 25 లు ఖర్చు చేయవలసివస్తోంది. చివరకు మిగిలేది రు. 75 లు మాత్రమే. అందుకు రైతులు ఎన్‌కంబరెన్సు సర్టిఫికేట్లను రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటునుంచి తీసుకురావాలని అంటున్నారు. అక్కడకుపోతే 10, 15 రూపాయిలు ముడుపు చెల్లిస్తేనే కాని సర్టిఫికేటు ఇవ్వరు. నాలుగైదు రోజులు ఆఫీసు చుట్టూ త్రిప్పుకోవడం జరుగుతుంది. ఈ విధమైన కొన్ని complaints మంత్రిగారి దృష్టికి తీసుకు రాబడ్డాయి. ఏదో విచారిస్తాము, చేస్తాము, చూస్తామని అన్నారు కాని ఇంతవరకు జరిగిన కార్యక్రమం లేదు. ఈ విధమైన delays జరుగుతుంటే పెద్ద ప్రణాళికలు అంటూ ఏమి చెప్పినా లాభంలేదు అనిపిస్తున్నది. రెండు సంవత్సరాలక్రితం సిరిపూరు, చెన్నూరు తాలూకాలలో వరదలు వచ్చాయి. వర్షాకాలంలో ఇండ్లు కొట్టుకుపోవడం, వేరే ఇండ్లు కట్టుకోవడం ప్రతి సంవత్సరమూ జరుగుతోంది. వరదనివారణ స్కీముక్రింద ఎత్తయిన స్థలం చూచి ఇండ్లు కట్టుకోడానికి ఆస్థలం ఇస్తే బాగుంటుంది అని అంటే ప్రత్యే కంగా దరఖాస్తు పెట్టుకోండి ఆలోచిస్తామని అన్నారు. దరఖాస్తు పెట్టు కున్నారు. ఆరు నెలలైనది. అది ఏమైనదో తెలియదు. పైరవీలు చేసుకుని ఎవరినైనా పట్టుకుంటే తప్ప ఫైలు వస్తాయే తెలియదు. సెక్రటరీగారు ఏమి వ్రాశారో, మంత్రిగారు ఏమి వ్రాశారో తెలియకుండా ఉంది ఈ రకంగా ఉంటే ప్రజలు ప్రభుత్వం గురించి ఏ రకంగా ఆలోచిస్తారో, ఏ రకంగా మాట్లాడుతారో గమనించాలి. మనం ఏమి చెప్పినా, ఏ రకమైన సహాయం ప్రభుత్వంనుంచి దొరకనప్పుడు ప్రజలు అనేకరకాలుగా ఆలోచిస్తారు. సిరిపూరు, చెన్నూరుతాలూకాలలోని అయిదు గ్రామాలలో ఇంటింటికి రు. 30 లు ఇచ్చి నంతమాత్రాన ప్రభుత్వం పెద్ద సహాయం చేసినదని కాని ప్రజల ఇబ్బందులు

తొలగి పోయాయనికాని అనుకుంటే లాభం లేదు. ఇప్పటికీ ఎన్నో ఇబ్బందులున్నాయి. ఈ అయిదుగ్రామాలవారు ఎత్తయిన స్థలం ఉన్న ఒకచోట ఇండ్లు కట్టుకుంటామని ప్రాధేయపడుతున్నారు. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక అప్లికేషన్ ఇస్తే 'ప్రభుత్వస్థలం కాబట్టి ఏమీ ఇబ్బందులు లేవు; వెంటనే వరదనివారణ స్కీముక్రింద వారికి ఇవ్వా'లని వారు endorsement ఇచ్చారు. రెవిన్యూ సెక్రటరీదగ్గరకు పంపారు, రెవెన్యూ సెక్రటరీదగ్గరకు పోయి పైరవీ చేసుకోవాలి ఆయనకు ఏమాత్రం పట్టింపులేదు. ఆయనకే తెలియదు ఫైలు ఎక్కడ ఉందో. చివరకు క్లార్కు దగ్గరకు వెడితేనే ఫైలు బైటకు వస్తుంది. ఇంత జాప్యం పనికిరాదు. A big army of officers ఉన్నారు. ఏసెక్రటరీ ఎవరో, ఏమిపని చేస్తారో మనమే వెతుక్కోవాలి. భూసంస్కరణలను ప్రవేశపెట్టాలని భూమి లేనివారికి భూములను ఇవ్వాలని ప్రభుత్వ భూములను హరిజనులకు వెనుకబడిన తరగతులవారికి ఇవ్వాలని చెపుతూంటారు. ఎక్కడ ఇస్తున్నారో నాకు తెలియదు. ఇస్తున్నారన్నమాటేకాని ఫలానా చోట ఇచ్చారని ఎక్కడా లేదు. గుంటూరు తాలూకాలో అన్నవర్రు అనే గ్రామం ఉన్నది. ఒక పేదరైతు - వేరే ఏ విధమైన భూమిలేని వాడు - 5 సెంట్ల ప్రభుత్వభూమిలో గత 15, 16 సంవత్సరాలుగా ఇల్లు కట్టుకుని ఉన్నాడు. అక్కడ ఏవో గ్రామ తగాదా లున్నాయి. రివెన్యూ డిపార్టుమెంటు ఉద్యోగులు ఏమీ ఆక్షేపణ చెప్పలేదు. పట్టాచేయాలనే వ్రాసారు. అక్కడ కొంత మంది పెద్దమనుష్యులు కలుగజేసుకుని ఆ భూమి వేరే విషయాలకు సంబంధించినదని కలెక్టరును influence చేసి evict చేయించ మని వ్రాయించారు. రెవెన్యూబోర్డువారిదగ్గరకు వెడితే అదే వ్రాశారు. మినిష్టరుగారు కూడా అదే వ్రాశారు. పాడినదేపాట - మక్కికి మక్కి! ఎన్ని దరఖాస్తులిచ్చినా న్యాయం జరిగిందా లేదా అనే ఆలోచన లేదు. ముఖ్యమంత్రిగారికి దరఖాస్తు ఇచ్చినా మక్కికిమక్కి వ్రాశాడు. 5 సెంట్ల భూమి - ఎన్నోఎకరాలు కాదు; జమీందారీ కాదు; ప్రభుత్వ పోరంబోకు భూమి, ఎన్ని అప్లికేషన్లు ఇచ్చినా-the Government see no reason to reconsider this case - అని ఒకటే జవాబు. మరల ఇంకొక అప్లికేషన్ ఇవ్వడమైనది. ఒక సెక్రటరీని అడిగితే అన్నాడుకదా - నేను ఎందుకు రివెన్యూబోర్డుకు వ్రాయాలి అని. రివెన్యూబోర్డుకు కలెక్టరు వ్రాసాడు. డిప్యూటీకలెక్టరు అతను పేదవాడు, dispute లేదని వ్రాసాడు. కలెక్టరు మాత్రం because somebody influenced him-evict చేయాలని రివెన్యూబోర్డుకు వ్రాసాడు. ఈ applicant ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం పునరాలోచించాలని మనవిచేస్తున్నాను. 14 వ సర్క్యులరు ప్రకారం బంచెరాయి, కారిజ్ ఖాతా— హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి, భూమిలేనివారికి ఇవ్వాలని పెద్ద

మాటలు చెప్పడం జరుగుతూంటుంది. నిజంగా చూస్తే కారిజ్ ఖాతా—పోరంబోకు భూములు ఎవరికి చెందడం ప్రభుత్వానికి ఇష్టంలేదు. కొన్నిచోట్ల ఈ సర్క్యులర్ మూలంగా లాభం కలిగిఉండవచ్చును. చెన్నూరుతాలూకా లక్ష్మిపేటలో ఈ సర్క్యులర్ ప్రకారం ఎంత న్యాయం జరగాలో అంతా జరుగలేదు. కడెం ప్రాజెక్టు క్రింద ఉంది కాబట్టి పట్టా ఇవ్వడానికి వీలులేదని వారు అంటారు ఆ కారణం మాత్రం పనికిరాదు. కడెం ప్రాజెక్టు క్రింద ఉన్న అన్ని గవర్నమెంటు భూములను పంచితే సహాయం కలుగుతుందని అనుకున్నాము 14 వ సర్క్యులరు ప్రకారం జరిగిన అన్యాయంగురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ బసవ మానయ్య (అందోల్): అధ్యక్షా, రివెన్యూశాఖకు సంబంధించిన డిమాండును పురస్కరించుకుని నేను కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను. శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఈ శాఖకు మంత్రియే కాక వ్యక్తిగతంగా తెలంగాణారాజకీయాలతో గరిష్ఠసంబంధం కలిగి బాధ్యత కలిగినవారు. హైదరాబాదులో విప్లవం అవసరమైనపుడు పల్లెపల్లెలు తిరిగి మన ప్రభుత్వం వచ్చిన తరువాత భూసంస్కరణలు వస్తాయని, సీలింగు వస్తుందని, భూములు పంచిపెడతారని చెప్పారు రెండవవైపునుంచి రజాకార్ల ప్రభుత్వం 'మీరందరు పోరంబోకులను దున్నండి' అని చెప్పి పస్తక్వాములని పేరుపెట్టి వారిచేత దున్నించారు. మన ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత మద్యపాన నిషేధం అమలుజరుగుతుందని రంగారెడ్డిగారు గట్టిగా వాగ్దానము చేసారు. గౌరవనీయులైన శ్రీ రంగారెడ్డిగారికి జ్ఞాపకం ఉండియుండవచ్చును. కంది మహాసభలో కంది కృష్ణారావుగారు, బేలె లక్ష్మయ్యగారు సమావేశమైనపుడు మద్యపాననిషేధం అమలుచేస్తారనిచెప్పారు. చెప్పినటువంటి మాటలను ఆ శాఖకు మంత్రిగాఉన్న రంగారెడ్డిగారు ఇంతవరకు అమలుచేయక పోవడానికి కారణాలు ఏమిటో తప్పక తెలియాలి. లేదంటే, 'ఇది తెలంగాణా సమస్య; మాకు ఏమి; రంగారెడ్డిగారు చెబితే తొందరగా చేస్తాము' అని ముఖ్యమంత్రిగారు మొదలైనవారందరూ అప్పుడప్పుడు చెబుతూవుంటారు. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన విషయం వచ్చినపుడు అట్లాగే 'రంగారెడ్డిగారు సంతకం చేశారు, తెలంగాణాకు సంబంధించిన మంత్రిగారు ఆయన' అని అపుడు ముఖ్యమంత్రిగారు మొదలైనవారు చెప్పారు. తెలంగాణాకు సంబంధించిన సమస్య, రంగారెడ్డిగారు ఒప్పుకున్నారుకాబట్టి మమ్ములను ఏమీ అనవద్దు అనే ధోరణిలో చెబుతున్నారు. భూసంస్కరణలు, మద్యపాన నిషేధం, పోరంబోకులను దున్నుకోవడం మొదలైనవాటి గురించి ఇచ్చిన వాగ్దానాలేమైనాయి? పోరంబోకులు దున్నుకునేవారిని వెళ్ళిపోవాలంటున్నా

రని ఇందాక లచ్చన్నగారు చెప్పారు, వారు చెప్పినట్లు పచ్చిదుర్మార్గమైనా 'ఎండు' దుర్మార్గమైనా నేను వేరే చెప్పదలుచుకోలేదు. రివెన్యూబోర్డు మొదలైనవాటికి అనవసరమైన ఖర్చులు తీసివేయాలంటున్నాను. దీనిని గట్టిగా ఆలోచించాలి.

నేను ఒక కేసును యీ సందర్భములో చెప్పదలచుకున్నాను. డిప్యూటీ సెక్రటరీగారు ప్రభుత్వానికి నష్టం కలగడానికి కంట్రాక్టర్సు యొక్క అప్లికేషన్సు తనయొక్క సొంత పెన్నునుంచి వ్రాశారు. ఆ orginal photos నాదగ్గర ఉన్నాయి. 1958 లో ఇట్లా Chief Minister గారికి ఒక కేసు ఇచ్చాను. రోడ్లు లేకున్నా రోడ్లు కట్టాలని కొన్ని లక్షల రూపాయలు డిప్యూటీ సెక్రటరీ గారు—వారి పేరు నిజాముద్దీన్— వారేమిచేశారంటే కొన్నిలక్షల రూపాయలు అక్కడ వ్రాసి వారు తీసుకున్నారు కంట్రాక్టర్లను తన ఇంటికి పిలిచారు. పిలిచిన సర్క్యులరు ఫోటో కూడా నాదగ్గర ఉంది. ఈ విధముగా చేసినటువంటి దానిని 1958 లో ప్రభుత్వానికి తెలిపితే ఇంతవరకు ఏమిచర్య తీసుకున్నారో, ఎవరిని suspend చేసినారో లేదో తెలియదు. దీని విషయములో ముఖ్య మంత్రిగారికి వ్రాసి తెలుపుకొన్నాను. దానిని గట్టిగా చూడవలెను. జిల్లా పరిషత్తులపై కలక్టరుకు executive powers ఉన్నాయి. జిల్లాపరిషత్తు తీర్మానాలు చేయడము కలక్టరుకి పంపడమే తప్ప ఏమి చేయడానికీ వారికి అధికారం ఎంతవరకు ఉంది అనేదికూడా ఆలోచన చేయాలి. మా జోగిపేటలో అక్కడ ఉన్న సమితివాళ్ళు పదిమంది టీచర్లను appoint చేసి విద్యాశాఖకు పంపించారు. రెండు నెలల లోపలనే వారందరినీ తీసివేస్తూ చట్టానికి సరిగాలేదని అర్డర్లు ఇచ్చారు. పరిషత్తులు చేసే పనియెడల వారి వైఖరి ఇట్లా ఉంటే ఏ విధముగా ఉంటుందో తెలియదు. తహశీలు ఆఫీసులో అధికారులు, ఉద్యోగులు 10 గంటలనుండి 4-30 వరకు గట్టిగా పనిచేయవలసి ఉంది ఆలస్యము ఎందుకు జరుగుతున్నది? రాత్రి మూడు గంటలవరకు పేకాటలు నడుస్తాయి. మూడు సంవత్సరాలనుంచి అసెంబ్లీ ప్రక్కన పేకాటలు నడుస్తున్నవి. శ్రీ రంగా రెడ్డిగారు హోం మంత్రిగా ఉన్నప్పటినుంచీ ఆవిషయం గురించి 'కోరుతూ, ప్రార్థిస్తూవస్తున్నాను. జమాముల ఆటలు ఆపలేని పెద్ద ప్రభుత్వము గెజిటెడ్ ఆఫీసర్లు ఏమిచేస్తున్నారనేది గట్టిగా ఆలోచించవలసి ఉంది. తరువాత పటేల్, పట్వారీల దగ్గరనున్న మచ్కూరీవాళ్ళకు ఆరు రూపాయలు జీతం ఇస్తే ఏమిటి సరిపోతుంది. ఆరు రూపాయలతో గడ్డికొని పశువులకు వేస్తే పదిరోజులలో తినేస్తుంది. మరి ఆతను మనిషి, పిల్లలు భార్యా తినాలంటే ఎట్లా సరిపోతుందో కొంచెం ఆలోచించాలి. విశాలాంధ్ర వస్తుందంటే తెలంగాణావారు చాలా సంతోషపడ్డారు. పటేల్ పట్వారీలను మారుస్తారని అనుకున్నారు. రాజకీయ

బాధితులకు సహాయం ఇచ్చే సమస్య ఉంది. ముఖ్యమంత్రిగారు అనవచ్చు. తెలంగాణావారు కోరినట్లయితే తప్పకుండా ఆలోచిస్తాము మొన్న శ్రీ రంగారెడ్డి గారు చెప్పారు. మా దగ్గరకు అప్లికేషన్లు రాలేదన్నారు. వచ్చినవాటికి రూల్సు లేవన్నారు. రానివాటికి రాలేదంటున్నారు. రాజకీయ బాధితుల గురించికూడా గట్టిగా ఆలోచించాలి తెలంగాణా ప్రాంతములో, హైదరాబాదులో సుమారు పదివేల మంది జైలుకు వెళ్ళారు. వారు కూడా చాలా కష్టాలుపడ్డారు. దాని విషయములో ప్రభుత్వము తమ దృక్పథాన్ని తెలుపవలసి ఉన్నది.

తరి పన్నులు ఆంధ్ర ప్రాంతములోకంటె తెలంగాణా ప్రాంతములో ఎక్కువ ఉన్నవి. వాటిని తక్కువచేసి సమానస్థాయిలో తేవలసి ఉన్నది. వతను దారులను రద్దు గురించి ప్రభుత్వము ఆలోచించవలసి ఉన్నది. శ్రీ రంగారెడ్డి గారు హోంమంత్రిగా ఉండగా ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరం ఇస్తూ తెలంగాణాలో జిల్లా స్థాయిని అగ్నిమాపక దళములు, fire engines లేవు. ఇక్కడ ఆ ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఆంధ్రలో ప్రతి తాలూకాకు ఒకటి చొప్పున ఉండగా తెలంగాణా ప్రాంతములో హైదరాబాదు, వరంగల్లు తప్ప ఎక్కడా లేవు. అయితే వారు చెప్పినది తొందరగా చేయవలసి ఉన్నది. నూర్లు వేల కుంటలు బాగుచేయవలసి ఉన్నవి. అందోలు తాలూకాలో నూరు చెరువులు గండిపడి ఖరాబు అయినవి బాగుచేయవలసి ఉన్నది. జనసంఖ్య ఎక్కువ అవుతున్న దానిని అదుపులోపెట్టడానికి birth control గురించి గట్టిగా ఆలోచించవలసి ఉంటుంది. వ్యవసాయ కూలీలకు సరియైన కూలి దొరకడంలేదు కనుక చట్టరీత్యా వారికి సరియైన కూలి దొరికేటట్లు చేయవలసి ఉంది. Land aquisition లో చాలా ఆలస్యము జరుగుతున్నది. నేను మా టౌను కమిటీ ప్రెసిడెంటును కనుక ఒక విషయం చెబుతున్నాను. కూరగాయల అంగడి (భాజీ మార్కెట్టు) కోసం పట్టాభూమి కావాలని Land Revenue Department కు వ్రాసి 18 సంవత్సరములు అయినప్పటికీ ఇంతవరకు శాంక్షను రాలేదు. 18 సంవత్సరము లయినను శాంక్షను రాలేదంటే ప్రభుత్వ వ్యవస్థ ఎవరికోసమో ఆలోచించవలసి ఉన్నది, జోగిపేటలో copyists కి నెలకు 10-18 రూపాయలు ఇస్తున్నారు, అది ఏమిసరిపోతుంది. మహమ్మద్ ఇస్మాయిల్ అనే కార్యకర్త ఉపవాసదీక్ష చేసిన తరువాత ప్రభుత్వము, వారికి రావలసినది తిరిగి ఇచ్చింది. ఇంకొక విషయము ప్రభుత్వమువారి దృష్టికి తీసుకొని రాదలచాను. రాజ్యాంగచట్టములోని 48 వ ఆర్టికల్ ఈ విధముగా ఉన్నది.

**"The State shall endeavour to organise agriculture and animal husbandry on modern and scientific lines and shall, in particular, take steps for preserving and**

**improving the breeds, and prohibiting the slaughter, of cows and calves and other milch and draught cattle."**

అయితే మన వ్యవసాయమును ఎంతవరకు అభివృద్ధి చేసినామనేది ఆలోచించవలసిన విషయం. కొన్నివేల సంవత్సరాలక్రితం రెండుపూటలా నాగలి పట్టుకుని, గోచిపెట్టుకొని తిండికిలేక వంగి ఏవిధముగా వ్యవసాయము చేసుకుంటూ ఉండేవాడో ఇప్పుడుకూడా అదేవిధముగా ఉన్నాడు. జిల్లాకు ఒక్క bull dozer అయినా లేదు. Horticulture Office లో 20-30 పడి ఉన్నాయి రిపేర్ కోసమని. పల్లెటూర్లలో bull dozers ఉంచేనే అభివృద్ధి అవుతాయి. పల్లెటూర్ల పరిస్థితి బాగుచేస్తేనే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొదలగు పంచవర్ష ప్రణాళికల సఫలత ఉంటుంది. పశువులకు మందులు లేవు. మనుష్యులకు మందులులేవు పరిస్థితులు పాతపడి ఉన్నవి. పశుసంపద గురించి గోసంరక్షణ గురించి Constitution లో ఇచ్చినదానినైనా ఆలోచించిన పాపాన యీ ప్రభుత్వము పోకపోతే పుణ్యం ఏ కోశాన్నయినా ఉంటుందా అని ఆలోచించవలసినదిగా గట్టిగా ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి): అధ్యక్షా, రెవిన్యూ పద్దుపైన డబ్బు కేటాయించవలెనని మంత్రిగారు కోరారు. దానిపైన సభ్యులు చాలమంది తమ అభిప్రాయములను చెప్పారు సాంప్రదాయసిద్ధంగానే అన్ని పద్దులపైన మంత్రులు కోరడం, ప్రతిపక్షం వ్యతిరేకించినప్పటికీ ఆమోదించుకుంటూ ప్రభుత్వ కార్యకలాపాలు నడపడం జరుగుతున్న విషయమే. సంవత్సరాలు గడచిపోయినప్పటికీ, ప్రభుత్వాలు మారినప్పటికీ పరిస్థితులలో ఏదైనా ఒక దశలో నిర్మాణాత్మకమైన, గుణాత్మకమైన మార్పు వస్తుందని ప్రజలు ఆశించారు. ఈ సంవత్సరం బడ్జెటులో కూడ ఆ ఆశ ఫలించిన నిదర్శనములు స్పష్టముగా కనపడడములేదు. యావత్ భారతదేశంలో యీనాడు అభివృద్ధికార్యక్రమాల పేరిట అనేక కార్యక్రమాలను చూస్తూనే ఉన్నాం ఆ కార్యక్రమాలు కొంతవరకు జయప్రదం అవుతూనే ఉన్నాయి. ఆ కార్యక్రమాలను జయప్రదం చేయడంలో ప్రజలు కొంతవరకు సహకరిస్తున్నమాట వాస్తవమే. కాని ఏ పరిస్థితులలో యీనాడు దేశాన్ని ఎంత త్వరితగతిని అభివృద్ధికి తీసుకుపోవాలని ఆశిస్తున్నామో, దేనికోసం ప్రణాళిక వేసుకున్నామో ఆ ప్రణాళికలో అనుకున్న అంచనాలలో నూటికి 15 పాళ్ళయినా జయప్రదం అయిన ఉత్సాహం రిపోర్టులలో ఏమీకనపడడములేదు. ఎందుచేతనంటే దేశంలో 80 శాతముగా ఉన్నటువంటి రైతులు, పేద హరిజనులు గ్రామంలో ఉన్నవారు ప్రభుత్వము చేస్తున్న కార్యకలాపములలో ఉత్సాహముతో సహకరించడానికి వారి సమస్యలపట్ల ప్రభుత్వము తీసుకునే చర్యలు స్పష్టముగా కనపడడము

లేదు. వారికి సంబంధించిన కీలకసమస్య లున్నాయి. రెండవ ప్రణాళికలో తలపెట్టిన లక్ష్యాలు దేశంలో నిరుద్యోగమును తొలగించడం, ఆహారోత్పత్తిని అధికం చేయడం, ధనికులకు-పేదవారికి మధ్య గల అఖాతమును తగ్గించి సామ్యవాదపద్ధతిలో దేశాన్ని ముందుకు తీసుకుపోవడం అనే లక్ష్యములను దృష్టిలో పెట్టుకుని ఆ వెలుతురులో చూచినప్పుడు విఫలత చెందినామని చెప్పక తప్పదు. దానికి ప్రప్రథముగా చేయవలసినవి భూసంస్కరణలు. వచ్చే సమా వేశములో భూసంస్కరణల చట్టము వస్తుంది. భూసంస్కరణల చట్టాలు రావచ్చు, Pass కావచ్చు. కౌలుదారుల రక్షణచట్టమునకు సవరణలు తెచ్చాము, భూసంస్కరణ చట్టం pass చేశాము అని ప్రభుత్వమువారు చెప్పుకోవచ్చు.

శ్రీ సంజీవరెడ్డిగారి ప్రభుత్వము 'భూసంస్కరణలు చేస్తాము, చేస్తాము' అని చెప్పి వెళ్ళిపోయింది. శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అయ్యారు, భూసంస్కరణలచట్టాన్ని తీసుకొని వస్తామని చెప్పుకొంటున్నారు. భూసంస్కరణములను తెస్తామని సాకు చెప్పి ప్రభుత్వాన్ని చెలాయించడానికి, మంత్రి పదవులను అలంకరించటానికి, ముఖ్యమంత్రులుగా వుండటానికి ఒక అలంకార భూషణముగా --ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, యావత్ భారతదేశములోను కూడ అంతే-- ఉపయోగిస్తోందనుకోండి. ఆ దురదృష్టకరమైన చట్టము ఎప్పుడు బయటపడుతుందో, దానికి నవమాసాలు నిండినవో లేదో చెప్పుకో డానికి అవకాశము లేకుండా వుంది. ఈనాటి ప్రభుత్వధోరణి పద్ధతులు చూస్తే గ్రామాలలో వున్న బీద రైతాంగానికి వ్యవసాయ కూలీలకు కొంత ఎరకైన అంటే నూటికి 15 మందికైనా భూములు దొరుకుతాయని ఆశించడానికి అవకాశము లేకుండా పోతోంది. ఎందుచేతనంటే ప్రభుత్వము చేస్తున్న జాప్యమువల్ల కానివ్వండి, ఇదివరకే భూస్వాములు తమ భూము లను అమ్ముకొనడంవల్ల కానివ్వండి, లేక పంపకాలు చేసుకొనడమువల్ల కానివ్వండి భూములు ప్రభుత్వానికి దొరుకుతాయని ఆశించడానికి వీలు లేకుండా వుంది. రు. 3,600ల ఆదాయము సీలింగు పెట్టాలని వున్నప్పటికి రు. 5,400లకు పెంచాలని ఇప్పటికి ఆలోచనలో వుంది. ఇంకా కొంతమంది భూములు పోతా యని భయపడుతున్నారు ప్రభుత్వము కూడ ఇంకా పెంచే ప్రయత్నములో వుంటే వుండవచ్చును. రు. 3,600 లు సీలింగు పెట్టినప్పటికికూడ ఆచరణలో ప్రభుత్వానికి బీద కూలీలకు పంపకానికి భూములు దొరకకుండా వుండే పరిస్థితే స్పష్టముగా కనపడుతున్నది. ఈ సంస్కరణలను ఆచరణలోకి రాకుండా చేసి, ఇంకా బీద ప్రజలను పెత్తందారులకు, భూస్వాములకు బానిసలుగా వుంచే పద్ధతులలోనే ప్రభుత్వము ప్రయత్నముచేస్తున్నదని స్పష్టముగా చెప్పుకోవలసి

యున్నది. ఆ భూసంస్కరణలకు ఆ గతి పడితే కనీసము ప్రభుత్వభూములపైన అయినా చర్యతీసుకొండా అంటే అదిలేదు. ముఖ్యమంత్రిగారు ఒక సందర్భములో సెలవిస్తూ పోరంబోకుల విషయములో చాల జాప్యమైపోయింది. అతి త్వరలోనే అంటే 10, 12 నెలల లోపలనే పోరంబోకు, బంచరాయి భూములను నిరుపేదలకు పంచడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకొంటామని చెప్పారు. అంతా ఆకలితో వున్నారు. తొందరగా ముగించుకొనిపోవలసిన అవసర ముందనుకోండి అందుచేత ఆకలి సమస్య గురించే మనవిచేస్తున్నాను. ఇక ప్రభుత్వ భూములనయినా బీద రైతాంగానికి ఇచ్చి ఆహారసమస్యను తీర్చాలి. బీదలకు కేటాయిస్తున్న ఇండ్ల స్థలాలను తొందరగా వారికి అందచేసి ఆ ఇండ్ల సమస్యను పరిష్కరిస్తున్నారా అంటే అటువంటి విశ్వాసము ఇంతవరకున్న అనుభవము దృష్ట్యా కలగడములేదు. కాబట్టి ప్రభుత్వమువారు తమ వాగ్దానాన్ని ఈ సంవత్సరాంతము లోపలనయినా పూర్తిచేసినట్లయితే వారికి ధన్యవాదాలు చెప్పకతప్పదు. పన్నులు వసూలు విషయములో రిపోర్టు ఇవ్వవలసిందని అనంతరామన్ కమిటీని నియమించారు అనంతరామన్ కమిటీ రిపోర్టుపైన ప్రభుత్వ మింతవరకు ఏ అభిప్రాయము తీసుకొనలేదు, నిర్ణయము ఎలా తీసుకొన్నా మాకంత జోక్యములేదు అనుకోండి. అనంతరామన్ కమిటీవారు తమ రిపోర్టులో ఇచ్చిన సూచనలు, పన్నులు విధించే పద్ధతులు— మన ఆంధ్ర దేశములోని సమస్యలేకాదు, అఖిలభారతస్థాయిలో కూడ— మనమనుకొను సూత్రాల ప్రకారము సమస్యలను పరిష్కారము చేసుకొనడానికి వీలుగా చేశారని అనుకోడానికి వీలులేదు. ఈనాడు దేశములో ఆర్థిక ఉత్పత్తి పెరగాలి, స్టేటుబడ్జెటు అభివృద్ధికావాలంటే రెవెన్యూ ఆదాయ మెక్కువ కావాలి, పెట్టుబడి ఖాతాలో రు. 200 కోట్ల వరకు ఋణపడియున్నాము. ఈ విధముగా ఋణాన్ని పెంచుకొని, డబ్బు అచ్చువేసుకొని ద్రవ్యోల్బణమును పెంచుకొని ప్రజాళికలను జయప్రదము చేస్తున్నామని చెప్పి తద్వారా దేశములోని సరకుల ధరలనుపెంచుకొని వ్యవహరించడము మనలను మనమే మోసముచేసుకొనడమవుతుంది. నిజముగా దేశములోని ప్రణాళికలను జయప్రదముచేసుకొన్నామని చెప్పుకొనడానికి అవకాశముండదు. ఆహారోత్పత్తి పెరగాలంటే, అవసర వస్తువుల ఉత్పత్తి పెరగాలంటే, ధరలను అందుబాటులో ఉంచాలంటే ప్రభుత్వము ప్రజల మీద వేసే పన్నుల విధానములో మార్పు రావాలి. ప్రజలకు ఆదాయం వచ్చేట్లు చూడాలి. కొందరు గౌరవ సభ్యులు మనవిచేసినట్లు **progressive taxation** పద్ధతి అవలంబించాలి. 2 లేక 3 ఎకరాలు కలిగిన వారి నుంచి గాని, లేక రు. 5 ల లోపు శిస్తు కలిగినవారినుంచిగాని శిస్తుతీసుకోకుండా ఉండాలి. ధనికవర్గాలనుంచి వారి ఆదాయాన్నిబట్టి క్రమానుగతమైన **progressive agricultural tax** ను వసూలుచేయాలి. ఈనాడు వస్తున్న రు. 12

కోట్ల రెవెన్యూయే కాకుండా ఇంకా ఎక్కువగా సంపాదించుకోడానికి అవకాశ ముంటుంది. బడ్జెటు సెషను అయిన తరువాత ప్రభుత్వానికి డబ్బు తక్కువపడితే ఐకాయీలను వసూలుచేయడమో లేక రు. 10 లక్షలో రు. 15 లక్షలో రైతులనుంచి పన్నులు మామూలుగా వసూలు చేయడమో జరుగుతోంది పన్నులు విధించడానికి ఒక నిర్దుష్టమైన విధానముండాలి ఈ పన్నుల విధానాన్ని సంస్కరించాలని ప్రత్యేకముగా రెవెన్యూమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. పేద ప్రజలకు ధనికులకు మధ్యవున్న అఘాతాన్ని తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నానికి ఇది ఎంతో తోడ్పడుతుంది. పేదప్రజల ఆదాయము పెరిగి, తమ కుటుంబ కమతాన్ని అభివృద్ధిచేసుకోడానికి అవకాశ ముంటుంది. పై వర్గాలవారు తమ అపరిమితమైన, అనవసరమైన ఖర్చులను తగ్గించుకొని వ్యవహరించడానికి వీలవుతుంది. 3 వ పంచవర్ష ప్రణాళిక జయప్రదము కావాలంటే రాష్ట్రప్రభుత్వాలు కేంద్రముపైన అధారపడి వుండకూడదు. పెట్టుబడి ఖాతాలో డబ్బు తీసుకొనడము, over draft చేయడము పోయి రెవెన్యూ ఆదాయమును పెంచుకొనుటకు ఈ పన్నుల విధానాన్ని సంస్కరించుకోవాలని మన ఆర్థిక వేత్తలు, ఇతర దేశాల ఆర్థిక వేత్తలు చెపుతున్నారు నూటికి 80 మంది రైతులు ప్రజలు మన దేశములో వున్నారు. ఈ పన్నుల విధానము శాస్త్రీయపద్ధతులలో నిర్మించి, కేంద్రము పైన ఆధారపడడ మనేది తగ్గించుకొని, రాష్ట్రాలు స్వయం సంపూర్ణముగా తయారయినయెడల మన ఆర్థిక విధానము మంచి పునాదుల మీద అభివృద్ధి అవుతుందని ఆర్థిక వేత్తలు సలహా ఇస్తున్నారు.

ఆ సలహాలను కేంద్రప్రభుత్వమువారు చెబుతునే ఉన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూకూడ ప్రతి సందర్భములోను బడ్జటు సమస్య వచ్చినప్పుడల్లా రాష్ట్ర బడ్జటులు స్వయం సంపూర్ణముగ తయారుచేసుకోవాలని అంటూ వస్తున్నారు. కాని ఆ సలహాలు పాటిస్తున్నట్లు లేదు. మన రాష్ట్రప్రభుత్వము ఆ సలహాలను గురించి శ్రద్ధవహించక, ఎలాంటి ఇదమిద్ధమైన చర్య తీసుకోకుండా ఎప్పటికప్పుడు అవసరమైన విధముగ పన్నులు వేయటానికి వీలుగా తయారు చేస్తూ వస్తున్నది. ఈ విధముగ పన్నులు వేయడమనేదిచూస్తే ఈ సంవత్సరానికి యీ బండిని ఎట్లాగో అట్లా నెట్టుకుని పోదాము, వచ్చే సంవత్సరము చూచుకుందాము అనే ఉద్దేశ్యముతో బడ్జటును ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము తయారు చేస్తున్నది. సరే బండిని నెట్టాలంటే, ఎట్లాగయినా నెట్టవచ్చు. సాగిపోక చేసేది ఏమీ లేదు ఈ సంవత్సరమునకు నెట్టుతారు. ఇంకొక సంవత్సరము నెట్టుతారు. ఇంకా కావాలంటే, పన్నుల భారము ఎక్కువై ప్రజలు విరగబడిందాకా నెట్టుతారు. మంత్రులు

వస్తూంటారు. పోతూ ఉంటారు. వారినిబట్టి ప్రభుత్వముకూడ మారుతూ ఉంటుంది. ఈ విధముగ మంత్రులు మారినప్పుడల్లా ప్రభుత్వము మారుతూ పోతే ప్రభుత్వవిధానాలు మార్చుకోకుండా పోతే, ఇక దేశములో ఉన్న సమస్యలు ఎప్పటికి పరిష్కారము కావాలి? కాబట్టి ప్రభుత్వము యొక్క ఆర్థిక విధానములో మార్పు చేయాలి. రాష్ట్రములో ప్రజలకు ఉన్న అవసరాలనుబట్టి బడ్జటును తయారుచేస్తే, ప్రజలసహకారము ప్రభుత్వానికి దొరుకుతుంది. దేశమును సస్యశ్యామలముగ అభివృద్ధికి తెచ్చుకోవచ్చు. కాబట్టి పరిస్థితులకు అనుకూలముగా తయారుచేయకపోతే, ఈ బడ్జటుకు సభ్యుల ఆమోదము దొరకదు. మాకు మెజారిటీ ఉందికదా, బండిని ఎప్పటికప్పుడు ఏదోవిధముగ నెట్టుకుని పోదామని ఆలోచిస్తే అది సాగదు. రాష్ట్రములో ప్రజలకు ఈ సౌకర్యము చేశాము, ఆ సౌకర్యము చేశాము, అది చేస్తాము, ఇది చేస్తాము అని చెప్పుకోవడము తప్ప ప్రభుత్వము ఏమి చేసిందో, ఏమి చేస్తున్నదో ప్రజలకు తెలియదనుకోవడము పొరబాటు. సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. Land Reforms ను గురించి బిల్లును ఇంతవరకు తీసుకునిరాలేదు సంజీవయ్యగారు వచ్చారు, భూసంస్కరణల బిల్లు వస్తుంది అని ప్రజలు ఆశించి కూర్చున్నారు. అది రాలేదని నిస్పృహచెందియున్నారు. పేదవాళ్ళకు ముఖ్యావసరములైన విషయములలో మార్పు తేలేదు. హరిజనులకు, వెనుకబడినవారికి ఇళ్లుగాని, తినటానికి తిండి సంపాదించుకోటానికి భూవసతిగాని లేదు. మా హరిజనుడు ముఖ్యమంత్రి అయినాడు. మాకు భూమి వస్తుంది. ఇల్లు కట్టించి యిస్తాడు అనే ఆశతో కూర్చున్నారని గుర్తించాలి. ఇలాంటి సమస్యలను గురించి ఆలోచించకుండా, మా హరిజనుడు ముఖ్యమంత్రి అయినాడా లేదా? మా హరిజనుడు Deputy Speaker అయినాడా లేదా? అనే దృష్టి తప్ప, పేదవాళ్ళకు అవసరమైన సౌకర్యాలు ముందు కలుగజేద్దాము అనే సమస్య ఎత్తుకుని పరిష్కరించలేదు. దేశములో తినటానికి తిండి, ఉండటానికి ఇల్లు లేకుండా అవస్థలు పడుతున్న వాళ్ళు హరిజనులు కాని, పేదవాళ్ళు గాని ఎంతమంది ఉన్నారు అనేది ఒక పర్యాయము అయినను ముఖ్యమంత్రిగారు ఆలోచించారా అని అడుగుతున్నాను. ఈ సమస్యలు ఏ విధముగ వెంటనే పరిష్కారము చేయాలని ఆలోచించారు? చేయకపోతే, చేయలేకపోతే, చేయము, చేయలేము అని చెప్పండి. ఈ సమస్యలను గురించి ఇకమీదటనైనను ఆందోళన చేయకుండా మానివేస్తారు మంత్రులు తమలో తాము ఈ సమస్యలను పరిష్కారము చేశామని తృప్తిపడి కూర్చుంటే చాలదు. ఎట్లాగో అట్లా బండిని నెట్టుకుంటూ పోదాము అని అనుకుంటే చాలదు. ఈలాంటి విధానము ప్రభుత్వము అవలంబించడం ఏమాత్రము న్యాయంకాదు. ఇది సాంఘిక న్యాయం కాదు అని చెబుతున్నాను. Popular Government run చేయాలంటే పేదవాళ్ళ

సమస్యలు ముందు పరిష్కరించండి. ప్రజల సహకారం పొందండి ప్రజలను, మా ప్రభుత్వము, మా రాజ్యము అనే ధోరణిలో సహకరించేటట్లు చేయండి. ఆవిధముగా చేయకుండా ప్రజలకు సహాయము చేస్తున్నాము, సహకారము తీసుకుంటున్నామని అనుకుంటేకాదు. మనకు ఆంధ్రరాష్ట్రము వచ్చింది తరువాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఇంతవరకు ఈ సమస్యలనుగురించి 50% అయినా పూర్తి పరిష్కారము చేయగలిగారా అని అడుగుతున్నాను 50% అయినా పరిష్కారము చేయగలిగి ఉంటే, మేము, మా పార్టీవారము ప్రజల వద్దకు పోయి బహిరంగముగ ప్రభుత్వము పేదవాళ్ళకే ముందు సహాయము చేస్తున్నది. అందువల్లనే మేము ప్రభుత్వమును బలపరుస్తున్నాము. బడ్జటును ప్యాసు చేశాము అని చెప్పటానికి ఏలాంటి అభ్యంతరమూ లేదు. అలాంటిది ఏమీ ప్రభుత్వము చేయలేదు. ఆర్థికమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు ఈ సమస్యలను గురించి ఏమి సమాధానము చెబుతారో, ప్రజల సహకారము ఏవిధముగ తీసుకోవాలని ఆశిస్తున్నారో చెప్పవలెనని కోరుతున్నాను. ఇంతకంటె చెప్పగలిగింది మాకేమీ లేదు. పేదవారి సమస్యల పరిష్కరించే భారము వారిమీదనే పెట్టుతున్నాము అవకాశముచిక్కినప్పుడల్లా మేము చెప్పగలిగింది చెబుతున్నాము. మేము విమర్శించడము తప్ప చేయగలిగింది ఏమీ కన్పించదు అధ్యక్షులువారు బెల్ము అయిందని అంటున్నారు గనుక, ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట): అధ్యక్షా, నిన్నటి దినము రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన రెవిన్యూ డిమాండ్లుమీద చర్చ ప్రారంభమైనది. (Interruption).

*శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్): అధ్యక్షా, సభలో చర్చలు జరిగే సమయములో అధికారవర్గమునకు చెందిన బెంచీలలో quorum ఉండేటట్లు చూచే బాధ్యత whip దేనని అధ్యక్షులవారు హెచ్చరిక చేసినప్పటికినీ, దీనిని పాటించినట్లు లేదు. దీనినిగురించికూడ బాధ్యతారహితముగ ప్రవర్తించడము అనేది చాల బాధాకరముగ నున్నది గనుక, దీనినిగురించి జాగ్రత్తగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. Speaker గారి Ruling ను గౌరవించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి: ప్రధానంగా అధికారపక్ష సభ్యులు ఈ డిమాండును బలపరుస్తూ విమర్శలుకూడ చేశారు. వారు విమర్శనలు చేసేటప్పుడు రాష్ట్రములో ఉన్న నిజపరిస్థితులను తెలియజేశారు. ఆవేశంగతులు ప్రతిపక్ష సభ్యులుకూడ ఇంతవరకు మాట్లాడినవారు కూడ చెప్పారు. కాని ఇందులో రానటువంటి విషయాలను గురించి నేను చెప్పదలచాను. తెలంగాణా [illegible]

పారంపర్యముగ వస్తున్న వత్తన్దారీ పద్ధతిని రద్దుచేయాలని అంటున్నాను. ఇప్పటికి ఆరు, ఏడు సంవత్సరములుగా ఈ పద్ధతిని తీసివేయమని ఎసంబ్లీచర్చల సందర్భములో ప్రభుత్వానికి చెబుతూ వస్తున్నాము కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీలోకూడ దీనినిగురించి తీర్మానము చేసుకున్నారు. ఇదివరలో హైదరాబాదు ప్రభుత్వములో రంగారెడ్డిగారు రెవిన్యూమంత్రిగా ఉండగా, దీనిని గురించి బిల్లును తీసుకుని రాబోతున్నామని, వారికి నష్టపరిహారము ఇవ్వబడుతుందని చెప్పారు. అప్పటినుంచి ఎన్నో బిల్లులు తీసుకొనివచ్చారేకాని, ఈ వత్తందారీ విధానాన్నిమాత్రము రద్దుచేయకుండా అట్లాగే అట్టిపెట్టారు. ఈ పద్ధతివల్ల గ్రామాలలో అనేక అనర్థకాలు జరుగుతున్నవి దీనివల్ల ప్రజలను మోసముచేయడమే కాకుండా ప్రభుత్వాన్నికూడ మోసముచేయడము జరుగుతున్నది. ఈ వత్తందారులు ప్రభుత్వము యొక్క ధనమును లక్షలకొలది కాజేస్తున్నప్పటికినీ, ప్రభుత్వము ఊరుకోవడము న్యాయముకాదు. సాలీనా వీరందరికీ సుమారు రు. 41, 700 లు చెల్లించబడుతున్నది ఈ పద్ధతిని తీసివేయకుండా ప్రభుత్వము ఇంకా ఎన్నాళ్లు జరుపదలచుకున్నది? దీనిని రద్దుచేయకుండా ఉండటానికి కారణము ఎమి? దీనివల్ల గ్రామాలలో ఉన్న అమాయకప్రజలలో నిరాశ, అసంతృప్తి చెలరేగుతున్నది. ప్రభుత్వము పంపించే ఆర్డర్లు అన్నీ వీరిద్వారానే జారీచేయబడుతున్నవి. గనుక, వీరు ప్రజలను చేసే మోసము, అన్యాయము ఇంతఅని చెప్పటానికి వీలులేకుండా ఉన్నది. ఎసెంబ్లీలో ఈ విషయాన్ని గురించి సభ్యులు హెచ్చరించినప్పుడల్లా మంత్రిగారు ఏదో ఒక సమాధానము చెప్పడము, పోవడము జరుగుతున్నది. కాని దీనిని పూర్తిగా యింతవరకు రద్దుచేయకపోవడము శోచనీయము. తెలంగాణాలో పోలీసు పటేలు, పట్వారీ, మాలీపటేలు అని ముగ్గురు ఉద్యోగస్థులు గ్రామాలలో ఉంటున్నారు. ఆంధ్రప్రాంతములో మునసబు, కరణాలు ఇద్దరే ఉంటున్నారు. ప్రభుత్వము ఈ ఇద్దరిద్వారా గ్రామాలలోఉన్న రెవిన్యూ వ్యవహారాలు, శిస్తు వసూలు చేయిస్తున్నారు, పనులు సక్రమంగా జరిగిపోతున్నవి. కాని తెలంగాణాలో అవిధముగ లేదు. తెలంగాణాలో పోలీసుపటేలు, మాలీపటేలు చేస్తున్నపని ఆంధ్రలో ఒక్కరే చూస్తున్నారు. తెలంగాణాలో మాలీపటేలు అని అదనముగా ఉంచారు. నిజముగచూస్తే మాలీపటేలుకు పని ఏమీలేదు. ఉండదుకూడా. ఈయన అనవసరమనే చెప్పవచ్చు. కనీసము మాలీపటేలును అయినా తీసివేయకుండా ప్రభుత్వము ఎందువల్ల ఊరకున్నదో అర్థము కాలేదు. వీరిక్రింద పనిచేయటానికి సేతు సంధులు ఉంటున్నారు రెవిన్యూ శిస్తులు వసూలుచేయటానికి ఈ సేతు సంధులు వెళ్ళుతారు. ఒక్క మాలీపటేలు క్రింద సంవత్సరానికి 7 లక్షలు ప్రభుత్వము అనవసరముగ ఖర్చుచేస్తున్నది. ఒక్క మాలీపటేలును తీసివేసినను ప్రభుత్వానికి 7 లక్షలదాకా మిగులు

తుంది. ప్రభుత్వము ఈనాడు పొదుపుఉవ్యమమును సాగిస్తున్నారు. ఈ విధమైన పొదుపుకూడచేయటానికి ప్రభుత్వము ఎందువల్ల ఆలోచించకూడదు? ఇలాంటి పొదుపును గురించి ప్రభుత్వము ఆలోచించదు కాని రైతాంగముపైన విపరీతమైన పన్నులు వేసి, వారు పన్నులభారమును మోయలేనంతగా చేస్తున్నారు. ఇది న్యాయమైన విధానము కాదు. బూర్గులరామకృష్ణారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడ వీళ్లను రద్దుచేయాలని అన్నారు. కాని వీరిని ఇంతవరకు తొలగించలేదు. రైతులను ఏదోవిధముగ పీడించి డబ్బు వసూలుచేయగలుగుతున్నామని ప్రభుత్వము అనుకుంటున్నట్లుగా ఉన్నది. వారుమటుకు ఎంత అని ఇవ్వగలరు? ప్రభుత్వము అవలంబించే విదానము చూస్తే ఆవును పాలు పిండినకొద్దీ యిస్తుందనుకుని, మరింత పిండితే తన్నినట్లు. రైతులు మాత్రము ఎదిరించక ఏమిచేస్తారు? ఎదిరించరు అని అనుకొనడము పొరబాటు

తరువాత గ్రామాలలో వెట్టిచాకిరి చేసేవారికి బలవతా యీనాములని ఉంటున్నవి. ఈ ఇనాములను రద్దుచేసి వారికి పట్టాలు యివ్వమని చెప్పాము ప్రభుత్వము కూడ వాగ్దానముచేసింది. కాని ఈ పని ఇంతవరకు ప్రభుత్వము చేయలేదు. ప్రభుత్వోద్యోగస్థులు గ్రామాలకు వెళ్ళినప్పుడు వారిచేత వెట్టిచాకిరి ~~చేయించుకోవడము~~ జరుగుతున్నది ఈ విషయములో ప్రభుత్వము శ్రద్ధ తీసుకోకపోవడము అనేది ప్రభుత్వము యొక్క అసమర్థతను తెలుపుతున్నది. ఇదేమి బ్రహ్మాండమైన విషయము కాదు. ఇకమీదటనైనా ప్రభుత్వం శ్రద్ధవహించి వారికి వెంటనే పట్టాలు ఇస్తారని ఆశిస్తున్నాను. గ్రామాలలో పనులు చేస్తున్న చౌక్‌సందులు అని ఉంటున్నారని చెప్పాను వారికిచ్చే జీతము చాల కొద్ది. నెల ఒకటింటికి మూడు రూపాయలే యిస్తున్నారు. ఇటీవలనే దీనిని ఆరు రూపాయలకు పెంచారు. ఈ ఆరు రూపాయలైనా వారికి సక్రమముగ అందడము లేదు. ఈ జీతముకూడ ఏ అయిదారు నెలలకో తహాశ్శీలు ఆఫీసుకు శిస్తులు కట్టటానికి వెళ్ళినప్పుడు, వారు తెచ్చుకోగలుగుతున్నారు. ఆ జీతము తెచ్చుకునేటప్పుడు అక్కడ ఆఫీసులో కొంత ముడుపు ఆఫీసువారికి చెల్లిస్తేగాని వారికి అది పూర్తిగ ఇవ్వరు. సామాన్యముగ సగము జీతము ఆఫీసువాళ్ళే కాజేస్తున్నారు. ఆరు రూపాయలతో వాళ్ళకు పొట్ట గడవదు కనీసము ఇరవై రూపాయలు అయినా చేస్తేనేగాని వారికి సరిపోదు. వారికి జీతము ఇరవై రూపాయలు చేసి, దానిని ప్రతినెల కూడ వాళ్ళకు మనియార్డరు ద్వారా పంపే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇలాంటి చిన్నచిన్న సౌకర్యాలు కలుగజేయటానికైనా ప్రభుత్వము వెనుదీయరాదు. ఇది చేయకపోవడము చాల విచారకరముగ ఉన్నది. ఇకపోతే తెలంగాణాలో **Agriculture income-tax** వేసేపద్ధతి ఉన్నది. అది [illegible]

హైదరాబాదు ప్రభుత్వము వసూలుచేస్తూ ఉండేది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వచ్చినతరువాత దీనిని ఆంధ్రలో లేదని, తెలంగాణాలో కూడ రద్దుచేశారు. ఈ టాక్సు ఎక్కువ ఆదాయము వచ్చేవారివద్దనుంచే వచ్చేది. తక్కువవారికి ఉండేది కాదు పేద రైతాంగమునకు ఎంతో సౌకర్యముగ ఉండేది. ఇప్పుడు ప్రభుత్వము వేసే పన్ను పేద, భాగ్యవంతుడు అనే విచక్షణ లేకుండా అందరి మీద పడుతున్నది పేదవారు ఈ పన్ను కట్టలేకుండా ఉన్నారు, కాబట్టి మరల **Agriculture income-tax** ను పూర్వము మాదిరిగానే ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

మరొక విషయము **Hyderabad Tenancy Act** అని ఉన్నది. అందులోని 47 వ సెక్షను విపరీతముగ భూములు ఉన్నవారికి సంబంధించినది. తెలంగాణాకు సంబంధించినంతవరకు కీ. శే. కళా వెంకటరావుగారు దీనిని రద్దుచేస్తామని వాగ్దానము చేశారు. గ్రామాలలో జరిగే అన్యాయాలను గురించి ఎన్ని పర్యాయములు చెప్పినా, చెవిటివానివద్ద శంఖు ఊదిన చందముగ ప్రభుత్వము ప్రతిపక్షమువారు చెప్పినవిషయములు ఏవీకూడ చెవినిపెట్టకపోవడము అనేది విచారకరముగ నున్నది. కనీసము అధికారపక్షమువారు చెప్పిన విషయములైనా గమనించి ఈసమస్యను వెంటనే పరిష్కారము చేస్తారని ఆశిస్తున్నాను

తరువాత కాస్రాపహానీఫారములనుగురించి ఇదివరకే చెప్పాను. అందులో నమూదు చేయబడినవారి పేరట legal గా హక్కు ఉండటానికి పట్టాలు యివ్వవలసి యున్నది. ఈ సమస్యకూడ పరిష్కారము కాకుండా నిలబడిపోయింది. **Tenancy Act** ను అనుసరించి ప్రతితాలూకాకు ఒకటి చొప్పున **Standing Commission** ఒక దానిని ఏర్పాటు చేశారు. వారు రక్షిత కౌలుదార్లు ఎవరెవరో విచారించి కౌలుఫారాలు యిచ్చారు. రక్షితకౌలుదార్ల హక్కులకోసము **High Court** లో **writ** వేయగా హైకోర్టువారు అవి చెల్లవు అని తీర్పుయిచ్చారు. దానిమీదట మా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు అసెంబ్లీలో ఒక ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు. దానికి రంగారెడ్డిగారు రెవిన్యూమంత్రిగా ఉన్నప్పుడు సమాధానము చెబుతూ, ప్రభుత్వమే దీనికి సంబంధించిన బిల్లును తేబోతున్నది, దీన్ని ఉపసంహరించుకోమనికోరగా, దానిని ఉపసంహరించుకోవడమైనది. ఆ బిల్లు ఏ స్టేజీలో ఉన్నదో ఇంతవరకు అతి గతి లేదు. ఇలాంటి పనులలో, అలక్ష్యములు ప్రభుత్వము చేస్తున్నందుకు చాల విచారకరముగ నున్నది.

తరువాత బంజర భూములసమస్య ఒకటి ఉన్నది. దాని విషయములో గరిష్ఠపరిమితి ఉండాలని బహిరంగముగ ప్రచారము చేస్తున్నారని అసెంబ్లీలో చెబితే, బడ్జటు స్పీచ్ సందర్భములో కళా వెంకట్రావుగారు దానికి సమా-

ధానము చెప్పారు. ఇది 1957 లో జరిగింది. దానికి సమాధానము చెబుతూ మేము భూగరిష్ఠ పరిమితికోసం భూసంస్కరణలను ప్రవేశపెట్టబోతున్నాము, బిల్లు తయారు అవుతున్నది, బహుశః వచ్చేసంవత్సరములోగా అది అమలు లోనికి వస్తుందని గట్టిగా చెప్పారు. ఈవిధముగ చెప్పింది వీరేగాదు. గవర్నరు గారి ప్రసంగములో కూడ చెప్పారు ఈవిషయమును గురించి ఎప్పుడో 1957 లో చెప్పి, యిప్పటికి రెండు మూడు సంవత్సరములు కావచ్చినను, అది బైటికి రాలేదంటే, వారి మాటలకు విలువ ఏమి ఉంది లని అనుకోవాలి? దీనినిబట్టి ప్రభుత్వము చెప్పే మాటలు అన్నీ ఇదేమాదిరిగా ఉంటాయని అనుకోవాలి. ఆ భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టదలచుకోకపోతే, ముందుగా ఎందుకు ప్రకటించారు? ప్రజానీకానికికూడా యీ బిల్లు వస్తుందని బహిరంగ సభలలో చెప్పి ఆశపెట్టారు ఎందుకు? ఇదేమిపాలసి? ఇదేమివిధానము ప్రభుత్వముది? అని ప్రజలు అనుకోరా? ప్రభుత్వము చెప్పేది ఒకటి, చేసేది ఒకటిగా ఉన్నది ప్రభుత్వముయొక్క వ్రాతలు వేరు, నడిచే నడకలు వేరు. ప్రభుత్వానికి ఒక పాలసీ అంటూ లేదని ఋజువగుచున్నది. పేద ప్రజానీకముకొరకు కౌలు దారీ చట్టము, భూగరిష్ఠపరిమితి చట్టము యింతవరకు ఎందువల్ల తీసుకుని రాలేకపోతున్నారు? హైదరాదు చట్టమునైనా ఎందువల్ల అమలులోనికి తీసుకొని రాలేకపోతున్నారు? అవి అట్లా ఉండగా, మరొక రూపములో వేరే బిల్లును తెచ్చారు. అది సెలక్టుకమిటీ ఎదుట అట్లాగే మూలుగుతున్నది. తరువాత బంచరాయి భూసమస్యను గురించికూడ ఇప్పటికి 10, 12 సంవత్సరములుగా మేము ఆందోళనచేస్తూ వస్తున్నాము. కాని ప్రభుత్వము చెవిని పెట్టడములేదు. ఈ భూములను గురించి బూర్గుల రామకృష్ణారావుగారు ఉన్నప్పుడు ఒక సర్క్యులరు, తరువాత కళా వెంకటరావుగారు ఉన్నప్పుడు మరొక సర్క్యులరు, తరువాత రంగారెడ్డిగారు ఉన్నప్పుడు ఇంకొక సర్క్యులరు పంపారు. ఈ విధముగ రెవిన్యూమంత్రులు మారినప్పుడల్లా ఒక సర్క్యులరు పంపించడము, బంచరాయి భూముల సమస్య ఏనాటికి తేల్చకుండా అపరిష్కృతముగా నిలబెట్టివేశారు. మంత్రులు మారినప్పుడల్లా వారికి యిష్టమువచ్చినట్లుగా విధానాలనుమార్చడము జరుగుతున్నది. ఇలాంటిదుస్థితి ప్రభుత్వానికి ఎందువల్లవచ్చిందో అర్థముకాలేదు. మంత్రివర్గములో వీరి ప్రజాసమస్యల గురించి ఒక నిర్దుష్టమైన విధానమును అవలంబించి అమలుపెట్టాలనే ఆలోచన లేదంటే, దానినిబట్టి కాంగ్రెసు పార్టీలో ఉన్న కొంత మంది బైట ఉన్న పెద్ద భూస్వాములు అందరు భూసంస్కరణలు ప్రవేశపెట్టనివ్వకుండా వత్తిడి తెస్తూంటే ఈ ప్రభుత్వము వారికి లొంగిపోయిందని, అందువల్లనే ఈ సమస్యలు ప్రభుత్వము తేల్చడములేదని అర్థముచేసుకోవలసి వస్తున్నది. దేశములో ఉన్న బహుజన అభిప్రాయముతో ప్రభుత్వము లెక్కచేస్తున్నట్లు లేదు. ఇలాంటి పరిస్థితు లున్నప్పుడు ప్రభుత్వము ఇక మీదట

భూసంస్కరణలను ప్రవేశపెట్టుతుందనే ఆశపెట్టుకోటానికి వీలులేకుండా ఉన్నది. నాగపూరులో కాంగ్రెసువారు తీర్మానముచేశారు 1959 లోగా భూసంస్కరణలను తప్పక పెట్టవలెనని అన్నారు. ఇది బహుశః వారి పార్టీ ప్రాబల్యముకోసము దేశములో అలాంటి మార్గములో ప్రచారము సాగిస్తున్నారేమోననుకుంటాను. నాగపూరులో తీర్మానించారు. తరువాత సంవత్సరము బెంగుళూరులో కాంగ్రెసు మహాసభలో తీర్మానము సంగతి ఎత్తుకోలేదు. దీనిని బట్టి ప్రభుత్వము యొక్క policy ఏమిటి? దీనివల్ల ప్రజలను మోసగిస్తున్నారా అనే సందేహాము కలుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వము తెచ్చిన బిల్లు యింకా Select Committee ఎదుటనే ఉన్నది గరిష్ఠ పరిమితి 3,600 లా లేక 5,400 లా అనే మీమాంసలో దిగారని తెలుస్తున్నది అధికారపక్షములోని వారే కొంతమంది 3,600 రూపాయలనే గరిష్ఠపరిమితిగా పెట్టుకుంటున్నారు. దీనిని తెలంగాణాలో చేశారు గనుక ఆంధ్రలో కూడ అదే పరిమితి ఉంచాలని అంటున్నారు. కాని ప్రభుత్వము ఈ సూచనను చెవినిబెట్టుతున్నట్లుగా లేదు. ఈ విధముగ కాలము జరుపుకుంటూ కూర్చుంటున్నారు అంటే, ఇది జమీందార్లను, పెద్దపెద్ద భూవసతిగల భూస్వాములను మేలుకొల్పినట్లు అవుతున్నది. ఏమని అంటే. దీపము ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోండి అని చెప్పినవిధముగా, మేము ఈ బిల్లును తెచ్చేలోగా మీరు మీకు ఉన్న భూములను మీలో మీరు పంచుకోండి అని చెప్పినట్లుగా అర్థముకాక మానదు. ప్రజాసమస్యల పరిష్కరించడములో ప్రభుత్వము fail అయింది, అపజయము పొందింది అని చెప్పవచ్చు తమ యొక్క వర్గాన్ని కాపాడటానికి వీలుగా వెంటవెంటనే అనేక చట్టములు తయారుచేస్తున్నారు జమీందార్లకు చెల్లించే నష్టపరిహారమును గురించి బిల్లు తెచ్చి ప్యాసుచేశారు. తరువాత Surcharge ని గురించిన బిల్లు తెచ్చారు. అటుతరువాత commercial crops మీద పన్నుల బిల్లు వచ్చింది. ఇన్ని బిల్లులు తేగలిగినప్పుడు ప్రజలకు సంబంధించిన బిల్లును మాత్రం ఎందువల్ల తీసుకొనిరాలేదు? ప్రభుత్వమునకు శ్రద్ధలేదు, ఇష్టములేదు అని అనుకోవచ్చునా? ఏ సంగతి కూడ తెలియజెప్పండి. బడ్జటు సమావేశమునకు ముందు ప్రజలకుచెప్పివచ్చిన వాగ్దానములను ఈ బడ్జటుద్వారా అమలుపరచగలిగారా అని అడుగుతున్నాను. ఒక్కొక సమావేశములో చెప్పిన మాటలకును, ఇంకొక సమావేశములో జరిగే విషయాలకును పోలిక లేదు. అందువల్ల నేను మనవిచేయగలిగింది ఏమిటంటే, గ్రామాలలో భూసమస్యలనుగురించి అనేక రూపములలో అనర్థకాలు జరుగుతున్నవి గనుక ముఖ్యంగా నేను మనవిచేస్తున్న సూచనలయందు శ్రద్ధతీసుకుని వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముందు హరిజనులకు ఇళ్ళ సమస్య ఒకటి పరిష్కరించాలి. ఇప్పటికి 10, 12 సంవత్సరాలుగా వాళ్ళకు, ఇళ్ళకు స్థలములను ఇస్తా

మంటున్నారు. ఈ సమస్యను గురించి ఇప్పటివరకు జిల్లాకలెక్టరు వద్దనుంచి తహాశ్శీలుదారుకు, తరువాత గిర్దావరుకు మధ్యనే file తిరుగుతున్నది మామూలు ఇళ్లకోసము ఒక జి ఓ. నో, లేకపోతే మామూలు ఖానూనో తీసుకునివచ్చి వారికి ఇళ్ళు కట్టించి యివ్వటానికి ప్రభుత్వము యింతవరకు పూనుకోలేదంటే, ప్రభుత్వాన్ని గురించి ప్రజలు ఏమని అభిప్రాయపడవలెను ? మామూలు పేద ప్రజానీకానికి సహాయపడే భూసంస్కరణాల బిల్లును తీసుకుని రాలేదని ప్రజలు నిందిస్తున్నారని ప్రభుత్వము గుర్తించాలి ప్రభుత్వమునకు చెందిన వర్గమువారికి కావలసిన పనులు శాసనముల ద్వారా చేస్తున్నారు. ప్రజల సమస్యను గురించి ఎత్తుకొనడములేదు అని తేలిపోయింది కాబట్టి రెవిన్యూమంత్రి రంగారెడ్డిగారి చేతిలోనుంచి Revenue Portfolio బైటికి పోయేలోగా ముందు బంచరాయి, పోరంబోకుల సమస్య, హరిజనులకు ఇళ్ళ స్థలాల సమస్య, కౌలుదారీ సమస్య, Tenancy Act లోని 40 వ సెక్షనుకు సంబంధించిన సమస్య, ఇవి అన్నీ ఉన్నవి ఇదిగాక పూర్వము హైద్రాబాదు ప్రభుత్వములో ఇనాము చట్టము ఒకటి ప్యాసుచేశారు. అది అధ్యక్షులవారి assent కోసము పోయింది. దానికి Stay order వచ్చి ఆగిపోయినది ఇదంతా జరిగితే ప్రజలు ఏమని అనుకోవాలి ? ఈనాడు లక్షలాది సంస్థానాధీశ్వరుల ~~చేతులలోనుంచి తెచ్చు~~కొని జీవిస్తున్న ఇనాందార్లు, కౌలుదార్లు ఎంతోమంది ఉన్నారు, వారినిగురించి బిల్లు తెస్తే, అది పేరులేకుండాపోయింది. అట్లాగే దీనిని కూడ అపుజేశారు. జరిగే విధానము అంతయు ఏ విధముగ ఉన్నదంటే, ప్రజలకు సంబంధించిన బిల్లు అని తయారుచేసి తేవడం, దానిని సెలెక్టుకమిటీకి పంపించడము, దానిని వాళ్ళవద్దనుంచి బైటికి రాకుండా సంవత్సరముల తరబడి ఉంచడము, ఏమిఅయింది ఆ బిల్లు సంగతి అని అడిగితే, సెలెక్టుకమిటీ వారు పరిశీలిస్తున్నారని చెప్పడం, అది చావకుండా, బ్రతకకుండా ఉంచడము జరుగుతున్నది. మనముచూస్తున్నాము. ప్రభుత్వము దీనినికాదనలేదు. అధికార వర్గములో ఉన్న గౌ. సభ్యులను నేను ప్రత్యేకంగా కోరేది ఏమిటంటే, మీరు ప్రభుత్వ పక్షములో ఉన్నవారు గనుక, మీరు ప్రభుత్వాన్ని ఎందుకు వత్తిడి చేయకూడదు ? ఈ సమస్యలను పరిష్కరించేటట్లు ఎందుకు చేయకూడదు? అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదివరకు ఉన్న మంత్రివర్గము మారింది. ఈనాడు క్రొత్త మంత్రివర్గము ఏర్పడింది. కనీసము వచ్చే ఎసెంబ్లీ సమావేశములోనైనా భూసంస్కరణల బిల్లును తీసుకురావటానికి ప్రభుత్వపక్షములో ఉన్న సభ్యులు అందరు మంత్రివర్గాన్ని లొంగదీసి, ప్రజలకు కావలసిన బిల్లులను ప్రవేశపెట్టే టట్లు చేస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

*(The House then adjourned till Half Past Eight of the Clock on Monday the 7th March 1960)*

*